www.aksharamtelugudaily.com

సుఫల **అక్షరం**

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 16 జూన్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 87 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI







## చురుగ్గా కదులుతున్న రుతుపవనాలు



# విడతల వారీగా రుణమాఫీ

## రేవంత్ ప్రభుత్వం కొత్త ఆలోచన




**హైదరాబాద్, జూన్ 15 (అక్షరం న్యూస్) :**
ఎలాగైనా రుణ మాఫీ చేసి తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది. జులై 15 నుంచి దశలవారీగా రుణమాఫీ చేయాలని సూచనప్రాయ నిర్ణయం తీసుకున్నారు. గడువు ముంచుకొస్తుందడంతో ఆగస్టు 15లోగా రూ. 2 లక్షల రైతు రుణమాఫీకి ప్రభుత్వం కొత్త మార్గాలను అన్వేషిస్తోంది. జులై 15 నుంచి రూ.50వేల లోపు, ఆ తర్వాత రూ. 75వేలు, రూ.లక్ష.. ఇలా పెంచుతూ బ్యాంకులకు జమ చేసే విధానాన్ని పరిశీలిస్తోంది. రైతుల్లో 70% మందికి రూ. లక్ష లోపు రుణం ఉన్నట్లు అంచనా. తొలి దశలో వీరికి మాఫీ చేసి మిగిలిన వారికి ఆగస్టు 15లోగా జమ చేయాలనే అంశంపైనా చర్చ సాగుతోంది.

**30వేల కోట్లు అవసరమని అంచనా..**

నిధుల లభ్యతపై స్పష్టత వచ్చాక అర్హుల గుర్తింపు ప్రక్రియ మొదలవుతుందట. ఇక అటు రైతు భరోసా, రుణమాఫీ, రైతు బీమా పథకాలకు 2 నెలల్లో రూ. 30 వేల కోట్లు అవసరమని ప్రభుత్వ వర్గాల అంచనా. ఆగస్టులోగా ఆ మేర రుణాలు తీసుకుంటేనే స్కీమ్ ల అమలు సాధ్యమని సమాచారం. బాండ్ల విక్రయం ద్వారా అప్పు తీసుకోవాలని నిర్ణయించింది. అయితే ఏప్రిల్, మేలో రూ. 8,246 కోట్లు సేకరించగా.. మరో రూ. 2వేల కోట్లు 3 రోజుల్లో తీసుకొనుంది. ఈ ఏడాది కోటాలో మరో రూ. 30 వేల కోట్లు తీసుకునేందుకు ఆర్బీఐ అంగీకరిస్తుందా..? అనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది.

**రుణమాఫీ కోసం ప్రభుత్వ భూములు కుదువ**



రైతుల రుణమాఫీ అమలు కోసం వృథాగా ఉన్న ప్రభుత్వ భూములను బ్యాంకుల్లో కుదువపెట్టి లోన్లు తీసుకోవాలని భావిస్తున్నది. ఇట్లయితే రైతుల పంట రుణాలన్నీ ఒకేసారి మాఫీ చేయొచ్చని, ఆర్థిక పరిస్థితి మెరుగుపడగానే తనఖాపెట్టిన భూములను మెల్లమెల్లగా విడిపించుకోవచ్చని ఆలోచన చేస్తున్నది. ఈ మేరకు రంగారెడ్డి, మేడ్చల్?మల్కాజిగిరి జిల్లాల్లో 760 ఎకరాలను ప్రభుత్వం గుర్తించింది. వీటి విలువ దాదాపు రూ.48 వేల కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వీటిలో కొన్ని భూములను బ్యాంకుల్లో తనఖా పెట్టడం ద్వారా కనీసం రూ.15 వేల కోట్ల నుంచి రూ.20 వేల కోట్ల వరకు ఏకకాలంలో సమకూర్చుకోవాలని నిర్ణయించారు.

## చట్టబద్ధంగానే

# విద్యుత్ కొనుగోళ్లు

- -తెలంగాణలో నిరంతర విద్యుత్ కోసం కృషి
- -ఈఆర్‌సి నిబంధనలు కాదని కమిషన్ వేయడం చట్టవిరుద్ధం
- -మా ప్రభుత్వానికి దురుద్దేశాలు అంటకట్టే ప్రయత్నాలు సరికాదు
- -కమిషన్ ముందుకు వచ్చి వివరణ ఇవ్వాల్సిన పనిలేదు
- -వీలైతే మీరు రాజీనామా చేసి వెళ్లిపోండి
- -జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్‌కు కేసీఆర్ లేఖ



**హైదరాబాద్, జూన్ 15 (అక్షరం న్యూస్) :**
విద్యుత్ కొనుగోలు, పవర్ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో అన్ని రకాల చట్టాలు, నిబంధనలు పాటిస్తూ ముందుకెళ్లామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర అనుమతులు సాధిస్తూ ముందుకెళ్లామని చెప్పారు. ఈఆర్‌సీ సంస్థలు వెలువరించిన తీర్పులపై కమిషన్లు వేయకూడదన్న విషయం కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. కమిషన్ చట్టవిరుద్ధమని ప్రభుత్వానికి సూచించకుండా బాధ్యతలు స్వీకరించడం విరుద్ధమని చెప్పారు. రాజకీయ కక్షతోనే విచారణ కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. విద్యుత్ కొనుగోలు విషయంలో జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్‌కు కేసీఆర్ వివరణ ఇచ్చారు. ఈమేరకు కమిషన్‌కు 12 పేజీల లేఖ రాశారు.
'రాష్ట్రం ఏర్పడినప్పుడు విద్యుత్ రంగం సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది.

## తెలంగాణలో భారీగా

# కలెక్టర్ల బదిలీలు

## పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం

**హైదరాబాద్, జూన్ 15 (అక్షరం న్యూస్) :**
తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ జరిగింది. 20 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొద్దిరోజులకు తాత్కాలిక బదిలీలు జరిపింది. గత ప్రభుత్వ హయాంలో పలు స్థానాల్లో ఉన్నవారిని మార్చింది. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో బదిలీలు నిలిచిపోయాయి. ఎన్నికలు ముగియడంతో ప్రభుత్వం పాలనాపరమైన ప్రక్షాళనలో భాగంగా పెద్దఎత్తున మార్పులు చేసింది. వివిధ జిల్లాల కలెక్టర్లను బదిలే చేస్తూ కొత్తవారిని నియమిస్తూ ఆదేశాలు ఇచ్చింది. బదిలీ అయిన కలెక్టర్ల వివరాలు ఇలావున్నాయి. ఖమ్మం: ముజామిల్ ఖాన్, నాగర్‌కర్నూల్: సంతోష్, భూపాలపల్లి:




# మాకేం సంబంధం లేదు

- అంతా సిఎం కేసీఆర్ చెప్పినట్టే చేశాం..
- మేడిగడ్డ వద్ద బ్యారేజ్‌ను కేసీఆరే సూచించారు
- తమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్‌ను సూచించాం
- జస్టిస్ ఘోష్ ముందు రిటైర్డ్ ఇంజనీర్ల వాదన
- రిటైర్డ్ ఇంజనీర్లతో జస్టిస్ పినాకి చంద్రఘోష్ సమావేశం



**హైదరాబాద్, జూన్ 15 (అక్షరం న్యూస్) :**
కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో నాటి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కర్త, కర్మ, క్రియ అని రిటైర్డ్ ఇంజనీర్లు తెలిపారు. మేడిగడ్డ వద్ద బ్యారేజ్‌ను కేసీఆర్ సూచించారని.. తమ్మిడిహట్టి వద్ద ప్రపోజ్ చేసినా దాన్ని పక్కకు పడేశారని ఇంజనీర్లు వాపోయారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై 2015లో వేసిన అనంతరాములు కమిటీలోని రిటైర్డ్ ఇంజనీర్లతో జస్టిస్ పినాకి చంద్రఘోష్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఇంజనీర్లు కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి కీలకమైన సమాచారాన్ని అందించారు. అనంతరాములు కమిటీ రిపోర్టును పట్టించుకోలేదని అన్నారు. రిపోర్టును

## నిబంధనలు, నాణ్యత ప్రమాణాలు

# పాటించాల్సిందే

- నిర్లక్ష్యంతో ఫుడ్ వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు
- రాష్ట్ర వ్యాప్తంగా బృందాలు నిరంతరం ఆహార తనిఖీ
- మొబైల్ ఫుడ్ లాబ్స్ ద్వారా ఆహార పదార్థాల టెస్టులు
- తయారుదారులు లైసెన్స్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి
- ఫుడ్ సేఫ్టీలో తెలంగాణ ఆదర్శంగా నిలవాలి
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా
- ఫుడ్ సేఫ్టీపై ఉన్నత స్థాయి సమీక్ష



## కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి



## తెలంగాణలో మహిళలను కోటీశ్వర్లు చేసే సంకల్పం

సెర్ఫ్ వార్షిక రుణ ప్రణాళిక విడుదల చేసిన సీతక్క



# బిజెపిలో విలీనం కానున్న బిఆర్ఎస్

పురోగతిలో చర్చలు ..త్వరలోనే ప్రక్రియ పూర్తి
మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు



**సూర్యాపేట,జూన్15(అక్షరం న్యూస్):**
బీజేపీలో బీఆర్ఎస్ పార్టీని విలీనం చేసేందుకు చర్చలు జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరోలనే బిజెపిలో బిఆర్ఎస్ విలీనం కావడం ఖాయమని అన్నారు. శనివారం నూతనకల్ మండల కేంద్రంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కేసీఆర్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. సంతోష్ రావు, వినోద్ కుమార్, నమస్తే తెలంగాణ ఎండీ దామోదర్, కేటీఆర్ లు కలిసి.. బీఆర్ఎస్ పార్టీని విలీనం చేయడానికి బీజేపీ అధిష్టానంతో చర్చలు జరుపుతున్నారని అన్నారు. ఎల్ నర్సింహారెడ్డి విచారణ కమిటీని కేసీఆర్ రద్దు చేయడం అనడం విడ్డూరమన్నారు. యాదాద్రి, ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్లలో కేసీఆర్ జైలుకు వెళ్లడం

### నిబంధనలు, నాణ్యత ప్రమాణాలు

# పాటించాల్సిందే

**హైదరాబాద్, జూన్ 15 (అక్షరం న్యూస్) :**

ఫుడ్ సేఫ్టీపై ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ పై జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో దామోదర్ రాజనర్సింహ అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిబంధనలు, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యంతో ఫుడ్ వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆహార తనిఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా మొబైల్ ఫుడ్ లాబ్స్ ద్వారా సుమారు 180 నుంచి 200 ఫుడ్ శాంపిల్స్ లను టెస్టులు చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ హాస్టల్స్, ప్రైవేటు బోర్డింగ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లు, బేకరీలు, డెయిరీ ఫుడ్ తయారీదారులు, రెస్టారెంట్లు, ప్యాకేజ్డ్ ఫుడ్ తయారుదారులు లైసెన్స్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిని ఉపేక్షించేది లేదని మంత్రి దామోదర్ రాజనర్సింహ హెచ్చరించారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్ %-% 2006 ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటించని ఫుడ్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. టాస్క్ ఫోర్స్, ఫుడ్ సేఫ్టీ అన్ వీల్స్ (ఫుడ్ లాబ్స్), ఆకస్మిక తనిఖీలు, అవగాహన సదస్సులను నిరంతరం నిర్వహించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఫుడ్ సేఫ్టీ అధికారుల పనితీరు పై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.కాగా.. మనం తీసుకునే ఆహారం నాణ్యత లోపం ఉంటే అనారోగ్య సమస్యలు మన దరికి చేరుతాయి. ఇటీవల కాలంలో ఎక్కువగా భోజనప్రియులు బయటి హోటల్, రెస్టారెంట్లలో భుజించేందుకు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నటువంటి పరిస్థితి. అయితే భోజనం ప్రియుల ఆదరణకు నోచుకుంటున్న పలు హోటల్లు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ శభాష్ అనిపించుకుంటూ ఉండగా, మరికొన్ని హోటల్, రెస్టారెంట్ల యాజమాన్యాలు మాత్రం ఫ్రిజ్ లలో ఆహార పదార్థాలను నిల్వ ఉంచుతూ భోజన ప్రియులకు అందిస్తున్న తీరును అరికట్టేందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టారు.

### తెలంగాణలో భారీగా

# కలెక్టర్ల బదిలీలు

పెద్దపల్లి: కోయ శ్రీహర్ష, జగిత్యాల: సత్యప్రసాద్, మంచిర్యాల: కుమార్ దీపక్, మహబూబ్‌నగర్: విజయేంద్ర, హనుమకొండ: ప్రావీణ్య, నారాయణపేట్: సిక్తా పట్నాయక్, సిరిసిల్ల: సందీప్‌కుమార్ ఝా, భద్రాద్రి కొత్తగూడెం: జితేష్ వి పాటిల్, వికారాబాద్: ప్రతీక్ జైన్, కామారెడ్డి: ఆశిష్ సంగ్వాన్, నల్గొండ: నారాయణరెడ్డి, వనపర్తి: ఆదర్శ్ సురభి, సూర్యాపేట కలెక్టర్: తేజస్ నందలాల్ పవార్, వరంగల్: సత్య శారదాదేవి, ములుగు: దివాకరా, నిర్మల్: అభిలాష అభినవ్ ఉన్నారు.

ఈ బదిలీల్లో పలువురు కలెక్టర్లను మార్చారు. సుమారుగా 20 జిల్లాలకు కలెక్టర్లను బదిలీ చేశారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్‌ను ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా, మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా, ట్రాన్స్‌కో జేఎండీ సందీప్ కుమార్ ఝాను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా, అనురాగ్ జయంతిని కరీంనగర్ జిల్లా కలెక్టర్గా, నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌ను కామారెడ్డిజిల్లా కలెక్టర్‌గా, జితేష్ వి పాటిల్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా, రాహుల్ శర్మను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా, పీ ప్రావీణ్యను వరంగల్ జిల్లా కలెక్టర్ నుంచి హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా, సత్యప్రసాద్‌ను ఖమ్మం అదనపు కలెక్టర్ నుంచి జగిత్యాల కలెక్టర్‌గా బదిలీ చేశారు. కోయ శ్రీహర్షను పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా, విజయేంద్ర బోయిని మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా, కుమార్ దీపక్‌ను మంచిర్యాల కలెక్టర్‌గా, ప్రతీక్ జైన్‌ను వికారాబాద్ కలెక్టర్‌గా, నారాయణరెడ్డి వికారాబాద్ కలెక్టర్‌గా, ఆదర్శ సురభిని వనపర్తి జిల్లా కలెక్టర్‌గా, తేజస్ నందలాల్‌ను సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా, సత్య శారదాదేవిని వరంగల్ జిల్లా కలెక్టర్‌గా, దివాకర్‌ను ములుగు జిల్లా కలెక్టర్‌గా, అభిలాష అభినవ్‌ను నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

# కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 15 (అక్షరం న్యూస్) :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సాయంత్రం కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించారు. సీఎంతో పాటు ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ రవి గుప్త ఉన్నారు.

ఈ సందర్భంగా సీఎం వర్షాకాలం ప్రారంభం నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు యూనిట్ గా తీసుకుని డిజాస్టర్ మేనేజ్మెంట్ ను ఇంటిగ్రేట్ చేయాలని తెలిపారు. ఔటర్ లోపల ఉన్న సీసీ కెమెరాలన్నింటినీ వీలైనంత త్వరగా కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు.

అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు. ఇప్పటికే 141వరద తీవ్రత ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించినట్లు అధికారులు వారికి తెలిపారు. వరద నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. నీరు ఎక్కువ వచ్చి చేరే ప్రాంతాల నుంచి సునాయాసంగా వరద నీరు వెళ్లేలా వాటర్ హార్వెస్ట్ లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

రోడ్డుపై నీరు నిల్వకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఫిజికల్ పోలీసింగ్ విధానం ద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చరపట్టాలని సీఎం అధికారులకు సూచించారు. ఎఫ్ఎం రేడియో ద్వారా ట్రాఫిక్ అలర్ట్స్ హైదరాబాద్ ప్రజలకు అందించేలా ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బంది కొరత లేకుండా హోమ్ గార్డుల రిక్రూట్ మెంట్ చేపట్టాలని ఆదేశించారు.

# తెలంగాణలో మహిళలను కోటీశ్వర్లు చేసే సంకల్పం

**హైదరాబాద్, జూన్ 15 (అక్షరం న్యూస్) :**

తెలంగాణలో మహిళలను కోటీశ్వర్లు చేయాలనేదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మహిళలకు పెద్దపీట వేస్తుందని చెప్పారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ గ్రామీణాభివృద్ధి సంస్థకు సంబంధించిన ఎస్ హెచ్ జీ బ్యాంకు లింకేజీ 2024-25 సంవత్సరానికి సంబంధించిన వార్షిక రుణ ప్రణాళిక విడుదల చేసింది. శనివారం జూబ్లీహిల్స్ లో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఒక మహిళ ఇంట్లో నుంచి బయటికి రావాలంటే ఆంక్షలు విధిస్తారని.. మారుతున్న జీవన ప్రాణాలకు అనుకునంగా మనం కూడా మారాలని చెప్పారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.20 వేల కోట్లు వడ్డీలేని రుణాలను ఇస్తున్నామని తెలిపారు. రూ.10 వేల నుంచి రూ. లక్షలల్లో లోన్స్ తీసుకునే స్థాయికి మహిళలు చేరుకోవాలన్నారు. పొదుపు అనేది భద్రత, బాధ్యత అని చెప్పారు.

సాధారణంగా పేదవాళ్లను బ్యాంకర్స్ నమ్మరని.. అలాంటి పేదవాళ్లకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని మంత్రి చెప్పారు. ఫారెస్ట్ ఏరియాలో లాంటి ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లోని మహిళలు ఎక్కువ వెనుకబడి ఉంటారన్నారు. స్థానిక ప్రాంతాల్లో ఉండే.. అవసరాలకు అనుగుణంగా వ్యాపారం చేయాలని చెప్పారు మంత్రి. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ లో సోలార్ ఇండస్ట్రిస్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ఎ÷-లాన్ చేస్తుందని సీతక్క తెలిపారు. 50 నుంచి 70 రూపాయలకు స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ ధరలు పెంచి రూ.50 కోట్లు మహిళలకు ఇచ్చామని చెప్పారు. పేదరిక నిర్మూలన కోసం.. పేదలకు ఏం చేస్తే మేలు జరుగుతదో బ్యాంకర్స్ ఆలోచించాలని ఆమె సూచించారు. మహిళలను ముందుకు తీసుకురావాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని చెప్పారు. బ్యాంకర్స్, ప్రభుత్వం ఇద్దరు సాయం చేస్తేనే పేదరిక నిర్మూలన జరిగుతుందని మంత్రి సీతక్క అన్నారు.

# చట్టబద్ధంగానే విద్యుత్ కొనుగోళ్లు

కరెంటు సరిగా లేక లక్షలాదిగా వ్యవసాయ పంపుసెట్లు కాలిపోయిన పరిస్థితి. పారిశ్రామిక రంగంలో ప్రతి వారంలో కొన్ని రోజులు పవర్ హాలిడే ప్రకటించారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ఇచ్చిన కరెంటు ఏమాత్రం సరిపోదు. తెలంగాణ విద్యుత్ పంపిణీ వ్యవస్థ పటిష్ఠానికి నిర్మాణాత్మక చర్యలు తీసుకున్నాం. అన్ని రకాల అనుమతులు పొంది ముందుకు పురోగమించడం జరిగింది. రాజకీయ కక్షతో తనను, అప్పటి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాల్జేయడానికే కమిషన్ వేశారు. మా ప్రభుత్వం గణనీయ మార్పుతో కరెంటు ఇచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. మా మార్పును తక్కువ చూపించేందుకే ప్రభుత్వ ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. పత్రికా విలేకఖరుల సమావేశంలో కమిషన్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడింది. విచారణ అనేది ఒక పవిత్రమైన బాధ్యత. ఇరుపక్షాల మధ్య మధ్యవర్తిగా నిలిచి నిజాలు నిగ్గుతేల్చాలి. అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు వెల్లడించాలి. గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వాలని మాట్లాడుతున్నట్లుంది. ఇప్పటికే నష్టం జరిగినట్లు.. ఆర్థిక నష్టాన్ని లెక్కిస్తున్నట్లు మీ మాటలు ఉన్నాయి. మీ విచారణలో నిష్పాక్షికత ఎంతమాత్రం కనిపించట్లేదు. నేను మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదు. మేం చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకుని వైదొలిగితే మంచిది. మీరు కమిషన్ బాధ్యల నుంచి వైదొలగాలని వినయ పూర్వకంగా కోరుతున్నా' అంటూ కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు. పరిస్థితులను గమనించే నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విద్యుత్తు అవసరాల దృష్ట్యా విభజన చట్ట ప్రకారం తెలంగాణకు ఇచ్చిన కరెంటు ఎంతమాత్రం సరిపోదు. 2014 నాటి వినియోగాన్ని బట్టి దాదాపు 2,700 మెగావాట్ల కొరత ఉంది.నాటి ఆంధ్రప్రదేశ్ కరెంట్ సరఫరాను ఎగవేయడం వల్ల 1,500 మెగావాట్లు, గ్యాస్ ఆధారిత విద్యుత్తు రాకపోవడం వల్ల 900 మెగావాట్లు కలిపి మరో 2,400 మెగావాట్ల లోటు ఏర్పడింది. మొత్తమ్మీద సుమారు 5,000 మెగావాట్ల కొరతతో తెలంగాణలోని విద్యుత్తు రంగంలో తీవ్ర సంక్షోభం ఏర్పడింది. విద్యుత్తు సంక్షోభం నుంచి గట్టెక్కడానికి శాశ్వత ప్రయోజనాలు కోసం విద్యుత్తు పంపిణీ వ్యవస్థను పటిష్ఠపరచాం. ఫలితంగానే రాష్ట్రం ఆవిర్భవించినప్పుడు 7,778 మెగావాట్లుగా ఉన్న రాష్ట్ర స్థాపిత విద్యుత్తు, తర్వాత సుమారు
20,000 మెగావాట్లపైచిలుకుకు చేరింది. దేశంలోనే నాణ్యమైన నిరంతరాయ కరెంటు అన్ని రంగాలకూ సరఫరా చేసిన ఏకైక రాష్ట్రంగా మారింది. 2014 నాటికి తెలంగాణ తలసరి విద్యుత్తు వినియోగం 1,196 యూనిట్లు ఉండగా, పదళ్లలో అది 2,349 యూనిట్లకు పెరిగింది. ఈ విజయాలు ఆషామాషీగా సాధించలేదు. విద్యుత్తు కొనుగోళ్ల విధానంలో, నూతన విద్యుదుత్పత్తి కేంద్రాల ఏర్పాటులో చట్టాలను, నిబంధనలను పాటించాం. ఎలక్ట్రిసిటీ యాక్ట్ 2003ను అనుసరిస్తూ అవసరమైన అన్ని రకాల అనుమతులను పొంది ఎస్.ఇ.ఆర్.సి తీర్పులకు లోబడే చర్యలూ తీసుకున్నాం. దీనిపై అభ్యంతరాలు ఉంటే ఇ.ఆర్.సిలో ఫిర్యాదు చేయవచ్చు. దీనిపై తీర్పు నచ్చకుంటే అప్పిలేట్ ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చు.


ఛత్తీస్‌గఢ్ నుంచి రాష్ట్ర విద్యుత్తు సంస్థలు కరెంటు కొనుగోలు చేయడంపై నాటి తెలుగుదేశం ఎమ్మెల్యేగా రేవంత్ రెడ్డి తెలంగాణ ఇ.ఆర్.సికి అభ్యంతరాలు చెప్పారు. వాటిని పరిశీలించిన తర్వాతే తెలంగాణ విద్యుత్తు సంస్థలు చేసిన ప్రతిపాదనలకు ఇ.ఆర్.సి. ఆమోదముద్ర వేసింది. అప్పుడు అభ్యంతరం ఉండి ఉంటే అప్పిలేట్ ట్రిబ్యునల్ కు లేదా ఇతర కోర్టులకు వెళ్లే స్వేచ్ఛ ఉంది. కానీ ఆయన ఆనాడు ఎలాంటి అప్పీలుకూ వెళ్లిన దాఖలాలు చేయలేదు. రేవంత్రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత విద్యుత్తు విజయాలను సాధించిన గత ప్రభుత్వానికి దురుద్దేశాలను ఆపాదిస్తూ శ్వేతపత్రాలు విడుదల చేశారు. వాటిపై చర్చలు జరిగాయి. రెగ్యులేటరీ సంస్థల తీర్పులపై విచారణ చేయొద్దన్న ఇంగితం లేకండా కమిషన్ ఏర్పాటు చేశారు. హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన వ్యక్తి కూడా న్యాయ ప్రాధికార సంస్థల తీర్పులపై ఎంక్వైరీ చేయొద్దని సూచించకుండా బాధ్యతలు స్వీకరించడం విచారకరం. చట్టవిరుద్ధంగా విచారణ ప్రారంభించి, అనేక విషయాలను సమగ్రంగా పరిశీలించకుండానే, పరిగణనలోకి తీసుకోకుండానే పలు అంశాలపై అసంబద్ధమైన వ్యాఖ్యలు చేశారు. వాటిపై నా అభ్యంతరాలను మీకు తెలియజేస్తున్నానని కెసిఆర్ తన లేఖలో వివరించారు.

# విత్తనోత్పత్తితో రైతుల అవసరాలు తీరాలి

### పూలు పండ్ల మొక్కల పెంపకంతో ఆదాయం సౌరవిద్యుత్ యూనిట్ల ఏర్పాటుపైనా ఆరా అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్, జూన్ 15 (అక్షరం న్యూస్) :**

విత్తనోత్పత్తితో రైతుల అవసరాలు తీరాలని, పూలు పండ్ల మొక్కల పెంపకంతో ఆదాయం రాబట్టాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ,ఇతరశాఖల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను దేనికోసమైతే కేటాయించాలో, ఆ లక్ష్యాలు నేరవేర్చేవిధంగా ఉపయోగంలోకి తీసుకువ్చి, రైతులకు ప్రయోజనం చేకూర్చాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ముఖ్యంగా విత్తనోత్పత్తిక్షేత్రాలలో విత్తనోత్పత్తి, ప్రభుత్వ నర్సరీలలో పూలు,పండ్ల మొక్కలు ఉత్పత్తి చేసి రైతులకు తక్కువ ధరలో నాణ్యమైన విత్తనాలను, మొక్కలను సరఫరా చేసేవిధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మార్కెటింగ్, గిడ్డంగుల అధికారులు, మార్క్‌ఫెడ్ అధికారులతో సమీక్షిస్తూ, గతంలో సూచించిన విధంగా సౌరవిద్యుత్ యూనిట్లను నెలకొల్పె అవకాశాలపై సంస్థల వారిగా ప్రగతిని ఆరాతీశారు. పహడిషరీఫ్ లో వక్ఫ్ భూములలో ఏర్పాటుచేసిన తాత్కలిక షెడ్లలో సబ్ మార్కెట్ ప్రారంభించేందుకు అవకాశాలను పరిశీలించాల్సిందిగా మార్కెటింగ్ సంచాలకులను ఆదేశించారు. తుమ్మల నాగేశ్వరరావు శనివారం వ్యవసాయ, మార్కెటింగ్, కోఆపరేటివ్ మరియు సంబంధిత కార్పోరేషన్ ల రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ గురించి వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హరిత మంత్రికి వివరాలు అందించారు. 61.15 కోట్లు విలువగల 1,09,937 క్వింటాళ్ళ విత్తనాలు రైతులకు అందచేసామని, ఇంకా అవసరమున్న మేరకు విత్తనాలు తెప్పించి ఇస్తున్నామని తెలియజేసారు. అదేవిధంగా గతేడాది 15 జూన్ నాటికి 64,34,215 పత్తి ప్యాకెట్లు రైతులకు అందుబాటులో ఉంచగా, ఈ సంవత్సరం 1,02,45,888 ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, రైతులు ఇప్పటికే 62 లక్షల ప్యాకెట్లు కొనుగోలు చేశారని తెలియజేశారు. గతంలోనే ఆదేశించిన విధంగా ప్రతి విత్తన కంపెనీ రాష్ట్రప్రభుత్వానికి ఇచ్చిన హామీమేరకు విత్తన ప్యాకెట్లు సరఫరా చేసారా, లేదా, ఆ ప్యాకేట్లు అన్ని రైతులకు చేరాయా లేదా కూడా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎరువుల లభ్యతపై వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి మాట్లాడుతూ, జూన్, జులై నెలల అవసరాలమేరకు అన్ని ఎరువులు తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. 7,97,194 మెట్రిక్ టన్నుల యూరియా, 75,278 మెట్రిక్ టన్నుల డిఎపి, 4,27,057 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 26,396 మెట్రిక్ టన్నుల మ్యూరెట్ ఆఫ్ పోటాష్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలుపగా, కేంద్ర ప్రభుత్వ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతు రాష్ట్రానికి అవసరమేర ఎరువులు రెండు నెలల ముందుగానే తెప్పించేవిధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాల్సిందిగా అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా పంటల నమోదు పక్రియ పారదర్శకంగా ఎటువంటి లోపాలకు తావులేకుండా జరగాలని ఆదేశించారు. ఉద్యానశాఖ డైరెక్టర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ, ఆయిల్ పాంల కంపెనీల ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, నిర్ధేశిత లక్ష్యాల మేర ఫలితాలు చూపని కంపెనీలకు నోటిసులు ఇచ్చామని తెలియజేసారు. అటువంటి కంపెనీలపై వెంటనే చట్టప్రకారం తగుచర్యలు తీసుకోవల్సిందిగా మంత్రి సూచించారు. అదేవిధంగా డ్రిప్ మరియు స్పిం÷-రక్లర్స్ సౌకర్యం కేవలం ఆయిల్ పాం పంటకే కాకుండా ఇతర పంటలకు వర్తింపచేసేవిధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని, దానికనుగుణంగా ప్రణాళికలు చేసుకోవల్సిందిగా సూచించారు. సమిక్షా సమావేశంలో అగ్రికల్చర్ కార్యదర్శి రఘునందన్ రావు, సత్యశారద , ఆగ్రో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీరాములు వేర్‌హౌస్ మేనేజింగ్ డైరెక్టర్ జితేందర్ రెడ్డి, మార్క్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.



# విడతల వారీగా రుణమాఫీ

ఇప్పటికే ఆర్బీఐ గవర్నర్?తో ఉన్నతాధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు.

సీఎం ముందు పలు ప్రతిపాదనలు..

ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 15వ తేదీలోగా రూ.2 లక్షల లోపు క్రాప్ లోన్లు మాఫీ చేస్తామని సీఎం రేవంత్?రెడ్డి హామీ ఇచ్చారు. ఈ క్రమంలో నిధుల సర్దుబాటు కోసం అన్ని మార్గాలను సర్కార్ అన్వేషిస్తున్నది. ఆర్థిక శాఖ ఇప్పటికే పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్ రెడ్డి ముందుంచింది. ప్రత్యేక కార్పొరేషన్? ఏర్పాటు చేసి దానికి ప్రభుత్వం గ్యారంటీగా ఉండి క్రాప్?లోన్ల మాఫీకి అవసరమైన మొత్తాన్ని రుణంగా తీసుకోవాలని మొదట భావించారు. కానీ ఈ అప్పును అదే కార్పొరేషన్? నుంచి తిరిగి చెల్లిస్తే సమస్య లేదని, లేదంటే ఎఫ్ఆర్?బీఎం పరిధిలోకి తీసుకురావాల్సి ఉంటుందని ప్రభుత్వానికి ఆర్బీఐ స్పష్టం చేసింది. దీంతో ప్రభుత్వ భూములను బ్యాంకుల వద్ద తనఖాపెట్టి పెద్ద మొత్తంలో రుణాలను తీసుకోవాలని అధికారులు రెండో ప్రతిపాదనను సీఎం రేవంత్ ముందుంచారు.

ఎఫ్ఆర్ బీఎం పరిధిలోనే.. : సీఎం దృష్టికి అధికారులు

ఆర్బీఐలో కొన్ని నిబంధనల కారణంగా భూములను తాకట్టు పెట్టినా కూడా ఎఫ్ఆర్?బీఎం పరిధిలోకి వచ్చే ప్రమాదం ఉందని పలువురు ఆఫీసర్లు సీఎం రేవంత్?దృష్టికి తెచ్చారు. దీంతో ప్రభుత్వ భూములను తనఖా పెట్టినా ఎఫ్ఆర్?బీఎం పరిధిలోకి రాకుండా ఏం చేయాలనే దానిపై కసరత్తు చేయాలని అధికారులకు సూచించగా, ఆయా భూములను లీజుకు ఇవ్వడం ద్వారా వచ్చే ఆదాయంతో అప్పులు తీర్చుకునేలా ప్రపోజల్స్?రెడీ చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం టీజీఐఐసీ దగ్గరున్న భూముల్లో గతంలో ఎకరా రూ.60 కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకు పలికిన ల్యాండ్స్?ఉన్నాయి. ఆ రేటుకు అనుగుణంగా దాదాపు 200 నుంచి 300 ఎకరాలు వివిధ బ్యాంకుల్లో తనఖా పెట్టడం ద్వారా సుమారు రూ.20 వేల కోట్లు సమకూర్చుకోవాలని రేవంత్ సర్కారు భావిస్తోంది.

# మాకేం సంబంధం లేదు

అప్పటి ఇరిగేషన్ మినిస్టర్ హరీష్ రావు కేసీఆర్‌కు అందించినా తాను సంతకం చేయకుండా ఓ మూలన పడేశారని వాపోయారు. అనంతరం జస్టిస్ ఘోష్ స్పందించారు. తాను పిలిస్తే ఎవరైనా విచారణకు రావాల్సిందేనని తేల్చిచెప్పారు. విచారణకు రాకపోతే తనకు ఏం చేయాలో తెలుసన్నారు. రిటైర్డ్ ఇంజనీర్లతో సమావేశమైన ఘోష్ కాళేశ్వరం ప్రాజెక్టులోని సబ్ క్రాంటాక్ట్ వ్యవస్థపై ఆరా తీశారు. కాంట్రాక్ట్ ఏజెన్సీల అకౌంట్స్, బ్యాంక్ స్టేట్‌మెంట్స్ పరిశీలించే యోచనలో ఉన్నారు. వీటితో పాటు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ నుంచి డేటా తీసుకోవాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఆ అకౌంట్ల లెక్కలు చూస్తే అసలు విషయం బయట పడుతుందని.. ఎంత మొత్తం చేతులు మారాయనేదానిపై స్పష్టత వస్తుందన్నారు.ఇప్పటివరకు 10 నుంచి 15 సబ్ కాంట్రాక్టులు ఇచ్చారని ఘోష్ నేతృత్వంలోని కమిషన్ వాటి వివరాలు సేకరించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఇప్పటికే అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించిన కమిషన్.. అవి పరిశీలించాక అవసరమైతే సీడబ్ల్యూసీ వారిని పిలుస్తామన్నారు ఘోష్. ఇక ఏఈఈ, డీఈఈలను విచారించాలా లేదా అనేదానిపై తర్వాత తెలుపుతామన్నారు. ప్రస్తుతానికి ఇంజనీర్లతో సమావేశం ముగిసిందని అఫిడవిట్లు వచ్చాకే తదుపరి విచారణ అంటూ జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ స్పష్టం చేశారు.

# బిజెపిలో విలీనం కానున్న బిఆర్ఎస్

ఖాయమన్నారు. త్వరలో ఆధారాలతో సహా నిరూపిస్తామని ఆయన చెప్పారు. కేసీఆర్ హయాంలో గొర్రెల స్కామ్ లో కూడా రూ.7 వందల కోట్ల స్కాం జరిగిందన్నారాయన. దీనిపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ విచారణ చేపట్టిందని తెలిపారు. ఢిల్లీలో రూ.11 వందల కోట్ల లిక్కర్
స్కామ్ చేసి.. కవిత జైల్లో ఊచల లెక్కబెడుతోందన్నారు. ఫోన్ ట్యాపింగ్ లో ప్రభాకర్ రావుతో సహా అందరూ జైలుకు వెళ్తారని మంత్రి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తే ఏడేళ్ల వరకు బెయిలు రాదన్నారు. అందుకే అమెరికా నుంచి ప్రభాకర్ రావును రానివ్వడం లేదని అన్నారు. రాష్ట్రంలో పదేళ్లు కేసీఆర్.. ప్రజలను మోసం చేసి లక్షల కోట్ల రూపాయలను దోచుకున్నారని మంత్రి కోమటిరెడ్డి విమర్శించారు.

# చురుగ్గా కదులుతున్న రుతుపవనాలు

### తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలకు అవకాశం

### పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

**హైదరాబాద్, జూన్ 15 (అక్షరం న్యూస్) :**

వర్షం కోసం ఎదురు చూస్తున్న రైతులకు వాతావరణశాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో రానున్న ఐదు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నైరుతి రుతుపవనాలు రాష్ట్రమంతటా చురుగ్గా ఉన్నాయని పేర్కొంది. దీనితోపాటు రాయలసీమ నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా.. మధ్య బంగాళాఖాతం వరకు ద్రోణి ఉందని తెలిపింది. ఈ రెండింటి ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. నిజామాబాద్, నల్గొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి, నాగర్?కర్నూ ల్, వనపర్తి, నారాయణపేట, జోగుళాంబ గద్వాల జిల్లాలకు ఐఎండీ ఎల్లో అలర్ట్? జారీ చేసింది. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో భారీ వర్షాలు పడవచ్చని తెలిపింది. హైదరాబాద్ ?లోనూ వర్షాలు పడతాయని తెలిపింది. మరోవైపు నిన్న రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా నిన్న ఉరుములు.. మెరుపులతో కూడిన వర్షం పడింది. భారీగా వీచిన ఈదురుగాలులకు చెట్లు విరిగి కరెంట్ తీగలపై పడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వేములవాడ రాజన్న ఆలయం ఎదుట రోడ్లు జలమయమయ్యాయి. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భద్రాచలం కొత్తగూడెం జిల్లాలోనూ ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. భద్రాచలంలో శుక్రవారం 5 సెంటీమీటర్ల వర్షం కురిసింది. దాంతో రామాలయం వద్ద ఉన్న అన్నదాన సత్రం చుట్టూ నీళ్లు చేరి చెరువును తలపించింది. నిన్న ఒక్కరోజే కురిసిన వర్షానికి స్లూయిస్ బ్రేక్ అవ్వడంతో అన్నదాన సత్రంలోకి నీళ్లు చేరాయి.

# ప్రజలకు కర్నాటక కాంగ్రెస్ షాక్

### పెట్రోల్, డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్ పెంచిన ప్రభుత్వం


### లీటర్ పెట్రోల్‌పై 3కు పైగా పెరుగుదల..వెంటనే అమల్లోకి ఆదేశాలు

బెంగళూరు,జూన్15:

వాహనదారులకు కర్నాటకలో కాంగ్రెస్ సర్కారు షాకిచ్చింది. లోక్‌సభ ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచింది. ఈ మేరకు పెట్రోల్, డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్ పెంచినట్టు కర్ణాటకలోని కాంగ్రెస్ సర్కారు శనివారం మధ్యాహ్నం నోటిఫికేషన్ విడుదల చేసింది. కర్ణాటకలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వాహనదారులకు గట్టి షాకిచ్చింది. పెట్రోల్, డీజిల్‌పై రాష్ట్ర పరిధిలోని సేల్స్ ట్యాక్స్‌ను పెంచింది. దీంతో వీటి ధరలు రూ.3 మేర పెరిగాయి. ఈ పెంపు తక్షణమే అంటే శనివారం నుంచే అమల్లోకి వస్తుందని ప్రభుత్వం వెల్లడించింది. ఈమేరకు శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. పెట్రోల్‌పై కర్ణాటక సేల్స్ ట్యాక్స్‌ను 25.92శాతం నుంచి 29.84శాతానికి పెంచారు. ఇక, డీజిల్‌పై అమ్మకం పన్నును 14.3 శాతం నుంచి 18.44 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. తాజా పెంపుతో రాష్ట్రంలో లీటర్ పెట్రోల్ ధర రూ.3, డీజిల్ ధర రూ.3.05 మేర పెరుగుతున్నట్లు కర్ణాటక పెట్రోలియం డీలర్స్ అసిసోయేషిన్ తెలిపింది. దీంతో బెంగళూరులో లీటర్ పెట్రోల్ ధర రూ.102.86, డీజిల్ ధర రూ.88.94కు చేరింది. ఈ పెంపుతో రాష్ట్ర ఖజానాకు ఏటా రూ.2,500-2,800 కోట్ల మేర ఆదాయం సమకూరనున్నట్లు కర్ణాటక ఆర్థికశాఖ వర్గాలు చెబుతున్నాయి. చివరిసారిగా రాష్ట్రంలో 2021 నవంబరులో అప్పటి భాజపా సర్కారు పెట్రోల్, డీజీల్ ధరలను సవరించింది. కొవిడ్ తర్వాత ప్రజలకు ఊరట కల్పించేందుకు పెట్రోల్‌పై రూ.13.30, డీజిల్‌పై రూ.19.40 మేర తగ్గించింది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ధరలను సవరించడం మళ్లీ ఇప్పుడే. కాగా.. లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన వెంటనే చమురు ధరల పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం గమనార్హం.ఈ పెంపు తక్షణమే అమల్లోకి వస్తుందని ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది. ప్రభుత్వ నోటిఫికేషన్ అందుకున్న 'అఖిల కర్ణాటక ఫెడరేషన్ ఆఫ్ పెట్రోలియం ట్రేడర్స్'.. నోటిఫికేషన్‌కు అనుగుణంగా పెట్రో రేట్లను సవరించినట్లు వెల్లడించింది.

# సామాన్యుడిపై ధరాఘాతం..

## అమాంతం పెరిగిన కూరగాయల ధరలు..
## ఇబ్బంది పడుతున్న సామాన్యులు..




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -15(అక్షరం న్యూస్)**

వేసవి రాగానే కూరగాయల ధరలు పెరగడం.. వర్షాకాలం మొదలుకాగానే తగ్గటం మామూలే. కానీ ఈ ఏడాది అందుకు విరుద్ధంగా కనిపిస్తున్నది. ఎండాకాలంలో ధరలు అంతంత మాత్రంగానే పెరిగినా వర్షాకాలం మొదట్లో రేట్లు అమాంతం కొండెక్కయి.వామ్మో... మరీ ఇంత ధరలా..? కూరగాయల మార్కెట్‌కి వెళుతున్న ప్రతి సామాన్యుడి నోట వినిపిస్తున్న మాట ఇదేఅరకొర సంపాదనతో బతుకుబండి లాగిస్తున్న సామాన్యులకు టీవోపీ (టమాట-ఆనియన్ (ఉల్లిగడ్డ)-పొటాటో (ఆలుగడ్డ)) ధరలు ఆకాశాన్నంటడం నిద్రలేకుండా చేస్తున్నది. వంటకు ప్రధానమైన ఈ మూడు కూరగాయల ధరలు అమాంతం పెరుగుతుండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్ అదుపుతప్పుతున్నది వేసవి రాగానే కూరగాయల ధరలు పెరగడం.. వర్షాకాలం మొదలుకాగానే తగ్గటం మామూలే. కానీ ఈ ఏడాది అందుకు విరుద్ధంగా కనిపిస్తున్నది. ఎండాకాలంలో ధరలు అంతంత మాత్రంగానే పెరిగినా వర్షాకాలం మొదట్లో రేట్లు అమాంతం కొండెకాయి.

అమాంతం పెరిగిన నిత్యావసరాల ధరలను చూసి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.

ప్రస్తుతం కేజీ ఉల్లి ధర రూ. 35 రైతు బజార్‌లో ఉంటే.. బహిరంగ మార్కెట్‌లో రూ.40 నుంచి 45 వరకు పలుకుతోంది. ఇక టమాటాను కొనేటట్టు లేదు. రెండు వారాల్లోనే టమాట రేట్లు భారీగా



పెరిగాయి. ఏకంగా కేజీ ధర రూ. 60 నుంచి 80 మధ్య నడుస్తోంది. బహిరంగ మార్కెట్‌లో ఇంకా ఎక్కువకు అమ్ముతున్నారు. పచ్చిమిర్చి ధర ఘాటెక్కింది. పచ్చిమిర్చి రైతు బజార్‌లో రూ.65 నుంచి 80 మధ్య ఉంది. ఇక బీన్స్ ధర చెప్పలేనంత స్థాయిలో పలుకుతోంది. కిలో ధర రూ. 110 నుంచి 120 మధ్య విక్రయిస్తున్నారు. చిక్కుడు ధర రూ. 50 నుంచి రూ. 60 మధ్య ఉంది. బెండకాయ కిలో ధర రూ. 50 %-% 60 మధ్య ఉంది. క్యాప్సికం, పుదీనా, కొత్తిమీర ఇతర ఆకుకూరల ధరలు కూడా రెట్టింపయ్యాయి చేతినిండా డబ్బులు తీసుకెళ్లిన సంచి సగానికి కూడా కూరగాయలు రావట్లేదంటూ సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ధరల తగ్గుదల జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చోర్వ తీసుకోవాలని సామాన్య మధ్య తరగతి ప్రజలు కోరుతున్నారు

# పిల్ల దొరుకుతలేదు....!

### పెరిగి పోతున్న “పెళ్లికాని ప్రసాద్” లు.....
### స్వంత ఇల్లు, ఉద్యోగం, కారు, వ్యవసాయ భూమి కలిగి ఉండాలి..
### ఆడపిల్ల తల్లితండ్రులు పెడుతున్నా ఆంక్షలు...

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -15(అక్షరం న్యూస్ )

లగ్గం చేసుకుందామంటే పిల్ల దొరుకుతలేదు.. అమ్మాయికి పెళ్లి వయసొచ్చిందంటే గతంలో తల్లిదండ్రులు భయపడే వాళ్ళు కట్నం ఖర్చు గురించి తెగ ఇదైపోయేవారు కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అబ్బాయిల తల్లిదండ్రులు ఇక్కట్లు పడుతున్నారు అమ్మాయిలను వెతకలేక అవస్థలు పడుతున్నారు

పిల్లలను ఉన్నత చదువులు చదివించి వారిని ప్రయోజకులను చేయడం వరకు బాగానే ఉన్నా.. వారికి వివాహం చేసే విషయంలో మాత్రం తల్లిదండ్రులు అష్టకష్టాలు పడుతున్నారు. ముఖ్యంగా కుమారుల వివాహ విషయంలోనే ఎక్కువగా ఈ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొడుకు పుట్టాలని తమ ఇష్ట దైవాలను పూజించడం, మొక్కులు చెల్లించడం వంటివి కొందరు తల్లిదండ్రులు చేస్తారు. కొడుకు పెరిగి పెద్దవాడైన తరువాత అతని పెళ్లి చేసి ఒక ఇంటి వాడిని చేయడానికి ప్రస్తుతం తల్లిదండ్రులు వేయి దేవుళ్లకు మొక్కుతున్నారు. జీవితాంతం పిల్లలను బాగా చదివించి ప్రయోజకులను చేసిన తరువాత పెళ్లి చేస్తే ఓ పనైపోతుందనుకుంటే సంబంధాలు అంత తేలిగ్గా కుదరడం లేదు. యువకుల సంఖ్యకు తగ్గట్టు యువ తులు లేకపోవడం, ఉద్యోగం వచ్చి స్థిరపడే వరకు పెళ్లి ప్రస్తావన చేయకపోవడం, అబ్బాయిల విషయంలో అమ్మాయిలు రాజీ పడకపోవడం, అమ్మాయిలు కోరుకున్నట్లు యువకులు లేకపోవడం తదితర కారణాలతో జిల్లాలో పెళ్లి కాని ప్రసాద్‌ల సంఖ్య పెరుగుతోంది

గతం లో...

గతంలో కుటుంబానికి పెద్ద దిక్కయిన తండ్రి ఎంత చెబితే అంతలా ఉండేది. అమ్మాయిలకు పెళ్లి సంబంధాలలో కుటుంబ పెద్దలు, తల్లిదండ్రులు ఏ సంబంధం చూసినా పిల్లలు అభ్యంతరం చెప్పేవారు కాదు. అమ్మాయి అభిప్రాయం కూడా తెలుసుకోకుండానే పెళ్లి ముహూర్తం ఖరారు చేసేవారు. ఇప్పుడు పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయి. అమ్మాయి ఓకే అంటేనే పెళ్లి చూపులు. అమ్మాయికి అబ్బాయి నచ్చితేనే పెళ్లి. అంటే ప్రాధాన్యత అమ్మాయికే ఎక్కువగా ఉంటోంది. అబ్బాయి ఆస్తిపరుడైనా ప్రొఫెషనల్ కోర్సు చేసి ఉండాలని.. ఉద్యోగం కూడా చేస్తూ ఉండాలని అమ్మాయిలు కోరుకుంటున్నారు. అందుకు తగ్గట్టుగానే మంచి ఉద్యోగంలో స్థిరపడిన తరువాత వివాహం చేసుకోవాలనే సంకల్పం కారణంగా అబ్బాయిల వివాహాలు ఆలస్యమవుతున్నాయి

.


చదువు, ఉద్యోగం, జీవిత భద్రత అంటూ....

చదువులు, ఉద్యోగాలు, జీవిత భద్రత అంటూ.. యువతీ, యువకులు సరైన సమయంలో పెళ్లి చేసుకోవడం లేదు. యువతులకు 23 నుంచి 25 ఏళ్లు, యువకులకు 28 నుంచి 30 ఏళ్ల తర్వాతనే పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. డిగ్రీ చదివితే కనీసం ప్రైవేట్ ఉద్యోగం అయినా వస్తుందనుకుంటే నేటి రోజుల్లో ప్రైవేట్ ఉద్యోగాలు కూడా ఉన్నత చదువులు ఉంటేనే వస్తున్నాయి. ఆ చదువులు పూర్తయ్యే సరికి పెళ్లి వయస్సు మించిపోతుంది. గతంలో ఉన్నత చదువులైన మెడిసిన్, ఫార్మసీ, డెంటల్, అగ్రికల్చర్, ఇంజనీరింగ్, ఎంబీఏ, బీఎస్సీ అగ్రికల్చర్, ఎంసీఏ, సీఏ వంటి కోర్సులు కేవలం కొన్ని వర్గాలకు చెందిన వారు మాత్రమే చదివేవారు. ఇప్పుడు ప్రతి ఒక్కరూ వృత్తి విద్యా కోర్సులు చేస్తున్నారు. వీరిలో అమ్మాయిలే అధికంగా కనిపిస్తున్నారు. దీంతో అమ్మాయిల చదువు పూర్తయిన తర్వాతనే మంచి ఉద్యోగం ఉన్న యువకుడితో పెళ్లికి ఒప్పుకుంటున్నారు. చాలా మంది మధ్యతరగతి అమ్మాయిలు కూడా టీచర్ ఉద్యోగానికి ఆసక్తి చూపుతున్నారు. చేసుకోబోయే యువకుడు కూడా బీఈడీ చేసినట్లయితే వాళ్లిద్దరూ ప్రైవేట్ స్కూల్స్‌లో చిన్న ఉద్యోగం చేస్తూ జీవించవచ్చుననే భావనతో అమ్మాయిలు బీఈడీ వరుడు కోసం ఎదురు చూస్తున్నారు. అబ్బాయిలు కూడా టీచర్ ఉద్యోగం చేస్తున్నా కనీసం చేసుకోబోయే అమ్మాయికి బీఈడీ ఉండాలని కోరుకుంటున్నారు.

గతం ఇపుడు కూడా మొగ పిల్లాడి కోసం







అప్పటి కాలంలో తల్లిదండ్రులు సంతానం విషయంలో ఆడైనా మగైనా దేవుడు వరంగా ఇచ్చిన బిడ్డలుగా భావించేవారు. తరువాత కుటుంబ నియంత్రణ అమలులోకి రావడంతో ఆర్థిక స్థోమతును కూడా దృష్టిలో పెట్టుకుని ఇద్దరు లేక ముగ్గురితో ఎక్కువ సంతానానికి ముగింపు పలికారు. ఆ తరువాత కాలంలో ఆడపిల్లలు పుడితే వారిని చదివించడం, సంరక్షించడం, పెళ్లి చేయడం వంటివి భారంగా భావించేవారు. అదే అబ్బాయిలు అయితే ఎంత ఖర్చయినా ఉన్నత చదువులు చదివిస్తే ఉద్యోగం చేసి కుటుంబానికి ఆర్థికంగా సహకరిస్తాడని, అదే విధంగా వివాహం చేస్తే వచ్చే కోడలు తెచ్చే కట్న కానుకలతో కుటుంబం ఆర్థికంగా బలపడుతుందనే ఉద్దేశంతో మగ బిడ్డే కావాలని కోరుకున్నారు అప్పుడు ఇప్పుడు . మొదటి కాన్పులో అమ్మాయి పుడితే రెండవ కాన్పులో అబ్బాయి కోసం ఎదురు చూసేవారు.అదేవిధంగా మొదటి కాన్పులో అబ్బాయి పుడితే రెండవ కాన్పులో అమ్మాయి పుడుతుందనే భావంతో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించునేవారు. దీంతో ఎక్కడి పడితే అక్కడ చట్ట విరుద్ధమైన గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించేవారు. ఆడ బిడ్డయితే భ్రూణ హత్యలకు పాల్పడేవారు. నేడు యువతీ యువకుల నిష్పత్తిలో తేడాలు పెరగడానికి ఇదో కారణం.దీనితో పెళ్లి చేసుకోవడానికి అమ్మయి దొరకక అబ్బాయి లు ముదిరిపోయిన బెండకాయలు గా తయారవుతూన్నారు ప్రతి వెయ్యి మంది పురుషులకు 980 మంది మహిళలు మాత్రమే ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. సమాజంలో మార్పులు వచ్చి స్త్రీ, పురుషుల మధ్య నిష్పత్తి సమానంగా ఉంటేనే అబ్బాయిలకు సకాలంలో వివాహాలు జరుగుతాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

## నులిపురుగుల నివారణ అందరి బాధ్యత
### మండల వైద్య అధికారిని బత్తుల గీతాంజలి

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -16(అక్షరం న్యూస్ )**

నులిపురుగుల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ముస్తాబాద్ మండల వైద్యాధికారి బత్తుల గీతాంజలి అన్నారు.శనివారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో నులి పురుగుల నివారణ పై సంబధిత ఉద్యోగులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ.. నుంచి ఈనెల 20 వ తేదీ న ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వలంటీర్‌లు మం డలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి నులి పురుగుల ని వారణ మాత్రలు వేస్తారని అన్నారు. గర్భిణులు, రెండు సంవ త్సరాల లోపు పిల్లలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతు న్న వారికి తప్ప 2సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికీ మాత్ర లను పంపిణీ చేస్తామన్నారు మండల పరిధి లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠ శాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటితో రక్తహీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తు తాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునన్నారు. నులిపురు గుల నియంత్రణ చాలా కీలకమైన అంశమని, దీని పట్ల ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వారికి కేటాయించిన విధులను సమన్వ యంతో కట్టుదిట్టంగా నిర్వహించి 1 నుంచి 19 సంవత్సరాల వయస్సులో గల పిల్లలందరికీ తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మందులు అందించాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఈ వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ రాజేందర్.ఎంపీవో శ్రీనివాస్ హెచ్ ఈ ఓ యాదగిరి, హెల్త్ సూపర్ వైజర్ ప్రసాద్,ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు



## వశిష్ట పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డీఈవో కు వినతి పత్రం ఇచ్చిన జిల్లాల ప్రశాంత్



**ఓదెల/ పెద్దపల్లి జూన్ 15(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలోనిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వశిష్ట పాఠశాల గుర్తింపు రద్దుచేసి యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని శనివారం జిల్లా విద్యాధికారి డి ఈ ఓ మాధవి నీ కలసి వినతి పత్రం ఇచ్చిన జిల్లాల ప్రశాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనంతరం జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో వశిష్ట పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా కట్టినటువంటి భవనంలోకి ఎలాంటి షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా మార్చి ప్రభుత్వాన్ని మోసం చేశారని అన్నారు. అదేవిధంగా అట్టి వశిష్ట పాఠశాల పేరు మీద కరెంటు తీసుకోకుండా పక్క ఇంట్లో నుండి దొంగ దారిలో విద్యుత్తు లైన్ తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని అన్నారు. వెంటనే జిల్లా అధికారులు వశిష్ట పాఠశాల పై పర్యవేక్షణ జరిపి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వశిష్ట పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని అట్టి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు రాహుల్ రతన్ రఘు తదితరులు పాల్గొన్నారు..

## మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో మెగా ఆన్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్

**పాల్గొన్న మల్టీ నేషనల్ కంపెనీలు టాటా , ఆక్సెంచర్ , డిలైట్, టెలి పెర్ఫార్మెన్స్ , టీం లీజ్ , ఎల్ అండ్ టి ఫైనాన్స్**

**ఈ సంవత్సరం మరియు గత సంవత్సరం బిటెక్ మరియు ఎంబీఏ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కంపెనీలను తమ కళాశాలకు పిలిపించిన కళాశాల చైర్మన్ ఎడవల్లి నవీన్ కుమార్ మరియు డైరెక్టర్ ఎడవల్లి నవత**



**పెద్దపల్లి రూరల్ జూన్ 15 అక్షరం న్యూస్**

గత 25 సంవత్సరాలుగా తమ కళాశాల వినూతనమైన కోర్సులను ప్రవేశ పెడుతూ తమ ప్రత్యేకతను చాటుతుంది అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తొడుపునూరి శ్రీనివాస్ తెలిపారు.కళాశాల డైరెక్టర్ అడవల్లి నవత గారు మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతి సంవత్సరం తమ చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులు తమ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్స్ ద్వారా ఉద్యోగాలను పొందుతున్నట్టు తెలిపారు.ఈ సంవత్సరం తమ కళాశాలలో బీటెక్ ఇంజనీరింగ్ లో నూతన కోర్సులు బయోటెక్నాలజీ ఫార్మాక్యూటికల్ ఇంజనీరింగ్ లను ప్రవేశపెడుతున్నట్టు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గారు తెలిపారు.ఈరోజు జరిగిన క్యాంపస్ ప్లేస్మెంట్స్ లో సుమారు 215 మంది విద్యార్థులు పాల్గొనగా 57 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించినట్టు తెలిపారు.ఈరోజు జరిగిన క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ లో కళాశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ తో పాటు విభాగాధిపతులు %ఎతీ%.ఉపేందర్ బూర్ల శ్రీనివాస్ జయంత్ రెడ్డి సదానందం సంతోష్ అంబిక వినోద పద్మ తదితరులు పాల్గొన్నారు.

## లింగాల ఘనపూర్ మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

### సాగు నీరు, త్రాగు నీరు, రోడ్లపై ప్రత్యేక కార్యాచరణ
### స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) జూన్ 15 :**

స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గంలోనిలింగాల ఘనపూర్ మండలంలోని ప్రతీ గ్రామానికి ఆరు నెలల్లో సాగు నీరు అందించే బాధ్యత నాదని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు శనివారంలింగాల ఘనపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

మాట్లాడుతూ అమలు కానీ చేయలేని హామీలు నేను ఇవ్వలేను అని అన్నారు. ఘనపూర్, అశ్వరవుపల్లి రిజర్వాయర్ల నుండి వచ్చే యాసంగి లోపు అన్ని కాలువల మారమ్మత్తులు చేపట్టి ప్రతీ గ్రామానికి సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. దేవాదుల ప్రాజెక్ట్ పెండింగ్ పనులను నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు, త్వరలోనే మంత్రి దేవాదుల ప్రాజెక్టు పై సమీక్షా సమావేశం నిర్వహిస్తానని చెప్పారని తెలిపారు. అలాగే మండలంలోని ముఖ్యమైన రోడ్లను జనగామ నుండి జీడికల్, జీడికల్ నుండి పల్లగూడ వయా గుమ్మడవల్లి, కోడూరు నుండి చీటూరు, సిరిపురం నుండి లింగాల ఘనపూర్, కిష్టపురం నుండి నెలపోగుల రోడ్లను పూర్తి చేసుకున్న తర్వాత మిగిలిన రోడ్లను పూర్తి చేసుకుందాం. అన్ని రోడ్లను ఒక్కసారి చేయలేము కాబట్టి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేద్దామని వివరించారు. తర్వాత మాడల్ స్కూల్ పనులు పెండింగ్ లో ఉన్నాయి. వెంటనే మాడల్ స్కూల్ పనులను పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతీ 15రోజులకు ఒకసారి లింగాల ఘనపూర్ మండల కేంద్రానికి వస్తానన్నారు, గ్రామాల వారీగా సమయం కేటాయించి గ్రామ సమస్యలు తెలుసుకుంటాను. తెలుసుకున్న సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అంతకుముందు కస్తూరిబా గాంధీ పాఠశాలను తనిఖీ చేశారు

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి తోపాటు మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి లో కొవ్వొత్తులతో నివాళి
### మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలి

**జ్యోతి నగర్ జూన్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

లిసీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ ఆధ్వర్యంలో శనివారం రాత్రి మహిళలు ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. పెద్దపల్లిలో ఒక మానవ మృగం చేసిన అఘాయిత్యాన్ని వారు ఖండించారు. చిన్నారిపై అత్యాచారం చేసిన నిందితుని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకురాలు కంది సుజాత తదితరులు పాల్గొన్నారు.



# మెదక్‌లో హిందూ, ముస్లీమ్‌ల మధ్య ఘర్షణ

-ఒకరికి కత్తి పోటు...
-ఒక వర్గం పై రాళ్ళ దాడి..
-ఆసుపత్రి పై దాడి చేసిన మరో వర్గం
-పలువురికి గాయాలులి
-మెదక్ లో యుద్ధవాతావరణం
-రంగంలోకి దిగిన జిల్లా ఎస్పీ







**మెదక్ బ్యూరో, జూన్ 15( అక్షరం న్యూస్ ):**
మెదక్ పట్టణ కేంద్రంలో హిందూ ముస్లింల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. కట్టెలతో ఒకరి పై ఒకరు దాడికి పాల్పడ్డారు. ఒక వర్గం పై రాళ్లు వేయడంతో, మరో వర్గం వారు కర్రలతో ఆసుపత్రి పై దాడికి దిగారు. మెదక్ పట్టణ శివారులో లేగ దూడలు కోతకు తీసుకొచ్చారని బీ జే వై ఎం నాయకులు అడ్డుకున్నారు. పోలీసులు రంగంలోకి దిగి ఇది వర్గాలకు నచ్చజెప్పి గోవులను అదుపులోకి తీసుకున్నారు. పట్టణంలోని నర్సికేట్ సమీపంలో మరికొన్ని గోవులు ఉన్నట్టు తెలుసుకున్న బీజేవైఎం నాయకులు అక్కడికి వెలాగా ముస్లింలు దాడికి దిగారు. విషయం తెలుసుకున్న దాడికి గురైన వర్గీయులు స్థానిక పోలీస్ స్టేషన్కు చేరుకొని కర్రలతో వచ్చి ఆందోళనకు దిగారు. రాస్తారోకో చేయడంతో హైవే 765 డి ప్రధాన రహదారిపై ఇరువైపులా వాహనాలు స్తంభించిపోయాయి. పోలీసులు ఆందోళనకారులకు నచ్చజెప్పి నర్సింకేటి సమీపంలో ఉన్న గోవులను అదుపులోకి తీసుకోవడానికి ర్యాలీగా వెళుతున్న క్రమంలో ఒక వర్గం వ్యక్తిపై మరో వర్గం వ్యక్తి కత్తితో దానికి దిగడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆదరించిన మరో వర్గం అక్కడ ఉన్న మరో వర్గంపై కర్రలతో దాడికి దిగారు. అక్కడి నుండి ర్యాలీగా వెళ్తున్న క్రమంలో ఆసుపత్రి నుండి రాళ్లు పడినట్లు పేర్కొన్నారు. ఆసుపత్రి ముందు ఉన్న కారు అద్దాలను కలర్ తో పగలగొట్టారు. పరిస్థితి ఉచితంగా మాడంతో మెదక్ ఎస్పీ బాలస్వామి సంఘటన స్థలానికి వెళ్లి కర్రలతో ఆందోళనకాలను చిదరగొట్టారు. కత్తిపూడి గాలైనా యువకుడు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# నీట్ గ్రేస్ మార్కులు రద్దు చేయడం కాదు, పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి.


**ఎన్.టి.ఎ ను రద్దు చేయాలి, ప్రస్తుతం ఉన్న వారిని ఎన్.టి.ఎ. బాధ్యతల నుండి తప్పించాలి.**
**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్లకార్డ్స్ తో, నిరసన...యస్. భూపేందర్ ..జిల్లా ఉపాధ్యక్షులు**




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /జూన్ 15/ అక్షరం న్యూస్ :**
దేశంలో నీట్ పరీక్ష గందరగోళం పై కేంద్రం గ్రేస్ మార్కులును పోందిన వారి మార్కులు మాత్రమే రద్దు చేసి జూన్ 23న రీ -ఎగ్జామ్ నిర్వహించి, జూన్ 30న ఫలితాలు ఇస్తామని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలుపడం కాదని ,అసలు పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలని కోరారు . ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు భూపేందర్ మాట్లడుతూ నీట్ పరీక్ష లీకేజీపై కేంద్రం స్పందించకుండా, ఎవరైతే గ్రేస్ మార్కులు పోందారో వారి స్కోర్ కార్డులు రద్దు చేసి ,వారికి మళ్ళీ రీ -ఎగ్జామ్ నిర్వహించడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కదారి పట్టించడమే అని వారు అన్నారు. దీని వల్లన నీట్ ర్యాంకులు తారుమారు అయ్యి గందరగోళం ఎర్పడుతుందని తెలిపారు.నీట్ పరీక్షపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయకుండా ,ఎన్.టి.ఎ ఎకపక్షంగా వ్యవరిస్తుందని అన్నారు. పరీక్ష కంటే ముందు రోజు బీహార్ రాష్ట్రంలో పాట్నాలో 13మందిని పేపర్ లీకేజీ విషయంలో అరెస్టు చేశారని,హర్యానాలో కూడా ఒకే సీరియల్ నెంబర్ కల్గిన ఎనిమిది మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయని, రాజస్థాన్,గుజరాత్ రాష్ట్రలలో కూడా ఇలాంటి లీకేజీ అంశాలు ముందుకోచ్చాయని వాటిపై విచారణ జరపకుండా కేవలం గ్రేస్ మార్కులు మాత్రమే రద్దు చేసి రీ ఎగ్జామ్ పెట్టడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కన పెట్టి విస్మరించడం అవుతుంది అని తెలిపారు. కేంద్రం, బిజెపి పాలిత రాష్ట్రలలో మాత్రమే నీట్ ర్యాంకులు, పేపర్ లీకేజీ ఆరోపణలు ఉన్నాయని వాటిపై తక్షణమే విచారణ జరిపించాలని సుప్రీంకోర్టు నేతృత్వంలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రీ- ఎగ్జామ్ నిర్వహించి, ఎన్.టి.ఎ.ను రద్దు చేసి. విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రస్తుతం ఉన్న ఎన్.టి.ఎ.చైర్మన్, డైరెక్టర్లను తప్పించాలని వారిపై సిబిఐ విచారణ జరిపించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో రామ్ చరణ్, చందు వర్ధన్, పవన్ , దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి లేదా తల్లి మరణించిన పిల్లలకు ఉచిత విద్య అందిస్తామన్న అక్షయ స్కూల్ యాజమాన్యం


**-తల్లి లేదా తండ్రి ని కోల్పోయిన విద్యార్థులకి ఉచిత విద్య ను అందించటానికి ముందుకొచ్చిన ఆర్నకొండ అక్షయ స్కూల్ కరస్పాండెంట్ తమ్మడి కనక రాజు**




**చొప్పదండి /కరీంనగర్,జూన్ 15 (అక్షరం న్యూస్ )**
చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారు తండ్రి లేదా తల్లి ని కోల్పోయిన పిల్లలకు ఉచిత విద్య ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. రాగంపేట గ్రామం లో దీకొండ మహేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించాడు.ఈయనకు ఇద్దరు చిన్న పిల్లలు వీరి గురించి తెలుసుకున్న అక్షయ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం మానవతా దృక్పతం తో వెంటనే ఇద్దరు చిన్న పిల్లల కు ఉచిత విద్య ను అందివడానికి ముందుకు వచ్చారు. తండ్రి లేదా తల్లి కోల్పోయిన పిల్లలకు ఉచితంగా విద్య ను అందివడం మంచి నిర్ణయం అని ఈ పేద కుటుంబం ఎంతో ఆనందించారు. ఇది తండ్రి,తల్లిని కోల్పోయిన అనాథ పిల్లలకు అందరికి మేము ఉన్నామంటూ ఈ నిర్ణయం అందరికి కొనసాగుతుంది అని అక్షయ స్కూల్ యాజమాన్యం అన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన రాగంపేట గ్రామానికి చెందిన దీకొండ మహేందర్ ఇద్దరు పిల్లలకు ఉచిత విద్య అందించడానికి ముందుకొచ్చిన అక్షయ స్కూల్ యాజమాన్యం కి మహేందర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో అక్షయ స్కూల్ యాజమాన్యం కరస్పాండేట్ తమ్మడి కనకరాజు, ప్రిన్సిపల్ తమ్మడి శ్రీమతి, క్రి, శే,,దీకొండ మహేందర్ కుటుంబ సభ్యులు దీకొండ ప్రభాకర్, దీకొండ మారుతీ, దీకొండ రమేష్ తదితరులు హాజరయ్యారు.

# వైరా గ్రేట్ విజన్ క్లబ్ ను అభినందించిన డిస్టిక్ గవర్నర్ శివప్రసాద్..





**ఖమ్మం/ వైరా జూన్ 15 (అక్షరంన్యూస్)**
వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి అధ్వర్యంలో డిస్టిక్ గవర్నర్ శివప్రసాద్ ఆఫిసియల్ విజిట్ సందర్భంగా గ్రేట్ విజన్ క్లబ్ ని సందర్శించి ఇప్పటి వరకు చేసిన సేవ కార్యక్రమాలను పరిశీలించి, జిల్లా లోన అనేక మంచి కార్యక్రమాలు చేసారు అని అభినందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వైరా లయన్స్ కంటి హాస్పిటల్ నూతన వాహనమును ప్రారంబించారు. రోడ్డు పక్కన చీరు వ్యాపారులకు గొడుగులు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి హాస్పిటల్ స్థల దాత లయన్ కాపా గోపాలరావు, జిఎంటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు,
రీజనల్ చైర్ పర్సన్ లగడపాటి ప్రభాకరరావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి, గోపి పెనుగొండ ఉపేంద్ర, చింతోజు నాగేశ్వరావు, వెంకటేశ్వరావు, అబ్బూరి రమేష్, రాంగోపాల్, తదితరులు పాల్గొన్నారు.




# ఏజెన్సీ ప్రాంతాలలో రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం..

**మాజీ పార్లమెంటు సభ్యులు కేవీపీ రామచంద్ర**




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 15/ అక్షరం న్యూస్ :**
భద్రాచలం వంటి మారుమూల ఆదివాసి ఏజెన్సీ ప్రాంతంలో రోటరీ క్లబ్ చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఆదర్శప్రాయం అని మాజీ పార్లమెంటు సభ్యులు కెవిపి రామచంద్ర అన్నారు.శనివారం భద్రాచలం పట్టణంలో రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి యొక్క అవార్డ్స్ నైట్ కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావుతో కలిసి మాజీ పార్లమెంటు సభ్యులు కెవిపి రామచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెవిపి నీ భద్రాచల శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు శాలువాతో సత్కరిచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా కేవీపీ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు ఈ ప్రాంత ప్రజలకు రోటరీ క్లబ్ అండగా నిలుస్తుందని అన్నారు. ఇటువంటి మారుమూల వెనకబడ్డ ప్రాంతాలలో స్వచ్ఛంద సేవా సంస్థలు చేసే సేవలు అమూల్యమైనవని అభిప్రాయపడ్డారు. రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా బూసి రెడ్డి శంకర్ రెడ్డి అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమవరపు వెంకటరెడ్డి రోటరీ క్లబ్ సభ్యులు పోస్టల్ నాగేశ్వరరావు కె ఎం ఎల్ రమేష్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పేదలకు అండగా ఎమ్మెల్యే విజ్జన్న.



**ఓదెల/పెద్దపల్లి జూన్ 15(అక్షరం న్యూస్)**
ఓదెల మండల లోని ఇందుర్తి గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్ నేమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతుండగా సుధాకర్ రెడ్డి ఆరోగ్య కారణం తెలుసుకొని నిమ్స్ హాస్పిటల్ కి చేరుకొని ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వారు తొందరగా కోలుకునేలా వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు తన ఆరోగ్య ఖర్చుల నిమిత్తం స్వయంగా హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ కి శనివారం వెళ్లి 2 లక్షల 30 వేల రూపాయల ఎల్ఓసి చెక్కును సుధాకర్ రెడ్డి కుటుంబానికి అందజేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రతి పేదవాడికి అండగా ఉంటామని ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే స్పందించి వారిని ఆదుకుంటామని తప్పకుండా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి అన్ని విధాల సహాయ సహకారాలు నా వంతు అందిస్తానని అన్నారు శ్రీనివాస్ రెడ్డి తొందరగా కోల్గిన విధంగా చికిత్స అందించాలని డాక్టర్లను కోరారు

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ బదిలీ



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 15/ అక్షరం న్యూస్ : భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహిస్తున్న ప్రతీక్ జైన్ వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను వెలువరించింది. సుదీర్ఘకాలం పాటు ఆదివాసి ప్రాంతంలోని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహించిన ప్రతిక్ జైన్ ఆదివాసి మరియు కొండారెడ్డి ల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. ప్రధానంగా ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను కాపాడటం తో పాటు వారికి ఉపాధి కల్పన కె పెద్దపీట వేశారని చెప్పాలి. ఆదివాసి మహిళలను స్వయం శక్తితో ఎదగాలన్న లక్ష్యంతో గిరి బజార్లు ఏర్పాటు చేయడమే కాక సబ్బులు షాంపులు వంటి కాస్మోటిక్ తయారీలో ప్రత్యేక శిక్షణ ఇప్పించి ఆదివాసి మహిళలను గ్రూపులుగా ఏర్పాటు చేసి స్వయం ఉపాధిని కల్పించారు. మార్ముల ఏజెన్సీ గ్రామాలలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అధికారులతో ప్రత్యక్ష పర్యటన నిర్వహించి మౌలిక వసతులు కల్పించడంలో కృషి చేశారు. మానవజాతికి మూలాలైన ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ నేటి తరానికి కూడా తెలిసే విధంగా ఐఏఎస్ అధికారిగా ఉన్న ప్రతీక్ జైన్ ఆదివాసీలు వినియోగించే సొరకాయ బుర్రలో ప్రతిరోజు మంచినీటిని సేవిస్తూ తన నివాసంలోనే కాక తన క్యాంపు కార్యాలయము కూడా వినియోగిస్తూ ఆదర్శంగా నిలిచారు. గిరిజన ప్రాంతాలలో విద్యాభివృద్ధి కోసం ఆశ్రమ పాఠశాలల బలోపేతానికి అకస్మిక తనిఖీలు నిర్వహించి ఆశ్రమ పాఠశాలలను గాడిలో పెట్టడమే కాక ప్రైవేట్ విద్యా సంస్థలతో పోటీగా ఫలితాలను సాధించడంలో జైన్ కృషి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఐఐటి నీట్ ఎంసెట్ తదితర పోటీ పరీక్షలలో ప్రతిభ ఘనపరిచిన గిరిజన విద్యార్థులను తన చాంబర్ లో ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రోత్సహిస్తూ ఇతర విద్యార్థులకు ప్రేరణ కలిగే లాగా కృషి చేస్తూ ఫలితాలలో ఐటిడిఏ ఆశ్రమ పాఠశాలలను అగ్రస్థానంలో నిలిపారు. ఐఏఎస్ అధికారి అన్న గర్వం ఎక్కడా లేకుండా ఆదివాసి అభివృద్ధి కోసం ఆరు బయటనే వారి సమస్యలను విని పరిష్కరించి ఆదర్శ ఐఏఎస్ అధికారిగా ప్రశంసలు పొందిన ప్రతిక్ జైన్ వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళ్లడంతో వివిధ గిరిజన సంఘాలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ప్రముఖులు విద్యావేత్తలు పిఓ ప్రతిజ్ఞకి ఘనంగా వీడ్కోలు పలకడానికి సిద్ధమవుతున్నారు

## సింగవరం , ఎన్ లక్ష్మీపూర్ గ్రామాలకు ఐ టి డి ఏ పి ఓ చొరవతో త్రీఫేస్ కరెంటు సౌకర్యం

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /జూన్ 15 /అక్షరం న్యూస్ : గిరిజన గ్రామాలలో అధికారిక పర్యటనలో భాగంగా కొన్ని నెలల క్రితం దుమ్ముగూడెం మండలం సింగవరం మరియు ఎన్ లక్ష్మీపూర్ గ్రామాలలో పర్యటించిన సమయంలో గిరిజన రైతులు తమ గ్రామాలకు కరెంట్ లేక ఇబ్బంది పడుతున్నామని తన దృష్టికి తీసుకురాగా ఆ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. శనివారం నాడు దుమ్ముగూడెం మండలంలోని సింగవరం ఎన్ లక్ష్మీపురం గ్రామాలలో విద్యుత్ అధికారులు విద్యుత్ సౌకర్యం కల్పించిన పనులను ఆయన పర్యవేక్షించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రెండు గ్రామాల రైతులు కరెంటు సౌకర్యం లేక వాగు నీటి పైనే ఆధారపడి పంటలు పండించుకునేవారని బావులు ఉన్న కరెంటు సౌకర్యం లేక డీజిల్ తో మోటార్లు నడిపించుకునే వారని ఖర్చు ఎక్కువ ఆదాయం తక్కువ రావడం వలన రైతులు నష్టపోతున్నారని నా దృష్టికి రావడంతో వెంటనే కరెంటు వారిని పిలిపించి ఆ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి ప్రత్యేకమైన గ్రాఫ్ తయారు చేయించి ఎంపీడీసీఎల్ వారిని సంప్రదించి వారి ద్వారా సబ్సిడీని ఉపయోగించి ఆ రెండు గ్రామాలలోని 117 మంది రైతులకి విద్యుత్ సౌకర్యం కల్పించామని ఆయన అన్నారు. విద్యుత్ శాఖ వారి సబ్సిడీతో కలుపుకొని ఐటీడీఏ సహకారంతో 18 లక్షల రూపాయలతో ఆ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించి గిరిజన రైతుల బాధలను తీర్చడం జరిగిందని అన్నారు. ఆ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించ డానికి ఎంపీడీసీ ఎల్ అధికారులకు తగు సూచనలు ఇస్తూ గ్రౌండ్ లెవెల్ లో ఐటిడిఏ అగ్రికల్చర్ ఆఫీసర్ కి మానిటరింగ్ చేస్తూ త్రీఫేస్ లైన్ తో పాటు 25 కే.వి ట్రాన్స్ఫార్మర్లు 8 ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే 11 కెవి కరెంట్ లైన్ ఇవ్వడం జరిగిందని అన్నారు.కరెంటు రాగానే అశ్రద్ధ చేయకుండా సులభతరమైన పంటలు అనగా మొక్కజొన్న రాగులు, పల్లీలు సజ్జలు, జొన్నలు వంటివి పంటలు పండించి అధిక లాభాలు గడించాలని అలాగే మీ తోటి రైతులకు సహకారం అందించి వారిని కూడా వృద్ధిలోకి వచ్చేలా సహకరించాలని ఆయన రైతులకు సూచించారు. అనంతరం ఆ గ్రామంలోని రైతులు పి ఓ ని ఐటీడీఏ అధికారులకు ఎంపీడీసీఎల్ అధికారులకు చిరు సత్కారం చేసి ఆనందం వ్యక్తం చేశారు. కోరిన వెంటనే ఆ రెండు గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి అహర్నిశలు పాటుపడిన విద్యుత్ అధికారులకు ఐటిడిఏ యూనిటీ అధికారులకు గ్రామ రైతుల సమక్షంలో పి ఓ అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏడి అగ్రికల్చర్ భాస్కరన్ ఏపీవో పవర్ మునీర్ పాషా కరెంట్ డి ఈ జీవన్ కుమార్ ఏడి వేణు మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆసరా..



హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 15(అక్షరం న్యూస్):
పెద్ది వసంత మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ భీమదేవరపల్లి మండలంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.భీమదేవరపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన పోలు సాంబరాజు కుటుంబానికి శనివారం 50 కిలోల బియ్యాన్ని అందించి ఆసరాగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి సదానందం, మాచర్ల సదానందం, డబ్బా శంకర్, పచ్చునూరి కర్ణాకర్, మాచర్ల కుమారస్వామి, పోలు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపణలు చేసిన వై.ఎల్.అమర్నాథ్‌పై సైబరాబాద్ పోలీస్ కమీషనర్‌కు ఫిర్యాదు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 15/ అక్షరం న్యూస్ : చిత్రపురి సోసైటీ, కమిటీ మీద తప్పుడు ఆరోపణలు చేసిన వై.ఎల్.అమరనాథ్‌బాబుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సైబరాబాద్ పోలీస్ కమీషనర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్‌కుమార్, కోశాధికారి టి.లలిత, కొంగర రామకృష్ణప్రసాద్, ఆళహరి వి.వి.ప్రసాద్, దీప్తి వాజపేయి, నిమ్మగడ్డ అనితలు పేర్కొన్నారు. వైఎల్ అమరన్నాథ్‌బాబు చిత్రపురి ట్విన్ టవర్స్ కాంట్రాక్టు ఇప్పిస్తామని చెప్పి నమ్మించి 3.20 కోట్ల రూపాయలు చిత్రపురి సోసైటీ అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడన్నారు. తరువాత ఈ విషయాన్ని అమర్నాథ్‌బాబు పట్టించుకోకపోవడంతో శ్రీరంగ ఇన్‌ఫ్రా స్ట్రక్చకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి కె.వెంకటరావును కలిసి పోలీస్ కమీషనర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. చిత్రపురి కమిటికి మాకు ఎటువంటి విభేదాలు లేవని మాకు సంబంధించిన ఎమౌంట్‌ను రిటర్న్ చేయడానికి ఒప్పుకోని కొంత అమౌంట్‌ను కూడా రిటర్న్ చేయడం జరిగిందని వివరించారు.

## బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మహోన్నత నేత భట్టి విక్రమార్క

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకల్లో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్: కొత్వాల**



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జూన్.15/ అక్షరం న్యూస్‌బీ తెలంగాణా రాష్ట్రంలో పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మహోన్నత నేత భట్టి విక్రమార్క అని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్వాల కేక్ కట్ చేసి డిప్యూటీ విక్రమార్క కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ భట్టి తనకున్న అపార అనుభవంతో తెలంగాణా ప్రభుత్వంలో అనేక పథకాలకు రూపకల్పన చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ జడ్పిటిసి బరపటి వాసుదేవరావు, మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కర్ రావు, దొప్పలపూడి సురేష్, కనగాల నారాయణ, వై. వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, కిలారు నాగమల్లేశ్వరరావు, పులి సత్యనారాయణ, కందుకూరి రాము, వాసుమల్ల సుందర్ రావు, శనగా రామ చందర్ రావు, పాబోలు నాగేశ్వరరావు, ఎస్.కె. చాంద్ పాషా, సూర్య కిరణ్, వజ్జల రాము, పైడిపల్లి మహేష్, శిరసాని రమణ, మాలోత్ కోటి నాయక్, ఉండేటి శాంతి వర్ధన్, సందు ప్రభాకర్, కొత్తపల్లి రవి, మస్నా శ్రీనివాసరావు, సోమేష్ గౌడ్, బొల్లెపోగు రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు

కరీంనగర్ /చిగురుమామిడి/జూన్ 15(అక్షరంన్యూస్): చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ముగ్గురు వ్యక్తుల పైన దాడి చేసి గాయపరిచిన వారిపై కేసు నమోదు చేసినట్లు చిగురుమామిడి ఎస్ఐ బండి రాజేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఉదయం జీల పరశురాములు,జీల రవి,జీల అనిల్ ల పైన ఇదే గ్రామానికి చెందిన జీల సమ్మయ్య, అలాగే ఆయన భార్య, కొడుకులు జీల రవి, జీల అనిల్ కలిసి గొడ్డలితో అకారణంగా తన కొడుకుల పైన దాడి చేశారని జీల రాజేశం చిగురుమామిడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ దాడిలో పరశురాములు, రవి, అనిల్ గాయపడడంతో దాడి చేసిన వారి పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో అంబేద్కర్ నగర్ వాసి నవీన్ మృతి

మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలి : ఎస్ కే.సాబీర్ పాషా

భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ జూన్.15 /అక్షరం న్యూస్ : చుంచుపల్లి మండలం, పెనగడప అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన ఇనుముల నవీన్ (35) శుక్రవారం రాత్రి చుంచుపల్లి బైపాస్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లులు వున్నారు. ప్రవేటు ట్రావెల్ బస్సు ఢీకొన్న ఘటనలో నవీన్ మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ నవీన్ కుటుంబానికి న్యాయం చేయాలని, యజమానికి కోల్పోయిన కుటుంబ సభ్యులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, కౌన్సిలర్లు యూసుఫ్, సత్యనారాయణచారి తదితరులు ఉన్నారు.

## జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు...



ఖమ్మం/ తల్లాడ జూన్ 15 (అక్షరంన్యూస్)
సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి, మోతుకూరు శ్రీనివాసరావు, వారాల అజయ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,విద్యుత్ మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా, తల్లాడ మండలం, తెలగవరం, గ్రామంలో గవర్నమెంట్ పాఠశాల నందు కేక్ కటింగ్ చేసి పిల్లలందరికీ మిఠాయిలు పంచి పెట్టారు, పిల్లలందరికీ, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, భట్టి విక్రమార్క, పుట్టినరోజు సందర్భంగా అందించారు. ఈ కార్యక్రమంలో, స్కూల్ హెడ్మాస్టర్, టీచర్,మరియు.. తెలగవరం, గ్రామ కాంగ్రెస్ నాయకులు, నరసింహారావు, అనంతయ్య, కాళోజి, సత్యం, బద్రు, బుజ్జి బాబు, మస్తాన్, ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తలు, నాయకులు, నున్నా యువసేన, తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు..



ఖమ్మం/ తల్లాడ జూన్ 15 (అక్షరంన్యూస్)
తల్లాడ పట్టణం నందు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్, మూకర ప్రసాద్, కాంతారావు, ముత్తారెడ్డి, మహేష్, వెంకటేశ్వర్లు , తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పై ఉన్న అక్కస్ తో నిధులు దుర్వినియోగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- **పాఠ్యపుస్తకాలలో కెసిఆర్ పేరును కొనసాగించాలి**
- **విద్యాశాఖ మంత్రిని నియమించాలి**
- **కాంగ్రెస్ పై విరుచుకుపడ్డ బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర రవి గౌడ్**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూన్ 15 (అక్షరం న్యూస్) తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు తెలంగాణ ప్రదాత పది సంవత్సరాలు అభివృద్ధి కొరకు నిరంతరం పాటు పడిన వ్యక్తి మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ పైన వున్న అక్కసుతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం లో నిధులు దుర్వినియోగం చేస్తున్నదని బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ విమర్శించారు. తెలుగు పాఠ్య పుస్తకాల్లో కేసీఆర్ పేరు వుండటం పై ప్రభుత్వం అభ్యంతరాలు చెప్పటం పైన ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్న కూడా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖ పైన కనీసం సమీక్ష నిర్వహించలేక పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠ్య పుస్తకాల ముద్రణ సమయం లోనే ముందుగా ఎందుకు సమీక్ష జరుపలేదని ప్రశ్నించారు. పక్క రాష్ట్ర అయిన తమిళనాడు లో మాజీ సిఎం జయలలిత పోటోలు వున్న స్కూల్ బ్యాగులను విద్యార్థులకు అందచేయాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని తెలుగు రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలు చంద్రబాబు నాయుడు అమలు అయ్యేలా చూస్తున్నాడని అన్నారు. కాని తెలంగాణ రాష్ట్రం లో అందుకు విరుద్ధంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండి పడ్డారు. ప్రభుత్వ పాఠ్య పుస్తకాల లో ఇపుడు వున్న ముఖ్యమంత్రి పేరు లేదని దురుద్దేశం తో కోట్లాది రూపాయలు భారం పడేలా చూస్తున్నారుని ఆరోపించారు. ఇప్పటి కైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయద్దని పుస్తకాల్లో కేసీఆర్ పేరు వుంటే ఏమవుతుందని ప్రశ్నించారు. వాటన్నిటినీ వదిలి ప్రజాపాలన మీద దృష్టి పెట్టి మీరు ఇచ్చిన హామీలు అమలు అయ్యేలా వ్యవహరించాలని రాష్ట్రం లో వున్న విద్యార్థులు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వెంటనే విద్య శాఖ మంత్రి నీ ఏర్పాటు చేయాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నాయకులు ఒగ్గు అరవింద్, రుద్రవీని సుదీప్, కొడం వెంకటేష, భాను, తిరుపతి, వంశి,సందీప్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, గెలుపుకు అహర్నిశలు కృషి చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క :నాగ సీతారాములు**



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /జూన్.15 /అక్షరం న్యూస్‌బీ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగాసీతారాములు మాట్లాడుతూ గతంలో సీఎల్పీ నేతగా... అధికార టీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను అసెంబ్లీలో మరియి పాదయాత్రల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో గ్రామ గ్రామాన ఎండగట్టి , పేదలకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, గెలుపుకు అహర్నిశలు కృషి చేసి, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటానికి కీలక పాత్ర పోషించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క జన్మదినం సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ జన్మదిన వేడుక కార్యక్రమంలో సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి.రాజశేఖర్, ఎంపీటీసీ కసనబోయిన.భద్రం, సొసైటీ చైర్మన్ మండే.హనుమంత రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగం.పిచ్చి రెడ్డి,బాగం.మోహన్ రావు,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగార్జున,సొసైటీ డైరెక్టర్ చందర్,సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం.రామ లక్ష్మణ్, సేవాదళ్ మండల అధ్యక్షులు పూరేటి.నరేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్కే.అబీద్, కాంగ్రెస్ నాయకులు బత్తుల.రమేష్, చిమట.నాగేశ్వరావు, బోడ.రవి, పార్ధసారథి,కోటి,తేజావత్ శ్రీను, రాజేష్, ప్రహ్లాద్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


## దేశంలో వామపక్షాలు బలపడాలి

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**



హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 15(అక్షరం న్యూస్):
దేశంలో వామపక్షాలు బలంగా ఉంటేనే ప్రజలకు బలం అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తకొండలో శనివారం మీడియాతో మాట్లాడారు. గత పార్లమెంట్ ఎన్నికలు జరిగిన తీరును వివరించారు.పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ పాలనకు ప్రజలు ఒకరకంగా చెక్ పెట్టారని,గత ప్రభుత్వంలో ఎన్ డి ఏ అంటే బిజెపి ఒకటేనని, కానీ నేడు ఎన్ డి ఏ అంటే చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్ మాత్రమే అని ఎద్దేవా చేశారు. 543 పార్లమెంట్ స్థానాలలో 251 మంది ఎంపీలపై,మోడీ మంత్రివర్గంలో 18 మంది మంత్రులపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హితవు పలికారు. ఎన్నికల విధానంపై చర్చ జరగాలని,పరిపాలనలో ఉన్నవారే లబ్ధిదారులుగా ఉండకూడదన్నారు.నిర్ణయాలు తీసుకునేది వారే అయినప్పుడు వారికి సంబంధించిన కార్పొరేట్ కంపెనీలకు, బడా నిర్మాణ సంస్థలకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటున్నారే తప్ప, ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టడం లేదన్నారు.ఇలాంటి పాలకుల వల్ల పేదల అభివృద్ధి, సంక్షేమం సాధ్యం కాదన్నారు. గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 నుండి 500 తగ్గించి సబ్సిడీలు ఇవ్వడం వల్ల ప్రయోజనం ఉండదని ధరలు తగ్గింపు పై దృష్టి పెట్టాలన్నారు.పేదలకు ఉపాధి అవకాశాలు కల్పించి కార్మికులకు సరైన వేతనాలు అందించాలన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి,కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు.
వామపక్షాలు బలంగా ఉంటేనే ప్రజల ధైర్యంగా ఉంటారని, గత యూపీఏ ప్రభుత్వంలో వామపక్షాలు బలంగా ఉండడం వల్లే సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ చట్టం మొదలైనవి వచ్చాయని, రాష్ట్రంలో బిజెపికి 8 సీట్లు రావడం అంటే కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ముందుండి పరిపాలన చేయాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నట్లు ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## ముసలమడుగు గ్రామంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు..



ఖమ్మం/ వైరా జూన్ 15 (అక్షరంన్యూస్)
వైరా మండల పరిధిలోని ముసలమడుగు యుపిఎస్ స్కూల్ నందు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి. అనంతరం. స్కూల్ పిల్లలకు బుక్స్ పెన్నులు పండ్లు ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతనిప్పు.కరుణాకర్ గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తెనపల్లి నరసింహారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు నరనేని బుజ్జి, తడకమాల నాగేశ్వరరావు, జూపూడి కృష్ణ కేతవరపు వెంకటేశ్వర్లు, గుడిమెట్ల సుబ్బిరెడ్డి కొరివి కాటమరాజు దుంపటి నాగేశ్వరరావు, ఎక్కిరాల సుశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రంగు రాళ్ళతో వ్యాధులని నయం చేస్తామనే మోసగాళ్ళని తిప్పిపంపిన ఎంపీటీసీ

**రాగంపేట ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



చొప్పదండి /కరీంనగర్, జూన్ 15 (అక్షరం న్యూస్ )

రంగు రాళ్ళు, ఉంగరాలతో వ్యాధులు నయం చేస్తామంటూ చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో తిరుగుతున్న గోపాల్ రావు పేట గ్రామానికి చెందిన మోసగాళ్లను స్థానిక ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి అడ్డుకుని ఇంకోసారి గ్రామంలోకి రావద్దంటూ హెచ్చరించారు. అమాయక ప్రజల బలహీనతలు ఆసరాగా చేసుకుని ప్రేయర్లు, ప్రార్థనలు, ఉంగరాలు రంగురాళ్ల పేరుతో వచ్చే మోసగాళ్ళ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఇలాంటి వారు కనబడితే పోలీసు లకు తెలియ చేయాలని ఆయన కోరారు.రామడుగు మండలంలోని ఒక గ్రామానికి చెందిన వారు ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారని కరీంనగర్ కమిషనర్ వీరికి కౌన్సిలింగ్ ఇచ్చి కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు.

# రాజులకుంట నాగన్నకుంట కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్ 15/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రం లో కబ్జాకు గురైన రాజుల కుంట,నాగన్న కుంటలను రెవెన్యూ,నీటి పారుదల శాఖ అధికారులతో జాయింట్ సర్వే నిర్వహించి కబ్జాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీ సుకొని కుంటలను కాపాడి ఆయా కట్ట రై తులకు న్యాయం చేయాలని, ఆర్డీవో మన్నె ప్రభాకర్ కు రైతులు శనివారం వినతి పత్రా న్ని అందించారు.అనంతరం,నాగన్న కుంట, రాజుల కుంటలకు సంబంధించిన ప్రతుల ను ఎల్లారెడ్డి తహశీల్దార్ మహేందర్ కుమా ర్ ఇరిగేషన్ శాఖ పోలీసు శాఖ అధికారుల కుఅందించారు.ఈ కార్యక్రమంలో రైతులు, విద్య రవికుమార్, పుజరి రాములు, ఉరటి బాబు, సల్ల రాములు, సల్ల రామ్ చెందర్, ఆకుల శ్రీనివాస్, కుర్మా సాయిలు, కటికే గాంధీ, వెంకటేశం, పూజారి శ్రీను తదితరు లు పాల్గొన్నారు

# కేంద్ర హెూం శాఖ కార్యాలయంను సందర్శించిన బీజేపీ అధ్యక్షులు....

**ప్రజలకు రుణపడి ఉండాలని సూచించిన బండి సంజయ్**



కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 15 (అక్షరం న్యూస్)

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన బీజేపీ పార్టీ అధ్యక్షులు శనివారం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యాలయంను సందర్శించారు.ఈ సందర్బంగా బండి సంజయ్ కు పూల బొకే ఇచ్చి,శాలువాతో సన్మానం చేసారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా గెలిచిన తర్వాత అత్యున్నత భాద్యతాయుతమైన శాఖ ను కేటాయించడం పై కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఓటర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మండల అధ్యక్షులు సంజయ్ తో పేర్కొన్నారు.ఇలాంటి గౌరవాన్ని కల్పించిన పార్టీ జాతీయ నాయకత్వానికి, ప్రధాని మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా,తదితర ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.సంజయ్ ను కలిసిన వారిలో సైదాపూర్, తిమ్మాపూర్, జమ్మికుంట, ఇల్లందకుంట,హుజురాబాద్ పట్టణం,మానకొండూర్,చిగురుమామిడి, కమలాపూర్ మండలాల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి,సుగుర్తి జగదీశ్వరాచారి,జీడీ మల్లేష్, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,గంగిశెట్టి రాజు,రాపాక ప్రవీణ్,పైడిపల్లి శ్రీనివాస్,కట్కూరి అశోక్ రెడ్డి లతో పాటుగా ఎగ్గెటి హరీష్,కోట శ్రవణ్ రెడ్డి, మల్లారెడ్డి, అక్కతి వాసు ఉన్నారు.

# ఆత్మహత్యకు యత్నించిన బాధితుడిని రక్షించిన ఖమ్మం త్రీ టౌన్ పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్.

ఖమ్మం /తల్లాడ జూన్ 15 (అక్షరంన్యూస్)



కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రాంతానికి చెందిన సముద్రాల అనిల్ భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం చెంది ఖమ్మంలో రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్యకు యత్నించాడు. ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. భార్య భర్తల మధ్య గత కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నాయని, దింతో భార్య తల్లిగారి ఇంటికి వెళ్లి కాపురానికి రావడం లేదని, అనిల్ తీవ్ర మనస్థాపం చెంది ఆత్మహత్య కు ప్రయత్నించారని తెలిపారు. ఖమ్మంలో ఆత్మహత్య చేసుకునే ముందు వీడియో రికార్డు చేసి జమ్మికుంటలో వున్న తన తండ్రికి పంపించాడని తెలిపారు. తండ్రి వెంటనే స్పందించి స్థానిక జమ్మికుంట పోలీసులకు సంప్రదించారని పెర్కొన్నారు..లోకేషన్ ట్రాక్ చేసిన జమ్మికుంట పోలీసులు ఖమ్మం త్రీ టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారని, సమాచారం అందుకున్న ఖమ్మం త్రీ టౌన్ పోలీసులు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సహకారంతో హుటాహుటిన ఘటన ప్రాంతానికి వెళ్లి బాధితుడి రక్షించినట్లు తెలిపారు. వెంటనే స్పందించి ఘటన ప్రాంతానికి చేరుకోవడం ద్వారానే బాధితుడిని కాపాడటం సాధ్యమైందని ఇన్స్పెక్టర్ అన్నారు.

# మార్క్సిజంతోనే పురోగమనం..

**సంస్థాగత నిర్మాణమే లక్ష్యంగా కార్యాచరణ..**

**శిక్షణా తరగతుల్లో కూనంనేని**

**ప్రజా సంఘాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి బాగం**




ఖమ్మం/ తల్లాడ జూన్ 15 (అక్షరంన్యూస్)

ఖమ్మం: మార్క్సిజంతోనే దేశం పురోగమిస్తుంది తప్ప మరో ప్రత్యామ్నాయ మార్గం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు –తెలిపారు. కమ్యూనిజం అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. శిక్షణా తరగతుల్లో భాగంగా రెండవ రోజున ప్రస్తుత రాజకీయ పరిస్థితులు సిపిఐ అనే అంశాన్ని కూనంనేని బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో పలు అంశాలు రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయని ప్రజల నిస్పష్ట అభిప్రాయం ఎన్నికల సందర్భంగా బహిర్గతం కావడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి ఎన్నికల సందర్భంలోను ఏదో ఒక అంశం రాజకీయాలను ప్రభావితం చేసి గెలుపోటములను నిర్దేశిస్తుందన్నారు. ఒకసారి సానుభూతి ఓట్లు, మరోసారి మతపరమైన ఓట్లు కొన్ని పార్టీలను అధికారంలోకి –తీసుకువస్తున్నాయన్నారు. పాలన పద్ధతులు పేద, అట్టడుగు వర్గాల సంక్షేమం, ఆర్థిక విధానాలు, అభివృద్ధి ఎన్నికల్లో దురదృష్టవశాత్తు ఎజెండా అంశాలుగా రావడం లేదన్నారు. సిద్ధాంతం లేకుండా కొన్ని బూర్జువా పార్టీలు పని చేస్తున్నాయని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు సిద్ధాంతం మాత్రమే ప్రజల అవసరాలను గుర్తిస్తుందన్నారు. దేశంలో ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయని ఇది తీవ్ర అశాంతికి దారి తీయడంతో పాటు ఆందోళన కలిగిస్తుందని కూనంనేని తెలిపారు. కమ్యూనిజం మాత్రమే ఈ దేశానికి ప్రత్యామ్నాయమని పార్టీని మరింత మరింత విస్తరించాల్సి ఉందని ఆయన తెలిపారు, కమ్యూనిస్టుల అవసరం పెరుగుతున్న –నేపథ్యంలో అందుకు అనుగుణంగా కార్యాచరణ చేపట్టాలన్నారు. యువతను పార్టీ వైపు ఆకర్షించాలంటే సంస్థాగత నిర్మాణం ప్రధానమైందని ఒకపక్క "ఆందోళనలు, మరో పక్క సైద్ధాంతిక శిక్షణ, సైద్ధాంతిక ప్రచారం పార్టీని బలోపేతం చేయనున్నాయని ఆయన తెలిపారు. సువిశాల భారతదేశంలో కుల, మత, ఆర్థిక పరిస్థితులకు అతీతంగా ప్రజలందరినీ ఏక దృష్టితో చూడగలిగిన సిద్ధాంతం కమ్యూనిజం మాత్రమే అన్నారు. పార్టీ బలానికి అనుగుణంగా పోరాట కార్యక్రమం రూపొందించబడాలని ఆయన సూచించారు.

**ప్రజా సంఘాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి : బాగం :**

కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంఘాలను బలోపేతం చేయడం ద్వారా మాత్రమే కమ్యూనిస్టు పార్టీ విస్తరణ సాధ్యమవుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ తరహాలోనే ప్రజా సంఘాలు దైనందిన కార్యాచరణ రూపొందించుకుని అందుకు అనుగుణంగా పని చేయాలన్నారు. పార్టీ నిర్మాణం పై కేంద్రీకరించి కార్యక్రమాల రూపకల్పన జరిపి అమలు చేయాలని అప్పుడే పార్టీ విస్తరణ సాధ్యమవుతుందన్నారు. రెండవ ఆరోజు సిపిఐ శిక్షణా తరగతుల్లో భాగంగా శనివారం పార్టీ నిర్మాణం నూతన సవాళ్లు అనే అంశాన్ని ఆయన బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూర్జువా పార్టీల విధానాలు అధికారం లక్ష్యంగా పనిచేస్తున్నాయని అధికారం కోసం ప్రజలను వంచిస్తున్నారని ఆయన తెలిపారు. అచరణ సాధ్యం కాని హామీలతో అధికారంలోకి రావడం, ఇచ్చిన హామీలను మరచిపోవడం జరుగుతుందన్నారు. కమ్యూనిస్టు పార్టీలకు ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో మరి కొంత కాలం బూర్జువా పార్టీలతో పొత్తు తప్పక పోవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. అతి త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని గ్రామ పంచాయితీలు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, మున్సిపాలిటీలు, సొసైటీలకు ఎన్నికలు జరగనున్నాయన్నారు. ప్రతి ఎన్నికలోను బలానికి అనుగుణంగా విజయం సాధించే దిశగా ఆలోచన చేయాలని హేమంతరావు కోరారు. ఈ శిక్షణా తరగతుల్లో పార్టీ కార్యక్రమాలపై సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రసంగించగా శిక్షణా తరగతులకు జమ్ముల జితేందర్రెడ్డి ప్రిన్సిపాల్గా, శింగు నర్సింహారావు వైస్ ప్రిన్సిపాల్గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాటిచెట్టు పైనుంచి జారీపడి గీత కార్మికునికి గాయాలు



కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 15 (అక్షరం న్యూస్)

తాటి చెట్టుపై నుంచి జారిపడి ఓ గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన గాజుల పర్శరాములు గౌడ్ వృత్తి రీత్యా తాటి చెట్టు ఎక్కాడు.ప్రమాదవశాత్తు నడుముకున్న మోకు జారడంతో దీంతో ఆయన ఎడమ కాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి.గ్రామస్తుల సహకారంతో కుటుంబ సభ్యులు హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు.ప్రభుత్వం వెంటనే అతనికి ఆర్థిక సాయం అందించాలని గౌడ సంఘం నాయకులు కోరారు.

# పణితి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి..**



ఖమ్మం/వైరా జూన్ 15 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ 7వా వార్డ్ లో పణితి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం , మధిర శసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క నివాసం లో భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వైరా మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి , పాలేటి నర్సీరావు , చెరుకూరి గోపాల్ రావు , చెరుకూరి శ్రీను , మొల దుర్గ ప్రసాద్ ,

శేఖర్ రెడ్డి , యలమండల అశోక్, మణిదీప్, ప్రశాంత్, యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పమ్మి అశోక్ , భోళ గంగారావు, నాగరాజు (ఫ్లెక్స్ ),మల్లు రాజేష్, నరవనేని గోపాల్ రావు, వాడపల్లి రామారావు, ధర్నా శేఖర్, బండారు తిరుపతి రావు, సైదా, మాధవరావు, పణితి శ్రీను (చేపలు),వీర బాబు,మున్నా (డీజే ),ఖమ్మం మీరా, దొడ్డ షౌరి, అబ్బాస్, చిన్న బిట్టు, భాను మరియు తదితురులు పాలుగొని విజయవంతం చేశారు.

# ప్రైవేటు పాఠశాల బస్సుల తనిఖీ




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్ 15/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ని ప్రైవేట్ పాఠశాలలైనబ్రిలియంట్ హై స్కూల్,కృష్ణవేణి హైస్కూల్, జీవధాన్ హై స్కూల్, రేణుక హై స్కూల్, బస్సులను శ నివారం ఉదయం అసిస్టెంట్ మోటార్ వెహి కల్ ఇన్స్పెక్టర్ బిక్షపతి క్షుణ్ణంగా పరిశీలిం చారు వాహనాలకు సంబంధించిన ఫిట్నెస్, పర్మిట్, టాక్స్ అలాగే వాహనాలను నడిపే డ్రైవర్ల వద్ద లైసెన్స్ ను పరిశీలించారు అ నంతరం ఆయన మాట్లాడుతూ టాక్స్ పర్మి ట్,ఫిట్నెస్ లేని బస్సులను నడిపించే స్కూల్ యాజమాన్యాలపై చట్టపరమైనచర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి వాహనాల ను జప్తు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చ రించారు

# టెస్కాబ్ చైర్మన్ ను కలిసిన కుర్నవల్లి సొసైటీ చైర్మన్ ప్రదీప్ రెడ్డి




ఖమ్మం/ తల్లాడ జూన్ 15 (అక్షరంన్యూస్)

నూతనంగా ఎన్నికైన టెస్కాప్ చైర్మన్ మార్నేని రవీంద్రావును శనివారం కుర్నవల్లి సొసైటీ చైర్మన్ ఆయిలూరి ప్రదీప్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా పూలదండలు, శాలువా తో సన్మానించారు, సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు, అనంతరం సొసైటీ అభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు.

# వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రేసులో బోళ్ళ గంగారావు..

**విధేయతకు మారుపేరుగా నిలిచిన నేతగా గుర్తింపు..**



ఖమ్మం/ వైరా జూన్ 15 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలో నాలుగో వార్డ్ కు చెందిన బోళ్ల గంగారావు వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ రేస్ లో ముందున్నారు. వైరాలోని ద్వారకా నగర్ కు చెందిన గంగారావు పేరు చైర్మన్ రేసులో ఉన్నట్లు ప్రముఖంగా వినిపిస్తుంది. ఆది నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తోనే ప్రయాణిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పు వాళ్ల దుర్గాప్రసాద్ అనుచరుడుగా ఉన్నారు. గంగారావు గతంలో గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ గా కూడా విధులు నిర్వహించారు. విధేయతకు మారుపేరుగా ఉండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులతో కలిసి పలు సమస్యలపై పోరాడుతూ పార్టీ అభివృద్ధికి దైవంగా పనిచేశారు. వైరా మార్కెట్ కమిటీ బీసీలకు కేటాయించడంతో పదవికి అన్ని వేదాలుగా అర్హతలు ఉన్నాయి. ఏది ఏమైనా త్వరలో వైరా వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ స్థానిక శాసనసభ్యులు రాందాస్ నాయక్ ఎవరికి కేటాయిస్తారో వేసి చూడాల్సి ఉంది.

## ఓయూలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘనంగా జన్మదిన వేడుకలు...



ఖమ్మం/ తల్లాడ జూన్ 15 (అక్షరంన్యూస్)

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ముందు విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు, టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి...

ఈ కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు పాల్గొని బాణసంచా కాల్చి, ర్యాలీ నిర్వహించి, కేక్ కట్ చేసి భట్టి విక్రమార్క కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లోకేష్ యాదవ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి భట్టి విక్రమార్క 1365 కిలోమీటర్లు పాదయాత్ర చేసి కీలక భూమిక పోషించారు అన్నారు. ఈ పాదయాత్రలో లోకేష్ యాదవ్ మొత్తం నడవడం సంతోషంగా ఉంది అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలతో పాటుగా ఇచ్చిన హామీలు మొత్తం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో తప్పక నెరవేరుస్తారని...బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని...విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యోగుల, రైతుల సమస్యలు తప్పక పరిష్కారం అవుతాయని...ఓయూ తో పాటు తెలంగాణ వ్యాప్తంగా యువత మొత్తం కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటుందని తెలియజేశారు.

## జూలై 6న మెగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం...

**ప్రకాష్ ప్రాజెక్ట్ -బివికె ఆధ్వర్యంలో**

**గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ వారిచే...**

**విలేకరుల సమావేశంలో బత్తినేని స్వాతి, వై.శ్రీనివాసరావు**



ఖమ్మం /తల్లాడ జూన్ 15 8అక్షరంన్యూస్)

నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో

భాగంగా జూన్ 6న ఖమ్మం మంచికంటి

హల్ లో మెగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని ప్రకాష్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ అధినేత బత్తినేని స్వాతి, బివికె ఛైర్మన్ వై శ్రీనివాసరావు కోరారు. శనివారం మంచికంటి

హల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆధునిక ఆహార ప్రపంచంలో క్యాన్సర్ వ్యాధి విస్తృతంగా వ్యాప్తి చెందుతుంది అని, ముఖ్యంగా మహిళల్లో క్యాన్సర్ వచ్చే సంఖ్య గణనీయంగా పెరిగింది అని ఈ నేపథ్యంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ వారిచే ప్రకాష్ ప్రాజెక్ట్స్ వారి సౌజన్యంతో ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహణకు పూనుకున్నామని తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీ వైద్య పరికరాలతో హైదరాబాద్ నుంచి భారీ వాహనం (బస్సు) వస్తుంది అని, ఆధునిక ల్యాబ్ మిషన్ టెస్ట్ లు ద్వారా శరీరంలో దాక్కుని వున్న కేన్సర్ యొక్క పరిస్థితిని గుర్తిస్తారు అని తెలిపారు. 40 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ ఈ శిబిరంలో పాల్గొని బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ టెస్ట్ లు చేయించికోవాలి అని కోరారు. ముఖ్యంగా ఆర్థికంగా ఇబ్బందులు వుండి హైదరాబాద్ వెళ్ళలేని మహిళలు ఈ శిబిరంలో పాల్గొని టెస్ట్ లు చేయించికోవాలి అని కోరారు. జూలై 6 శనివారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలు వరుకు ఈ ఉచిత వైద్య శిబిరం అందుబాటులో వుంటుంది అని తెలిపారు. 6న జరిగే మెగా మెడికల్ క్యాంపులో ప్రకాష్ ప్రాజెక్ట్స్ అధినేత బత్తినేని ప్రకాష్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ప్రముఖ డాక్టర్లు యలమంచిలి రవీంద్రనాథ్, సి భారవి, కొల్లి అనుదీప్, షేక్ రెహానా బేగం, యార్లగడ్డ రజిత, రావిళ్ళ రంజిత్, జెట్ల రంగారావు, పిల్లలమర్రి సుబ్బారావు , గుడిపూడి రాజేష్ తదితర ప్రముఖ డాక్టర్లు పాల్గొంటారు

అని తెలిపారు.మరింత సమాచారం కోసం 9866232511, 95736 91669, 99089 06720 నెంబర్ లను సంప్రదించాలి అని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, భీమవరపు పుల్లారావు, బోడపట్ల సుదర్శన్, వాసిరెడ్డి వీరభద్రం, నర్రా రమేష్, ఎస్ కె అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ ఎన్నికల్లో ప్రచారం ఉధృతం



జ్యోతి నగర్ జూన్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కేశో రాం సిమెంట్ ఫ్యాక్టరీ కాంట్రాక్టు కార్మిక సంఘం గుర్తింపు యూనియన్ ఎన్నికల ప్రచారం ఉధృతంగా సాగుతోంది. కౌశిక హరి బయ్యపు మనోహర్ రెడ్డి దేవి లక్ష్మీనరసయ్య మూడు ప్యానల్స్ తమ జనరల్ సెక్రెటరీ అభ్యర్థిని గెలిపించాలని కార్మికులను కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈనెల 18న జరగనున్న ఎన్నికల్లో ప్రచారంలో కాంట్రాక్ట్ కార్మికులను కలుస్తూ అశోక ధర్మచక్రం కు ప్రధాన కార్యదర్శి అభ్యర్థి సదయ్య అలియాస్ గద్దర్ ఓటు దేవి లక్ష్మీ నరసయ్య రోజు ప్రచారం నిర్వహిస్తున్నారు.. కట్కూరి శ్రీనివాస్ రెడ్డి కోమల శ్రీనివాస్. సయ్యద్ కబీర్. సయ్యద్ రఫీ. తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన మహిళా హెూంగార్డ్ కు సన్మానం..



ఖమ్మం/ తల్లాడ జూన్ 15( అక్షరంన్యూస్)

ఉద్యోగ విరమణ పొందిన బి.సంధ్యారాణి మహిళా హెూంగార్డు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా పోలీస్ కమిషనర్ కార్యాలయం లోని ఇన్ వర్డ్ సెక్షన్ లో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. రిటైర్ మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, హెూంగార్డ్ ఆర్ ఐ సురేష్, హెడ్ కానిస్టేబుల్ దత్తురామ్, హెూంగార్డ్ ఆఫీసర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహ్మద్ రఫీ, జాయింట్ సెక్రెటరీ నీరజ మరియు హెూంగార్డ్ అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఉద్యోగ విరమణ పొందిన మహిళా హెూంగార్డ్ కు సన్మానం..

ఉద్యోగ విరమణ పొందిన బి.సంధ్యారాణి మహిళా హెూంగార్డు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా పోలీస్ కమిషనర్ కార్యాలయం లోని ఇన్ వర్డ్ సెక్షన్ లో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. రిటైర్ మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో,%ూా=% ఏసీపీ సుశీల్ సింగ్, హెూంగార్డ్ ఆర్ ఐ సురేష్, హెడ్ కానిస్టేబుల్ దత్తురామ్, హెూంగార్డ్ ఆఫీసర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహ్మద్ రఫీ, జాయింట్ సెక్రెటరీ నీరజ మరియు హెూంగార్డ్ అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సంపూర్ణ ఆరోగ్యానికి చిరునామా యోగ

**డాక్టర్ సామినేని సీతయ్య ..**



ఖమ్మం /తల్లాడ జూన్ 15 (అక్షరంన్యూస్)

సంపూర్ణ ఆరోగ్యానికి చిరునామా యోగా అని ప్రముఖ వైద్యులు డాక్టర్ సామినేని సీతయ్య అన్నారు. ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లో శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని "పెవిలియన్ వాకర్స్ అస్సోసియేషన్", "పాదం యోగ ఆర్గ నైజేషన్" ల ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఉచిత యోగ శిక్షణా తరగతులకు ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ సామినేని సీతయ్య ముఖ్య అతిధిగా హాజరై అభ్యాసకుల నుద్దేశించి ఆరోగ్యం పట్ల సంపూర్ణ అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీతయ్య మాట్లాడుతూ... నేటి ఆధునిక జీవన విధానానికి అలవాటు పడిన ప్రజలు అనేక అనారోగ్యాలకు గురవుతున్నారని వీటన్నిటికీ సంపూర్ణ పరిష్కారమే యోగా అని అన్నారు. పాదం యోగ నిపుణులు శ్రీసంధ్య, మమతా, శోభారాణి లు సుమారు 100 మంది అభ్యాసకులకు వివిధ ఆసనాలు, వాటి వలన కలుగు ఆరోగ్య ప్రయోజనాలపై ఆసనాలతో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొండమీది వెంకట్, కోశాధికారి సుదర్శన్, ఆర్గ నైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు, భాస్కర్, దామోదర్ రెడ్డి, కార్మికనేత మంద వెంకటేశ్వర్లు, వెంకట్ బాబు, రామనాదం, విజయ్ కుమార్, నాగేశ్వసరావు తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షున్నీ పరమర్శించిన కేకే



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -15(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి

నెల క్రితం అస్వస్థతకు గురై బైపాస్ సర్జరీ అయి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి వారి స్వగృహానికి వచ్చి పరామర్శించారు.ఎల్లవేళల పార్టీ అండగా ఉంటుందని ధైర్యం కల్పించారు అనంతరం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కరికె నాంపల్లి అనే కార్యకర్త ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు , ఆ కార్యకర్త కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తలా కొంత సహాయం చేశారని తెలుసుకొని కార్యకర్తలను అభినందించారు ఇలాగే ఎల్లప్పుడూ అండగా నిలవాలి అని అన్నారు వీరి వెంటc కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన.. జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు



ఖమ్మం/ తల్లాడ జూన్ 15 (అక్షరంన్యూస్)

సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు, ఖమ్మం రూరల్ మండలం కాచిరాజు గూడెం మాజీ ఎంపీటీసీ మలీదు నాగేశ్వరరావు సతీమణి పద్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు . వారి చిత్రపటానికి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులుచిలకల వెంకట నరసయ్య, పూలమాల వేసిన నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి మేము అండగా ఉన్నామంటూ భరోసానిచ్చి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ మారుతి ఎట్టయ్య, సతీష్, తోట అప్పారావు , రమేష్ , ధనియాకుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి ...మాదినేని రమేష్



ఖమ్మం/తల్లాడ జూన్ 15 (అక్షరంన్యూస్)

తల్లాడ స్థానిక దొడ్డ కృష్ణయ్య భవనంలో నల్లమోతు మోహన్ రావు అధ్యక్షతన రైతు సంఘ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘ జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన తల్లాడ లో జరిగే కౌలు రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఈ సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాయకులు కౌలు రైతుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తారని ఈ సదస్సులో 2011 కౌలు రైతుల చట్టాన్ని

అమలు చేయాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం కౌలు రైతులు అసలు రైతులే కాదని విస్మరించిందని తెలంగాణ రాష్ట్రంలో 40 శాతానికి పైగా కౌలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని వారి ద్వారా అనేకమంది ఉపాధి లభిస్తుందని ఆహార ధాన్యాలు ఉత్పత్తి పెరుగుతుందని అన్నారు. భూ యజమానికి నష్టం లేకుండా కౌలు రైతులకు రైతు భరోసా కల్పించాలని రైతు బీమా పంటల బీమా కూడా వర్తింపచేయాలని ప్రభుత్వమే స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నోడల్ అధికారిని నియమించి కౌలు రైతులను గుర్తించి అర్హత పత్రాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్యాంకులలో రైతు రుణాన్ని ఎటువంటి షరతులు లేకుండా అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి, శీలం పకీరమ్మ, అయినాల రామలింగేశ్వర రావు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ఆధ్వర్యంలో 175 సేవా కార్యక్రమా లు



ఖమ్మం /వైరా జూన్ 15 (అక్షరంన్యూస్)

వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో 2023.24. సంవత్సరంలో 175 సేవా కార్యక్రమాలను 14 లక్షలు రూపాయల తో నిర్వహించామని గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి తెలిపారు. 5 లక్షలు రూపాయల తో 12 లాప్టాప్ లు లక్ష రూపాయల తో కుట్టు మిషన్ లు అందించామని తెలిపారు. జిల్లా లో లక్షల రూపాయల తో లయన్స్ హాస్పిటల్ నుండి ఐ క్యాంప్స్ నిర్వహించామని 127 మందికి దుప్పట్లు 40 వేల రూపాయల తో వీల్ చైర్ లు ట్రై సైకిల్లు పినపాక గ్రామం లో 18.000 ల తో డాక్టర్ కాపా మురళి కృష్ణ సహా కారం తో త్రాగు నీరు బోర్ నిర్మాణం చేశామని

అదేవిధంగా ఉచిత కంటి ఆపరేషన్లు విద్యార్థులకు ఆర్థిక సాయం హరితహారం విద్యార్థులకు ఆర్థిక సాయం నిత్యవసర సరుకులు అందించామని తెలిపారు. 175 సేవ కార్యక్రమాలు ను కార్య వర్గ సభ్యులు సహకారంతో ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ లగడపాటి ప్రభాకర్ ఉంద్రు శ్యామ్ బాబు ప్రోత్సహ%శీ%తో సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. సహకరించిన ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

## విమానాల్లో దొంగతనాలు అతడి స్పెషల్

**ఒంటరి మహిళలు లక్ష్యంగా ఆభరణాల చోరీ**

**ఎట్టకేలకు శంషాబాద్ పోలీసులకు చిక్కిన గజదొంగ**

హైదరాబాద్,జూన్15((అక్షరం న్యూస్ )

సాధారణంగా దొంగలు.. ఎవరూ లేని ఇళ్లను టా÷-గ్గ్÷ట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతుంటారు. ఇళ్లల్లోకి చొరబడి.. నగదు, బంగారం వంటి విలువైన వస్తువులు ఎత్తుకెళ్తారు. కానీ, ఓ దొంగ మాత్రం వినూత్నంగా ఆలోచించాడు. దొంగతనాలు చేసేందుకు విమానాలనే అడ్డగా మార్చుకున్నాడు. విమానాల్లో ప్రయాణిస్తూ దొంగతనాలు చేయడం మొదలెట్టాడు. ఒంటరి మహిళలే టార్గెట్ చేస్తూ.. చాలా ఈజీగా బంగారు ఆభరణాలు కొట్టేస్తున్నాడు. సరదాగా సాగిపోతున్న తన దొంగతనాలకు ఎట్టకేలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పోలీసులు చెక్ పెట్టారు. విమానాల్లో తిరుగుతూ దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా దొంగను ఆర్ జీఐ ఎయిర్ పోర్ట్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు..అతరి దగ్గర నుంచి సుమారు ఒక కిలో బంగారం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా డీసీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ... ఢిల్లీకి చెందిన రాజేష్ సింగ్ కపూర్ అనే వ్యక్తి జల్సాలకు అలవాటు పడి.. దొంగతనాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. 110 రోజుల్లో ఏకంగా 200 సార్లు విమానాల్లో తిరుగుతూ.. దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. కనెక్టివిటీ విమానాల్లో ప్రయాణించి ఒంటరి మహిళలే లక్ష్యంగా ఈ దొంగతలకు పాల్పడుతున్నాడని చెప్పారు. విమానంలోని క్యాబిన్ లో భద్రపరిచిన ఒంటరి మహిళల బ్యాగుల పక్కనే నిందితుడు తన బ్యాగును పెట్టి.. వారు వాష్ రూమ్ కు వెళ్లిన వెంటనే అక్కడికి వెళ్లి సదరు మహిళల బ్యాగులో ఉండే విలువైన బంగారు ఆభరణాలను అతని బ్యాగులో పెట్టుకోవడం జరుగుతుందని చెప్పారు. తర్వాత విమానం దిగి బంగారు ఆభరణాలను పాన్ బ్రోకర్లకు అమ్మి డబ్బులు సంపాదిస్తున్నాడని తెలిపారు.ఆర్ జీ పోలీస్ స్టేషన్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో నిందితుడిపై పది కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. అతనికి సహకరిస్తున్న మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. విమానాల్లో ప్రయాణించే మహిళలు తమ వెంట తీసుకువెళ్లే బ్యాగులను జాగ్రత్తగా పెట్టుకోవాలని ప్రయాణికులకు సూచించారు.

## ప్రజలకు తనకు మధ్య అడ్డుగోడలు ఉండరాదు

- **ప్రజల నుంచి వినతుల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాటు**
- **పోలవరం నుంచే ప్రజాక్షేత్రంలోకి వెళతా**
- **విధ్వంసానికి సాక్షిగా ప్రజావేదిక శిథిలాల**
- **పార్టీ కార్యాలయంలో మీడియాతో సిఎం చంద్రబాబు**

అమరావతి,జూన్15అక్షరం న్యూస్ )

తనకు, ప్రజలకు మధ్య ఎలాంటి అడ్డుగోడలు ఉండటానికి వీల్లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వారి సమస్యల వినతుల స్వీకరణకు ప్రత్యేక ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఈ విషయాన్ని ఏ పద్ధతుల్లో ఏర్పాటు చేయాలో అభిప్రాయాలు తీసుకుని ఉత్తమ విధానం అమలు చేస్తామని అన్నారు. శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి చంద్రబాబు వచ్చారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో చిట్ చాట్ చేశారు. ఏపీ సచివాలయంలోనే వినతులు స్వీకరిస్తే ఎలా ఉంటుందనే విషయంపై ఆలోచిస్తున్నా మని తెలిపారు. ప్రజావినతులు స్వీకరణకు వీలైనంత ఎక్కువ సమయం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. వాటి పరిష్కారానికి నిర్దిష్ట సమయం ఉండేలా చర్యలు తీసుకుంటానని మాటిచ్చారు. సచివాలయానికి రాకపోకల కోసం రవాణా, ఇతరత్రా వెసులుబాటులన్నీ అందుబాటులోకి తెస్తానని హామీ ఇచ్చారు. ప్రజావేదిక ఉండి ఉంటే వినతుల స్వీకరణకు అనువుగా ఉండేది, కానీ జగన్ ప్రజా వేదికను కూల్చి వేశారని గుర్తుచేశారు. ప్రజావేదికను విధ్వంస పాలనకు ప్రతీకగా అలానే ఉంటుందని ఉద్ఘాటించారు. ఆ శిథిలాలను తొలగించమని అన్నారు. త్వరలోనే క్షేత్ర స్థాయి పర్యటనలు ప్రారంభిస్తామని వివరించారు. పోలవరంతోనే తన క్షేత్రస్థాయి పర్యటనలు ప్రారంభమవుతాయని చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు ఎప్పటి నుంచీ నిర్వహించేది త్వరలోనే నిర్ణయిస్తామని చంద్రబాబు పేర్కొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో సిఎం, డిప్యూటీ ఫోటోలు

- **చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఫోటోలు ఉండాల్సిందే**
- **అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు**

అమరావతి,జూన్15అక్షరం న్యూస్ )

ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి ఫోటోలను ఏర్పాటు చేస్తుంటారు. కాని రాష్ట్రంలో ఇకపై సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కల్యామ్ చిత్రపటాలను కూడా ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యక్రమాల్లో ఇరువురు ఫోటోలను ఏర్పాటు చేయాల్సిందిగా సీఎం చంద్రబాబు శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఐ అండ్ పిఆర్ అధికారులకు సూచనలు చేశారు. తాజా నిర్ణయంతో ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోలు ఉండనున్నాయి.సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో కూటమి విజయం సాధించిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించగా, ముఖ్యమంత్రిగా పవన్ కు బాధ్యతలను చంద్రబాబు అప్పగించారు. రాష్ట్రంలో వైసిపి ఓటమి సాధించడంలో, టిడిపి, జనసేన, బిజెపి నేతృత్వంలో కూటమి ఏర్పాటు కావడంలో పవన్ క్రియాశీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్ కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. అందులో భాగంగానే ఉప ముఖ్యమంత్రి పదవితోపాటు కీలక శాఖలను పవన్ కు అప్పగించారు.పవన్ కళ్యాణ్ కు ఇచ్చిన పదవికి గౌరవాన్ని కల్పించే ఉద్దేశంతో మరొకరికి ఉప ముఖ్యమంత్రి పదవిని చంద్రబాబు ఇవ్వలేదు. తనతో పాటు సమానంగా పవన్ కు గౌరవాన్ని ఇవ్వాలని భావించిన చంద్రబాబు నాయుడు.. ఈ మేరకు ప్రభుత్వ కార్యాలయాల్లో పవన్ ఫోటో కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

## ఎమ్మెల్యే, ఎంపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూన్ 15: మండలంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు శనివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్యను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. హన్మకొండలోని కడియం నివాసంలో నూతనంగా ఎన్నికైన ఎంపీ కావ్యకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియంతో మండలంలోని ప్రధాన సమస్యలపై వివరించారు. ఎమ్మెల్యే, ఎంపీనీ కలిసిన వారిలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మేకల నరేందర్, గాదె రమేష్, లింగాల సుభాష్చంద్రరెడ్డి, గుగులోతు కొమురెల్లి, కొలిపాక మల్లేష్, తోటకూరి రమేష్, బిర్రు మధు, రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు

## ఎస్సీ ఎస్టీ కేసులో నిందితుల అరెస్ట్

వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:- ఎస్సీ ఎస్టీ కేసులో పరారీలో ఉన్న నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఎస్సై ఉమాసాగర్ వివరాల ప్రకారం ఇటీవల కప్పరావు పేట గ్రామంలో ఇటీవల జరిగిన దాడి కేసులో పరారి లో ఉన్న నిందితులు తరుణ్ కరుణ్ మధుకర్ లను అరెస్టు చేసి ధర్మపురి మెజిస్ట్రేట్ ముందు హాజరపరచగా 14 రోజులు రిమాండ్ విధించి కరీంనగర్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమం చేపట్టిన పరకాల ఎమ్మెల్యే.రేవూరి ప్రకాష్ రెడ్డి



హన్మకొండ జిల్లా /పరకాల టౌన్ /అక్షరం న్యూస్ :పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడుతుందని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల టౌన్, పరకాల మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను 33 మంది లబ్ధిదారులకు 33లక్షల 3వేల 868 రూపాయలను ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశాడు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగపడుతుందని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నాడు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నాడు.ఈ పథకం తెలంగాణ ప్రభుత్వం ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందుతుందన్నాడు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం తో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లి భారం తగ్గిందని పేర్కొన్నాడు.రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపాడు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గున్నారు.

## 1నుంచి 19 ఏళ్ల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయించాలి.



డాక్టర్ మధుకర్ యాదవ్

జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) జూన్ 15: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోమల్ల పిహెచ్సి వైద్యాధికారి అబ్బు మధుకర్ యాదవ్ అన్నారు. మండలంలోని కోమల్ల పిహెచ్సీలో శనివారం జరిగిన అవగాహన సమావేశంలో ఈ నెల 20న జరుగనున్న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్బెండజోల్ మాత్రల పంపిణీపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు కోసం 1-19 సంవత్సరాల పిల్లలందరికి అల్బెండజోల్ మాత్రలు వేయించాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నవ్ర లత, సిహెచ్వి సీనారాణి, ప్రమీల, జిలాని, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు. ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల, విత్తనాల కొరత రావద్దు

**అధికారులకు మంత్రి అచ్చన్న సూచన**

అమరావతి,జూన్15అక్షరం న్యూస్ )

ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చీ రాగానే పాలనపై దృష్టి సారించింది. అస్తవ్యస్తంగా ఉన్న ఏపీని గాడిన పెట్టేందుకు ప్రయత్నాలు సాగిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఏపీలో మంత్రులకు శాఖలు కేటాయించడంతో వారంతా పనిలో నిమగ్నమయ్యారు. తమ శాఖలకు సంబంధించిన అధికారులతో సమావేశాలు నిర్వహిస్తు?న్నారు. ఈ క్రమంలో వ్యవసాయశాఖ, పశుసంవర్ధక శాఖ ముఖ్య అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాలకృష్ణ ద్వివేది సైతం పాల్గొన్నారు. ఖరీఫ్ సీజన్ సమీపించిన తరుణంలో రైతులకు విత్తనాలు, ఎరువులు కొరత రాకుండా చూడాలంటూ అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. పంటలకు నాణ్యమైన పురుగులు మందులు అందేలా చూడాలని ఆదేశించారు.ఈ నెల 18 న రైతన్నలకు అందించబోయే పీఎం కిసాన్ యోజన తదితర అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులతో అచ్చెన్నాయుడు చర్చించారు. ప్రతీ అధికారి రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు.

## బాధల్లో ఉన్న వారికి అండగా నాయక్ భరోసా..



ఖమ్మం/ వైరా జూన్ 15 (అక్షరంన్యూస్)

బోనకల్: ఇటీవల దురదృష్టవశాస్తూ మరణించిన వారి కుటుంబాలను కాంగ్రెస్ నేత బీపీ నాయక్ పరామర్శించారు. స్థానిక ఎస్సీ కాలనీ ఎస్టీ కాలనీ మరియు బీసీ కాలనీలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను నాయక్ భరోసా బృందంతో కలిసి బీపీ నాయక్ ఆయా కుటుంబాలను పరామర్శించారు. వారి బాధలను విన్నారు. నాయక్ భరోసా ఆధ్వర్యంలో వారికి నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటారు. మనోధర్యంతో ముందుకు వెళ్లాలని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో బాధ్యతాయుతంగా ప్రస్తుత యువత నడుచుకుంటుందని నాయక్ భరోసా బృందం అంకితభావంతో సేవ మార్గం ఎంచుకున్నారని ఇది అభినందించాల్సిన విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయక్ భరోసా బృందం సభ్యులు సూర్య, గోపి, భరత్, సైదులు, నాగేంద్రబాబు, దుర్గా ప్రసాద్, రమేష్ నాయక్, బాలాజీ, గోపి, తరుణ్, ఉపేంద్ర, హుస్సేన్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో ఘనంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు..



గోగుల రాఘవ ఆధ్వర్యంలో వేడుకలకు హాజరైన గోవిందు శ్రీనివాసరావు, తుమ్మలపల్లి రమేష్..

ఖమ్మం/తల్లాడ జూన్ 15 (అక్షరంన్యూస్)

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క జన్మదిన వేడుకలను తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం ఆదేశాల మేరకు తల్లాడ మండల బీసీ సెల్ అధ్యక్షులు గోగుల రాఘవ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్ హాజరై జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భట్టి విక్రమార్క ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో పాదయాత్ర చేపట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నిరంతరం శ్రమించారని గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్రంతో పాటు జిల్లాను అని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కోసూరు వెంకటేశ్వర్లు(లోకల్ కేవీ), మాజీ వార్డ్ మెంబర్ సూదా నరసింహారావు, నాయకులు రావుల గోపి గౌడ్, ఎండి బాబు, షేక్ యాకుబ్ పాషా, తోట రామారావు, ముస్తా, శ్రీను, గ్రామ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు



వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి ముల్లు విక్రమార్క జన్మదిన వేడుకలు...

ఖమ్మం/ వైరా జూన్ 15 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిభట్టి ముల్లు విక్రమార్క జన్మదిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్ అధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి పుట్టిన రోజు వేడుకలు వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా పమ్మి అశోక్ మాట్లాడుతూ....జనహృదయ నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు జన్మదిన శుభాకాంక్షలు...తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రజా శ్రేయసుకై నిరంతరం పరితపించే గొప్ప నాయకుడు ముందుచూపున్న అపర భగీరథుడు మన పట్టు వదలని విక్రమార్కుడు తెలంగాణ రాష్ట్ర దిక్సూచిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకత్వం కలిగిన విక్రమార్కుడు పుట్టినరోజు సందర్భంగా వారికి ఆయురారోగ్యాలు కలిగించి సుఖ సంతోషాలతో ఇంకా ఉన్నతమైన శిఖరానికి ఎదగాలని కోరుకుంటూ భట్టి విక్రమార్క మల్లు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి...ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, పాలేటీ నరసింహరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు కొప్పురావూరి శబరినాథ్, శీలం చంద్రశేఖర్ రెడ్డి, బోళ్ళ గంగారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం, చింతనిప్పు మాధవరావు, పెద్దపొలు లక్ష్మయ్య, మిట్టపల్లి నాగి, ధర్నా రాజశేఖర్, కర్నాటి హనుమంతరావు, జవ్వాజి నాగరాజు (ఫ్లెక్స్), బత్తుల శ్రీను, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తోటకూర గోపి, తాళ్లూరి శరత్ చౌదరి, పువ్వాళ్ళ రాము, మోదుగు మురళి, బండారు నాగరాజు, వేముల కుమార్, మోదుగు లక్ష్మయ్య, షేక్ రహీమ్ (పండు), షేక్ ఖమ్మం మీరా, షేక్ అఫ్జల్, కొమారనేని కిరణ్, మాడపాటి కిషోర్, గరిడేపల్లి వేంకటేశ్వర్లు, దరవత్ శంకర్ నాయక్, తోటకూర వీరాబాబు, నారవనేని గోపాల్ రావు, వెంకటేశ్వర్లు, రాము, తేజవాత్ రవి, మురళి, షేక్ సైదా, కే. సతీష్, మున్న యాదవ్, రాచబంటి నాగరాజు, ఉబ్బనపల్లి నాగరాజు, ముత్తమల కృష్ణ, కుదురుపాక శ్రీహరి, నాగరాజు, పండు, రవి తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలకు కర్నాటక కాంగ్రెస్ షాక్

**పెట్రోల్, డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్ పెంచిన ప్రభుత్వం**

**లీటర్ పెట్రోల్‌పై 3కు పైగా పెరుగుదల..వెంటనే అమల్లోకి ఆదేశాలు**

బెంగళూరు,జూన్15(అక్షరంన్యూస్)

వాహనదారులకు కర్నాటకలో కాంగ్రెస్ సర్కారు షాకిచ్చింది. లోక్‌సభ ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచింది. ఈ మేరకు పెట్రోల్, డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్ పెంచినట్టు కర్ణాటకలోని కాంగ్రెస్ సర్కారు శనివారం మధ్యాహ్నం నోటిఫికేషన్ విడుదల చేసింది. కర్ణాటకలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వాహనదారులకు గట్టి షాకిచ్చింది. పెట్రోల్, డీజిల్‌పై రాష్ట్ర పరిధిలోని సేల్స్ ట్యాక్స్‌ను పెంచింది. దీంతో వీటి ధరలు రూ.3 మేర పెరిగాయి. ఈ పెంపు తక్షణమే అంటే శనివారం నుంచే అమల్లోకి వస్తుందని ప్రభుత్వం వెల్లడించింది. ఈమేరకు శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. పెట్రోల్‌పై కర్ణాటక సేల్స్ ట్యాక్స్‌ను 25.92శాతం నుంచి 29.84శాతానికి పెంచారు. ఇక, డీజిల్‌పై అమ్మకం పన్నును 14.3 శాతం నుంచి 18.44 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. తాజా పెంపుతో రాష్ట్రంలో లీటర్ పెట్రోల్ ధర రూ.3, డీజిల్ ధర రూ.3.05 మేర పెరుగుతున్నట్లు కర్ణాటక పెట్రోలియం డీలర్స్ అసిసోయేషన్ తెలిపింది. దీంతో బెంగళూరులో లీటర్ పెట్రోల్ ధర రూ.102.86, డీజిల్ ధర రూ.88.94కు చేరింది. ఈ పెంపుతో రాష్ట్ర ఖజానాకు ఏటా రూ.2,500–2,800 కోట్ల మేర ఆదాయం సమకూరనున్నట్లు కర్ణాటక ఆర్థికశాఖ వర్గాలు చెబుతున్నాయి.




చివరిసారిగా రాష్ట్రంలో 2021 నవంబరులో అప్పటి భాజపా సర్కారు పెట్రోల్, డీజిల్ ధరలను సవరించింది. కొవిడ్ తర్వాత ప్రజలకు ఊరట కల్పించేందుకు పెట్రోల్‌పై రూ.13.30, డీజిల్‌పై రూ.19.40 మేర తగ్గించింది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ధరలను సవరించడం మళ్లీ ఇప్పుడే. కాగా.. లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన వెంటనే చమురు ధరల పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం గమనార్హం.ఈ పెంపు తక్షణమే అమల్లోకి వస్తుందని ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది. ప్రభుత్వ నోటిఫికేషన్ అందుకున్న 'అఖిల కర్ణాటక ఫెడరేషన్ ఆఫ్ పెట్రోలియం ట్రేడర్స్'.. నోటిఫికేషన్‌కు అనుగుణంగా పెట్రో రేట్లను సవరించినట్లు వెల్లడించింది.

## ప్రోత్సాహకాలతోనే పరిశ్రమలకు ఊతం

**ఎపిలో కొత్త పరిశ్రమలకు చేయూతనిస్తాం**

**పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్**




కర్నూలు,జూన్15(అక్షరంన్యూస్)

కంపెనీల సమస్యలు తీరిస్తే ఏపీకి భారీ పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. 2014నుంచి 2019వరకు, 2019నుంచి 2024వరకు ఏపీ ప్రభుత్వంతో ఎంవోయూలు చేసుకున్న వారు రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేలా చేయడమే తన మొదటి కర్తవ్యం అని తెలిపారు. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ..'రాష్ట్రాలు పరిశ్రమలకు రాయితీలు ఇవ్వడం సహజం, కానీ సబ్సిడీలు ఎవరు ఫర్‌ఫెక్ట్‌గా ఇస్తున్నారనేదే ముఖ్యం. పారిశ్రామికవేత్తగా నాకు అనుభవం ఉంది. సబ్సిడీలపై వారికి నమ్మకం కలిగించాలి. ఆ పని టీడీపీ ప్రభుత్వం చేస్తుంది. సబ్సిడీలు ఇవ్వడం వల్లనే అమర్ రాజా కంపెనీ తెలంగాణకు వెళ్లిపోయింది. పరిశ్రమలకు అవసరమయ్యే ముడి సరకు ఏయే ప్రాంతాల్లో ఉందో గుర్తిస్తాం. రా మెటీరియల్ సరఫరా, రోడ్లు, నీరు, ఇతర సదుపాయాలు కల్పిస్తే ఇండస్ట్రియల్ జోన్ క్రియేట్ అయ్యి డెవలప్మెంట్ జరుగుతుంది. చంద్రబాబు గత ప్రభుత్వంలో కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు జయరాత్ ఇస్పాత్‌ను తీసుకొచ్చారు. కానీ వైసీపీ ప్రభుత్వంలో రాయితీల విషయంలో కంపెనీ అనేక సమస్యలు ఎదుర్కొంది. గుజరాత్ మాదిరిగా ఏపీలో కంపెనీలు పెట్టేందుకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తాం. ఇక జిల్లా ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధిలో వారికి సహాయం చేస్తాను' అని చెప్పారు.

## విజయవాడ-ముంబై మధ్య డైరెక్ట్ ఫ్లైట్

- సర్వీస్ ప్రారంభించిన ఎయిర్ ఇండియా
- వెల్లడించిన ఎంపి బాలశౌరి




అవంరావతి,జూన్15 (అక్షరంన్యూస్)

విజయవాడ నుంచి ముంబైకు - ముంబై నుంచి విజయవాడకు ఎయిర్ ఇండియా డైరెక్ట్ ÷÷-లట్ సర్వీసులు శనివారం నుంచి ప్రారంభమయ్యాయని ఎంపీ బాలశౌరి తెలిపారు. ముంబై నుంచి విజయవాడకు 5.45 గంటలకు.. విజయవాడ నుంచి 7.10 గంటలకు ముంబైకు విమాన సర్వీసులు ప్రారంభించినట్లు వివరించారు. విజయవాడ నుంచి అనేక ప్రాంతాలకు వెళ్లే వారిని కనెక్టింగ్ ఫ్లైట్‌గా ఇది ఉపయోగపడుతుందన్నారు. వేరే దేశాల నుంచి వచ్చే ప్యాసింజర్లు ముంబై ద్వారా విజయవాడ రావడం సులభం అవుతుందని చెప్పారు. ఎయిర్ ఇండియాకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. విజయవాడ నుంచి అనేక ప్రాంతాలకు కనెక్టివిటీ పెరగాలని కోరారు. విజయవాడ నుంచి వారణాసికి వారానికి రెండు రోజులు విమాన సర్వీస్ ఉండేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు. విజయవాడ నుంచి కలకత్తాకు, షిరిడీ÷÷-లట్లు కోసం కృషి చేస్తామని ఉద్ఘాటించారు. విజయవాడ నుంచి గతంలోగా సింగపూర్, థాయ్ లాండ్‌కు సర్వీసులు పునరుద్ధరించేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్‌లు కృషి చేస్తున్నారని అన్నారు. కొత్త టెర్మినల్ గత కాంట్రాక్టర్ చాలా ఆలస్యం చేస్తున్నారని.. సివిల్ ఏవియేషన్‌తో మాట్లాడి సమస్య తర్వగా పూర్తి చేయడానికి కృషి చేస్తామని ఎంపీ బాలశౌరి పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం, ఎంపీ బాలశౌరి, నూతన సివిల్ ఏవియేషన్ మినిస్టర్ రామోహన్ నాయుడు కృషి వల్ల విజయవాడ - ముంబై÷÷-లట్ సర్వీసులు సాకారం అయ్యాయని ఎంపీ కేశినేని చిన్ని (ఓఖ ఐIబతినిIనితి అరతినినితి) తెలిపారు. విజయవాడ ఎయిర్‌పోర్ట్‌ను ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌గా చేసి ఈస్ట్, వెస్ట్‌కు కనెక్ట్ అయ్యేలా విజయవాడ ఉండేలా ప్రయత్నం చేస్తామన్నారు. వచ్చేవారం సివిల్ ఏవియేషన్ మినిస్టర్ విజయవాడ వస్తారని చెప్పారు. ఇక్కడ నూతన టెర్మినల్‌ను 8 నెలల్లో పూర్తి అయ్యేలా చూసేందుకు రివ్యూ నిర్వహిస్తారని ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు.

## పుంగనూరులో టిడిపి ఆందోళన

**పర్యటన రద్దు చేసుకున్న మాజీమంత్రి పెద్దిరెడ్డి**

చిత్తూరు,జూన్15(అక్షరంన్యూస్)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కీలక పాత్ర నిర్వహించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఫలితాలు వచ్చిన తర్వాత ఆయన తొలిసారి నియోజకవర్గంలో పర్యటించాలని అనుకున్నారు. ఈ మేరకు అనుచరులు ఏర్పాట్లు చేశారు. శనివారం ఆయన పుంగనూరు రావాల్సి ఉంది. కానీ నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడటంతో ఆయన పర్యటనను రద్దు చేసుకున్నారు. పుంగనూరులో పెద్దిరెడ్డి పర్యటనను నిరసిస్తూ టీడీపీ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయనకు పదవిలో ఉండే అర్హత లేదని రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ కూడలి నుంచి ఇందిర కూడలి వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మధ్యలో ఓ వైసీపీ నాయకుడి ఇంటిపై రాళ్ల దాడి జరిగింది. తమ ఇంటిపై దాడి చేశారని వైసీపీ నేత ఆరోపిస్తూ ఆస్పత్రిలో చేరారు. ఇలాంటి సమయంలో పెద్దిరెడ్డి నియోజకవర్గానికి వస్తే ఇంకా ఎక్కువ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడతాయన్న ఉద్దేశంతో ఆయన ఆగిపోయినట్లుగా తెలుస్తోంది. నిజానికి పుంగనూరు నియోజకవర్గాన్ని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దుర్భేధ్యంగా మార్చుకున్నారు. ఆయనను కాదని ఎవరూ చిన్న ర్యాలీ కూడా నిర్వహించలేరు. అలా చేస్తే దాడులు జరుగుతాయి. టీడీపీ వాళ్లు అయినా.. బోడె రామచంద్రయాదవ్ కు చెందిన వారు ఎవరైనా సరే .. నియోజకవర్గంలో ఎక్కడా ర్యాలీలు నిర్వహించే పరిస్థితి కూడా ఉండదు. చంద్రబాబు అరెస్టు సమయంలో ఉత్తరాంధ్ర నుంచి ముగ్గురు టీడీపీ కార్యకర్తలు సైకిల్ పై కుప్పం వెళ్తుంటే.. పుంగనూరులో వాళ్లతో చొక్కాలు విప్పదీయించి.. పంపించారు మంత్రి పెద్దిరెడ్డి అనుచరులు. అలాంటి ఎంతో మందిపై దాడులు చేసినా పోలీసులు పట్టించుకోలేదు. అలాంటి చోట పెద్దిరామచంద్రారెడ్డి అధికారం కోల్పోవడంతో ఆయన కూడా పర్యటించలేని పరిస్థితికి వచ్చింది.

గతంలో చంద్రబాబు చిత్తూరు పర్యటనకు వెళ్లినప్పుడు మదనపల్లె నియోజకవర్గ పరిధిలోని అంగళ్లు నియోజకవర్గంలో రాళ్ల దాడి జరిగింది. అక్కడి నుంచి పుంగనూరుకు వస్తున్న సమయంలో నగరంలోకి ఎంటర్ కాక ముందే ఆయనపై పెద్ద ఎత్తున దాడికి ప్రయత్నించారు. పోలీసులు కూడా పట్టించుకోక పోవడంతో టీడీపీ కార్యకర్తలు తిరగబడ్డారు. పెద్ద ఎత్తున ఘర్షణలు చోటు చేసుకున్నారు. పోలీసు వాహనాలకు నిప్పు పెట్టారు. ఆ ఘటన తర్వాత వందల మంది టీడీపీ కార్యకర్తల్ని అరెస్టు చేశారు. ఆ కోపం అంతా ఉంటుందని... నియోజకవర్గానికి రాకపోతేనే మంచిదని ఆయనకు పార్టీ నేతలు సూచించినట్లుగా తెలుస్తోంది.

## మంత్రి పవన్‌కు వదినమ్మ గిఫ్ట్

**ఖరీదైన మోంట్‌బ్లాక్ పెన్ను బహుమానం**



హైదరాబాద్,జూన్15 (అక్షరంన్యూస్)

మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అన్నయ్య చిరంజీవి కుటుంబాన్ని కలిసేందుకు పవన్ హైదరాబాద్ వచ్చారు. ఈ సందర్భంగా ఆయన వదినమ్మ సురేఖ అత్యంత ఖరీదైన మోంట్‌బ్లాంక్ పెన్నును బహుమతిగా ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియోను చిరంజీవి తన సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకున్నారు. సురేఖ స్వయంగా పెన్నును తీసి, పవన్ జేబులో పెట్టగా అది చూసి పవన్ తెగ సంతోషపడ్డారు. అప్పటికే ఆయన వద్ద ఉన్న పెన్ను తీసి చూపించగా, 'ఇది కూడా అట్టిపెట్టుకో' అన్నట్లు సురేఖ చెప్పారు. ఆ వెంటనే ఒకవైపు నుంచి చిరంజీవి, మరోవైపు నుంచి పవన్ సతీమణి అన్నాలెజినోవా వచ్చి ఫొటో దిగారు. 'తెలుగు ప్రజల ఆకాంక్షల్ని నిజం చేస్తావని ఆశిస్తూ, ఆశీర్వదిస్తూ.. వదిన, అన్నయ్య' అంటూ చిరంజీవి వీడియోను ముగించారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అవుతోంది. అత్యంత ఖరీదైన విలాసవంతమైన ఉత్పత్తులను మోంట్‌బ్లాంక్ అందిస్తుంది. లగ్జరీ పెన్నులు, రీఫిల్స్, బ్యాగ్స్, లెదర్ వస్తువులు, వాచీలు, సెంట్స్ తదితర గిఫ్ట్‌లను తయారుచేస్తుంది. వీటి ఖరీదు కూడా అంతే ఎక్కువగా ఉంటుంది. సురేఖ.. పవన్‌కు ఇచ్చిన మోంట్ బ్లాంక్ డిస్నీ ఎడిషన్ పెన్నుల ధరల శ్రేణి రూ.90 వేల నుంచి రూ.2.60లక్షల వరకూ ఉంది.

## మోడీ ప్రచారం చేసిన చోటల్లా విజయం

**ప్రజలకు మహావికాస్ అఘాడి నేతల కృతజ్ఞతలు**



ముంబై,జూన్15 (అక్షరంన్యూస్): మహారాష్ట్రలో ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష 'మహా వికాస్ అఘాడి' కి మద్దతు తెలిపిన ప్రజలందరికీ కూటమి నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఎంవీఏ నేతలు శరద్ పవార్, ఉద్ధవ్ థాకరే, పృధ్వీరాజ్ కపూర్ సంయుక్తంగా శనివారంనాడు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎక్కడైతే రోడ్‌షోలు, ర్యాలీలు నిర్వహించారో అక్కడ తాము గెలిచామని ఈ సందర్భంగా శరద్ పవార్ అన్నారు. ఎంవీఏకు అనుకూలంగా రాజకీయ వాతావరణాన్ని మోదీ సృష్టించారని, అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో

భారతీయ జనాతా పార్టీకి, ఎన్డీయేకు గట్టి దెబ్బ తగిలిన మూడు రాష్ట్రాల్లో మహారాష్ట్ర ఒకటి. 2022 జూన్‌లో శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీల్లో చీలికలు ఏర్పడి, చీలిక గ్రూపులు బీజేపీతో చేతులు కలిపి అధికారంలోకి వచ్చిన అనంతరం మహారాష్ట్రలో జరిగిన తొలి ఎన్నికలు ఇవే కావడం విశేషం. ఈ ఎన్నికల్లో బీజేపీ కేవలం 9 సీట్లు గెలుచుకుంది. 2019లో బీజేపీ 23 సీట్లతో విజయకేతనం ఎగురవేసింది. ఎన్నికల కమిషన్ డాటా ప్రకారం, మోదీ ప్రచారం చేసిన మెజారిటీ సీట్లలో ఎన్డీయే ఈసారి విజయం సాధించడంలో విఫలమైంది. మహారాష్ట్రలోని 18కి పైగా లోక్‌సభ స్థానాల్లో మోదీ ప్రచారం చేశారు. వాటిలో 15 సీట్లలో ఎన్డీయే ఓటమి చవిచూసింది. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోనూ 'మహా వికాస్ అఘాడి' కలిసే పనిచేస్తుందని శివసేన (యూబీటీ) నేత ఉద్ధవ్ థాకరే శనివారంనాడు జరిగిన మీడియా సంయుక్త సమావేశం లో తెలిపారు. ఇటీవల ముగిసిన ఎన్నికల్లో బాసటగా నిలిచిన సిటిజన్ గ్రూపులు, వివిధ యూట్యూబ్ ఛానెళ్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనను వదిలి వెళ్లిన వారిని తిరిగి పార్టీలోకి తీసుకునేది లేదని కూడా ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత పృధ్వీరాజ్ చవాన్ మాట్లాడుతూ, తమ కూటమిలో ఎక్కువ-తక్కువలు లేవని, ప్రతి అసెంబ్లీ సీటును పరిగణనలోకి తీసుకుని సీట్ల షేరింగ్‌పై నిర్ణయాలు తీసుకుంటామని, ఇప్పటికే ప్రాథమిక చర్చలు జరిపామని చెప్పారు.

## త్రిసూరులో స్వల్ప భూ ప్రకంపనలు

తిరువనంతపురం,జూన్15( (అక్షరంన్యూస్) కేరళలోని త్రిసూర్‌లో శనివారం ఉదయం 8:15 గంటలకు స్వల్పంగా భూమి కింపించింది. 3.0 తీవ్రతతో భూకంపం నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ పేర్కొంది. నాలుగు సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చినట్లు త్రిసూర్ జిల్లా అధికారులు తెలిపారు. అయితే, నష్టం లేదా గాయాలకు సంబంధించి ప్రస్తుతానికి రిపోర్టులు లేవు. దేశంలో భూకంప కార్యకలాపాల పర్యవేక్షణ కోసం భారత ప్రభుత్వ నోడల్ ఏజెన్సీ అయిన ఎన్ సిఎస్ , భూకంప కేంద్రం అక్షాంశం 10.55 ఔ , రేఖాంశం 76.05 ఇ వద్ద ఏడు కిలోమీటర్ల లోతుతో ఉందని 'చీ' వేదికలో పోస్ట్ చేసింది. ఇదిలావుండగా, కున్నంకుళం, ఎరుమపెట్టి, పజాంజీ ప్రాంతాలు, పాలక్కాడ్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర జియాలజీ డిపార్ట్‌మెంట్ అధికారులు, ఇతరులు సంఘటనపై మరింత అధ్యయనం చేయడానికి ఆ ప్రాంతాలకు వెళ్లారు.

## పార్టీకి వెన్నుపోటు పొడిచినవారిని తిరిగి తీసుకోను

**షిండే వర్గానికి హెచ్చరిక చేసిన ఉద్ధవ్ థాక్రే**



ముంబై,జూన్15((అక్షరంన్యూస్)

మహారాష్ట్ర మాజీ సీఎం, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే కీలక వ్యాఖ్యలు చేశారు. తనను వీడిన వారిని తిరిగి పార్టీలోకి తీసుకోబోనని తెలిపారు. సీఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన వర్గానికి ఈ మేరకు మెసేజ్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో శనివారం ఆ కూటమి నేతలు సమావేశమయ్యారు. ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, కాంగ్రెస్ నేత పృథ్వీరాజ్ చవాన్, కూటమిలోని ఇతర సీనియర్ నేతలతో పాటు ఉద్ధవ్ ఠాక్రే కూడా మీడియాతో మాట్లాడారు. ఏక్‌నాథ్ షిండే శిబిరంలోని శివసేన నాయకులను వెనక్కి తీసుకునే అవకాశాన్ని ఆయన తోసిపుచ్చారు. 'నన్ను విడిచిపెట్టిన వారిని పార్టీలోకి తిరిగి తీసుకోను' అని స్పష్టం చేశారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ప్రతిపక్ష కూటమి కలిసి పోటీ చేస్తుందని ఉద్ధవ్ ఠాక్రే తెలిపారు. ÷ూజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే తమ పోరాటమని చెప్పారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వం మాదిరిగా మారిందని అన్నారు. ఈ ప్రభుత్వం ఎంతకాలం కొనసాగుతుందో చూడాలని వ్యాఖ్యానించారు. తమ ఎంవీఏ ప్రభుత్వాన్ని మూడు చక్రాల రిక్షాగా దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారని, ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పరిస్థితి కూడా అలాగే ఉందని ఉద్ధవ్ ఠాక్రే విమర్శించారు.

# బెడిసి కొట్టిన కాంగ్రెస్ ముక్త భారత్ !

న్యూఢిల్లీ,జూన్15((అక్షరంన్యూస్)

కాంగ్రెస్ ముక్త భారత్ అంటూ మోడీ చేసిన ప్రకటన..బూమరాంగ్ అయ్యింది. తొలుత ఈ నినాదంతో కొందరు ఆనందించారు. నిజమే ...వారసత్వ రాజకీయం ఎందుకులే అని ప్రజలు అనుకున్నారు. కానీ మోడీ పిలుపునకు అనుగుణంగా పాలన చేయలేకపోయారు. ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ..ముందుకు సాగివుంటే కాంగ్రెస్ ముక్త భారత పనిచేసివుండేది. కానీ మోడీ కేవలం కాంగ్రెస్‌ను బూచిగా చూపి, సమస్యల పరిష్కారం లో పూర్తిగా విఫలం అయ్యారు. అంతేగాకుండా గతంకన్నా దుర్లభంగా జనం బతుకులు మార్చారు. గతరెండు పర్యాయాలు గెలిచేసరికి ఇక తనకు తిరుగులేదని భావించారు. ఆర్‌ఎస్‌ఎస్‌ను కూడా దూరం పెట్టారు. పార్టీలో సీనియర్లను ముందే తొక్కిపెట్టారు. రాహులన్‌ను వ్యక్తిగతంగా టార్గెట్ చేశారు. కేసులు పెట్టించి నానా ఇక్కట్లకు గురి చేశారు. విపక్ష సిఎంలను అరెస్ట్ చేయించారు. విపక్ష పార్టీల నేతలనే టార్గెట్ చేసి ఇడి, ఐటి కేసులతో వేధించారు. వెరసి మొన్నటి ఎన్నికల్లో మోడీ ఓ రకంగా చెప్పాలంటే ఓటమి పాలయ్యారు. ఇప్పుడు బలపరుస్తున్న ఎన్‌డిఎ నేతలు ప్లేట్ ఫిరాయిస్తే కచ్చింతంగా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది. వారణాసిలో మా చెల్లి ప్రియాంకను నిలిపివుంటే..మోడీ ఓడిపోయేవారని రాహుల్ చేసిన వ్యాఖ్యలు అక్షరాల నిజం. అక్కడ ప్రియాంక నిలిచివుంటే పరిస్థితి మరోలా ఉండేది. రాహుల్ ఎక్కడా విజయం సాధించలేరని సాక్షాత్తు మోడీయే ప్రచారం చేసినప్పటికీ రాహుల్ గాంధీయే ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా ఇప్పుడు మోడీకి దీటుగా నిలబడ్డారు. గత పదేళ్ల కాలంలో ఏకచ్ఛత్రాధిపత్యం వహించిన ఎన్‌డిఎ ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో విపక్షాల గొంతు వినిపించకుండా, చర్చకు అవకాశం ఇవ్వకుండా కర్రపెత్తనంతో వ్యవహరించి బుల్‌డోజ్‌లా దూసుకుపోయింది. ఈ నేపథ్యంలో గత లోక్‌సభలో బిల్లులు ప్రవేశపెట్టి ఏకపక్షంగా పాస్ చేయించుకున్నారు. ఎన్‌డిఎ మందబలంతో ఆమోదం పొందగలిగాయి. కొన్ని ప్రాంతీయ పార్టీలు భయంతో మద్దతు ఇచ్చాయి. ఇదంతా విపక్షాల గొంతు వినిపించకుండా చేసినవే నన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అలాంటి దూకుడు పని చేయదని మోడీ గుర్తించాలి. తన వైఫల్యాలే కాంగ్రెస్‌కు ఊపరి పోశాయని గుర్తించాలి. అవతలి పక్షం ఇప్పుడు బలంగా ఉంది. ఎన్‌డిఎ పసక్షాల ఎంపి లంతా తలచుకుంటే మోడీ ఖేల్ ఖతమని గుర్తించాలి. పార్లమెంట్ అంటేనే ప్రజల సమస్యలపై చర్చించడం అన్న విధానానికి తూట్లు పొడిచారు. వాజ్‌పేయ్, అద్వానీల హయాంలో పార్లమెంటులో ప్రజాస్వామ్య బద్ధంగా చర్చలు సాగేవి. బిల్లులపై చర్చించేవారు. ఎందుకు బిల్లుల అవసరముందో చెప్పేవారు. కానీ మోడీ పదేళ్ల ప ఆలనలో ఒక్క బిల్లుపైనా చర్చించలేదు. వచ్చేనెల పార్లమెంట్ సమావేశాల్లో ఇక మోడీ ద్వయం హుందాగా వ్యవహరించి, విపక్షాలకు చర్చ చేసే అవకాశం ఇవ్వాలి. తమ పాతపద్ధతులను, వాసనలు వదులుకుని పార్లమెంట్‌కు రావాల్సి ఉంటుంది. సభలో ఏకాభిప్రాయంతో ఆచితూచి ముందుకెళ్లక తప్పదు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ముందు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల సమస్యలు, రైతుల సమస్యలు సవాలుగా ఉంటున్నాయి. వీటిని పరిష్కరించవలసి ఉంటుంది. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, పశ్చిమ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలను పీడిస్తున్న వ్యవసాయ సంక్షోభం కేంద్రం పరిష్కరించడం తక్షణ కర్తవ్యం. వ్యవసాయ రంగంలో అనుభవం సంపాదించిన శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధిశాఖల మంత్రిగా కేంద్రం నియమించి మంచి పనిచేశారు చౌహాన్ మధ్యప్రదేశ్‌లో వ్యవసాయ రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించగలిగారు. కేంద్రం కీలకమైన శాఖలను తన పాత మంత్రులకే అప్పగించి సంకీర్ణంలో భాగస్వాములైన మిత్ర పక్షాలకు మొక్కుబడి శాఖలిచ్చి బుజ్జగించింది. మిత్ర పక్షాలు కూడా దీనికి కట్టుబడక తప్పడం లేదు. ప్రాధాన్యమైన శాఖల కోసం మిత్రపక్షాలు డిమాండ్ చేసే అర్హత ఉన్నప్పటికీ, తమ మీద ఉన్న ఒత్తిళ్ల కారణంగా ఈ పార్టీలన్నీ కేంద్రసాయం కోసం ఆధారపడక తప్పడం లేదు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఆంధ్రను ఆర్థిక అవసరాలు తీవ్రంగా ఉన్న దశలో స్వీకరిస్తున్నారు. రాజధాని నిర్మాణానికి, పథకాల అమలుకు కేంద్రం ఆర్థిక చేయూత తప్పనిసరి ఇక బీహార్ సిఎం నితీశ్ కుమార్ పరిస్థితి కూడా ఇంతే. బీహార్ రాష్ట్రం కూడా అనేక పథకాలకు ఆర్థిక సాయం కోసం కేంద్రం వైపు చూస్తోంది. మోడీ కూడా ఈ అవకాశాలను కాదనలేరు. కొత్త ప్రభుత్వం మనుగడ సాగించడానికి ఎప్పటి కప్పుడు ఏకాభిప్రాయ సాధనే అత్యవసరమవుతుంది. నోట్ల రద్దు, వ్యవసాయ బిల్లుల అమలు కోసం అప్పుడు పార్లమెంట్‌లో అంతగా చర్చ సాగలేదు. యూనిఫారం సివిల్ కోడ్, లేదా వన్ నేషన్, వన్ ఎలక్షన్ వంటి వివాదాస్పద అంశాలు సులభంగా చర్చకు రాలేదు. ఇప్పుడు విపక్షాల బలం గట్టిగానే ఉంది. ప్రధాని మోడీ పార్లమెంట్‌లో ఏ బిల్లుపైనా ఆమోదం సాధించాలంటే చర్చించి ఏకాభిప్రాయం సాధించడం కానీ లేదా స్థాయీ సంఘానికి పరిశీలనకు పంపించడం కానీ చేయక తప్పదు. అలాగే ఎన్‌డిఎ పక్షాలను కాదని అడుగు వేసే పరిస్థితి లేదు. అందువల్ల ఆచితూచి అడుగేయాలి. అలాగే ఇప్పుడంతా రాజీ రాజకీయాలు నడుస్తు న్నాయి. నేతలు తమ రాజకీయ వ్యూహాలకు పదను పెడుతున్నారు. ఒకప్పుడు ప్రతిపక్ష రాజకీయాలలో కీలక పాత్ర పోషించడంతో పాటు, ఎన్డీఏలో కూడా కీలక భాగస్వామిగా ఉండి, వాజపేయి ఏడేళ్లపాటు ప్రధానిగా ఉన్న సమయంలో ఎన్డీఎ కన్వీనర్‌గా ఉన్న చంద్రబాబు నాయుడు ఇప్పుడు రాజకీయంగా బలపడ్డార నే చెప్పాలి. జాతీయ స్థాయిలో బిజెపి చతికిలపడడంతో చంద్రబాబుకు కలసి పనిచేసే అవకాశం దక్కడం గమనార్హం. దీంతో మోదీ మళ్లీ ప్రధాని కావడంతో ఆయన ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్నారు. ఓ రకంగా చెప్పాలంటే చంద్రబాబు జాతీయ రాజకీయాల్లో మళ్లీ అడుగు పెట్టారనే చెప్పాలి. నితీశ్ కుమార్, చంద్రబాబు, చిరాగ్ పాశ్వాన్, అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండేలు బలంగా ఉన్నారు. ఈ కారణంగా మోడీ దేశహితం కోసం, ప్రజాసంక్షేమం కోరి నిర్ణయాలు తీసుకోవాలి. ఉమ్మడి నిర్ణయాలే అసవరం అవుతాయి. కలసి సాగాల్సిన సమయంలో పార్లమెంటులో ప్రజాస్వామ్యయుతంగా ఉండాల్సిందే.స్థానిక పరిస్థితులను బట్టి కాంగ్రెస్, బీజేపీతో సర్దుబాటు చేసుకోవడం ప్రాంతీయ పార్టీలకు కొత్త కాదు. అయితే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఏర్పడ్డ టిడిపిని కాంగ్రెస్‌తో జతకట్టేందుకు గతంలో చంద్రబాబు వెనకాడ లేదు. అయితే ఇక్కడ బిజెపి కూడా తన రాజకీయ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాజకీయాలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడున్న పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వ సహకారం లేకుండా ముందుకు కదలని పరిస్థితి ప్రభుత్వానికి ఉంది. ప్రాంతీయ పార్టీలు రాష్ట్రాల అవసరాల కోసం ఎవరితోనైనా జతకడతారు. అందువల్ల మోడీ జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది.

# స్పీకర్ పదవిపై అంతా గుంభనం

**పార్లమెంట్ సమావేశాల ముందే స్పష్టత**

**విపక్షాలకు ఇచ్చేందకు సిద్ధంగా లేని బిజెపి**



న్యూఢిల్లీ,జూన్15((అక్షరంన్యూస్)

దేశ ప్రధానిగా మూడవసారి నరేంద్ర మోదీ మొత్తం 72 మంది మంత్రులతో కలసి ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. త్వరలోనే పార్లమెంట్ సమావేశాలు జరుగనున్న వేళ లోక్‌సభ స్పీకర్ ఎవరన్న చర్చ వస్తోంది. మంత్రివర్గ కూర్పు సమయంలో బిజెపి మహిళా ఎంపి పురందేశ్వరి పేరు చర్చకు వచ్చింది. కానీ ఎలాంటి చర్చా జరగడం లేదు. ఇప్పుడు రాజకీయ వర్గాల్లో సర్వత్రా వినిపిస్తున్న ఆసక్తికరమైన ప్రశ్న లోక్‌సభ స్పీకర్ ఎవరన్నదే. మోదీ ప్రభుత్వ ఏర్పాటులో కింగ్ మేకర్‌లుగా ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు,జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ఇద్దరూ లోక్‌సభ స్పీకర్ పదవిని ఆశిస్తున్నారంటూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడు తున్నాయి. అయితే అత్యంత కీలకమైన ఈ పదవిని ఇతరులకు ఇచ్చేందుకు బీజేపీ ముందుకు రాకపోవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గతంలో ఎన్‌డిఎ హయాంలో వాజ్‌పేయ్ ప్రధానిగా ఉన్న సమయంలో జిఎంసి బాలయోగి స్పీకర్‌గా ఉన్నారు. అయితే అప్పటికీ ఇప్పటికీ రాజకీయాలు మారాయి. ఇప్పుడు ఇతర పార్టీలకు స్పకీర్ పదవి ఇస్తే బిజెపి పట్టు కోల్పోతుందన్న వాదన ఉంది. భారత రాజ్యాంగం ప్రకారం లోక్‌సభ తొలి సమావేశానికి ముందు స్పీకర్ పదవి ఖాళీగా ఉంటుంది. అయితే భారత రాష్ట్రపతి ప్రొటెం-స్పీకర్‌ను నియమిస్తారు. కొత్త ఎంపీల చేత ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయిస్తారు. అనంతరం సభలో సాధారణ మెజారిటీతో లోక్‌సభ స్పీకర్‌ను ఎన్నుకోవాల్సి ఉంటుంది. స్పీకర్ ఎన్నికకు ప్రత్యేక నిబంధనలు ఏవీ లేకపోయినా.. రాజ్యాంగం, పార్లమెంటరీ రూల్స్‌ను దృష్టిలో ఉంచుకొని స్పీకర్ ఎన్నికను నిర్వహించాలి. గత రెండు లోక్‌సభల్లో బీజేపీకి స్పష్టమైన అధికారం ఉండడంతో తొలిసారి సుమిత్రా మహాజన్, ఈతరవాత ఓం బిర్లా సాధారణ మెజారిటీతో ఎన్నికయ్యారు. ఇప్పుడు ప్రభుత్వంలో కీలకంగా ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్ ఇద్దరూ రాజకీయ అనుభవజ్ఞులు. సంకీర్ణ సర్కారు నిర్వహణలో దిట్టలు. రాజకీయ సంక్షోభాల సమయంలో స్పీకర్ పదవి ఎంతటి కీలకమైనదో బాగా అవగాహన ఉన్న నేతలు. సంకీర్ణ ప్రభుత్వాల్లో స్పీకర్ పదవి కీలకమైనదిగా రాజకీయ విశ్లేషకులు చెబుతుంటాయి. ఈ విషయాన్ని గ్రహించే ఇద్దరూ లోక్‌సభ పదవిని కోరుతున్నారు.

స్పీకర్ విలువపై బాగా అవగాహన కల్పించేలా గత రెండేళ్లుగా పలు రాష్ట్రాల్లో పాలక పక్షంలో తిరుగుబాట్లు వచ్చిన విషయం తెలిసిందే. అంతర్గత తిరుగుబాట్లు పార్టీల్లో చీలికలకు దారితీసిన పరిస్థితులు.. ప్రభుత్వాలు కుప్పకూలిన విషయాలు విదితమే. ఇటువంటి సందర్భాలలో స్పీకర్ పదవి చాలా కీలకంగా మారుతుంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం చట్టం కింద సభ్యులపై అనర్హత వేటు వేసే శక్తిమంతమైన హక్కు సభాపతికి ఉంటుంది. ఈ మేరకు స్పీకర్‌కు సంపూర్ణ అధికారం ఉంటుంది. మరోవైపు తన పార్టీని విచ్ఛిన్నం చేసేందుకు బీజేపీ ప్రయత్నిచ్చిందంటూ గతంలో నితీశ్ కుమార్ ఒకసారి ఆరోపించారు. అటువంటి పరిస్థితుల్లో స్పీకర్ పదవి చక్కటి అస్త్రమని భావిస్తుంటారు. ఈ కారణంగానే కింగ్‌మేకర్‌లుగా టీడీపీ, జేడీయూ పార్టీలు అత్యంత వ్యూహాత్మకంగా లోక్‌సభాపతి స్థానాన్ని ఆశిస్తుండ వచ్చునని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. పార్లమెంటరీ వ్యవస్థలో లోక్‌సభ స్పీకర్ పదవి చాలా కీలకమైనది. సభను నడిపే వ్యక్తిగా స్పీకర్ పార్టీలకతీతంగా పారదర్శకంగా వ్యవహరించాలి. ఒక నిర్దిష్ట పార్టీకి చెందిన వ్యక్తే అయినప్పటికీ స్పీకర్‌గా ఎన్నికైన తర్వాత మాత్రం అన్ని పార్టీలను సమానంగా చూడాలి. సభలో అందరికీ సమాన అవకాశాలు ఇవ్వాలి. నాలుగో లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికైన తర్వాత కాంగ్రెస్ దిగ్గజం నీలం సంజీవ రెడ్డి పారదర్శకంగా నడుచుకునేందుకుగానూ ఏకంగా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఆ తర్వాత ఎవరూ ఈ విధంగా తమ పార్టీలకు రాజీనామా చేయలేదు. అయితే పీఏ సంగ్మా, సోమనాథ్ ఛటర్జీ, మీరా కుమార్ వంటి ఇతర మాజీ స్పీకర్లు అధికారికంగా పార్టీకి రాజీనామా చేయకపోయినప్పటికీ తాము సభకు సంబంధించినవారమని, పార్టీకి చెందిన వ్యక్తులం కాదని తెగేసి చెప్పారు. కాగా 2008లో లోక్‌సభ స్పీకర్ విషయంలో ఆసక్తికరమైన పరిణామాం జరిగింది. యూపీఏ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం సందర్భంగా పార్టీ సూచనలను పట్టించుకోలేదనే కారణంగా నాటి స్పీకర్ సోమనాథ్ ఛటర్జీని సీపీఎం పార్టీ నుంచి బహిష్కరించింది. ఈ క్రమంలో స్పీకర్ పదవి అవకాశం వచ్చినప్పుడు బలంగా ఉంటుంది. అందుకే సంకీర్ణ సమయాల్లో ఇది చాలా ముఖ్యం. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక కొత్తగా ఎన్నికైన లోక్‌సభ సభ్యుల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నిక కోసం

పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమవుతుంది. ఈ ప్రత్యేక సమావేశాలు జూన్ 24న ప్రారంభమై జులై 3న ముగుస్తున్నాయి. తొలి రెండు రోజులు కొత్త ఎంపీల ప్రమాణ స్వీకారంతోనే సరిపోతుంది. మొత్తం 543 మంది సభ్యులతో ప్రొటెం స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు. సభలో సీనియర్ సభ్యుడిని రాష్ట్రపతి ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తారు. 18వ లోక్‌సభకు ఎన్నికైన సభ్యుల్లో మధ్యప్రదేశ్‌లోని తికంగఢ్ స్థానం నుంచి బీజేపీ తరఫున గెలుపొందిన వీరేంద్ర కుమార్, కేరళకు చెందిన కాంగ్రెస్ ఎంపీ కొడిక్కున్నిల్ సునీల్ సీనియర్ సభ్యులుగా ఉన్నారు. ఇద్దరూ 8 పర్యాయాలు లోక్‌సభకు గెలుపొందారు. అయితే వీరిలో వీరేంద్ర కుమార్‌ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకున్నందున కాంగ్రెస్ సభ్యుణ్ణి ప్రొటెం స్పీకర్‌గా తీసుకుంటారా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. జూన్ 26న లోక్‌సభ స్పీకర్ ఎన్నికల జరగనుంది. ఈ పదవి కోసం రేసులో పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీగా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరి పేరు రేసులో వినిపిస్తోంది. కేంద్ర మంత్రివర్గంలో ఆమెకు చోటు కల్పించలేదు కాబట్టి 'నారీశక్తి' నినాదంలో భాగంగా ఆమెకు స్పీకర్ పదవి కట్టబెట్టే అవకాశం ఉందన్న విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే అనూహ్య నిర్ణయాలు తీసుకునే మోదీ-షా ద్వయం ఈసారి స్పీకర్‌గా ఎవరికి అవకాశం కల్పిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

## హత్నూర మహిళా గ్రామైక్య సంఘానికి రాష్ట్ర స్థాయి అవార్డు




జూన్ 14. (అక్షరంన్యూస్)

మండల కేంద్రమైన హత్నూర గ్రామైక్య మహిళ సంఘానికి బ్యాంకు లింకేజ్(మెట్రో ఉదయం):కజీ రికవరీలో 100% సాధించడంతో రాష్ట్రస్థాయి అవార్డును మంత్రి సీతక్క అందించారు. శనివారం హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో హత్నూర గ్రామైక్య సంఘంకు రాష్ట్ర స్థాయిలో మూడు అవార్డులను మంత్రి సీతక్క, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి సందీప్ కుమారి సుల్తాని అవార్డులను అందజేశారు . .2023 -24 సంవత్సరంలో గ్రామ సంఘానికి 99 లక్షలు బ్యాంకు లింకేజీ టార్గెట్ ఉన్నప్పటికీ 4 కోట్ల 3 లక్షల రూపాయలను బ్యాంకు లింకేజీ ద్వారా మహిళా సంఘాలకు రుణాలు ఇప్పించదాంతో పాటు పూర్తిస్థాయిలో 100% రికవరీ కట్టించరూ. దీంతో రాష్ట్రస్థాయిలో సిసి మహేష్, వివో గొల్ల లక్ష్మయ్య కు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవార్డులను అందజేశారు

## బడ్జెట్ పద్దులపైనే అందరి దృష్టి

**సంకీర్ణంలో కేటాయింపులపై సర్వత్రా చర్చ**

**నిర్మలమ్మ ఏకపక్ష నిర్ణయాలకు కాలం చెల్లినట్లే**



న్యూఢిల్లీ,జూన్15((అక్షరంన్యూస్)

వరుసగా మూడోసారి కొలువుదీరిన మోదీ సర్కార్, ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌పై కసరత్తు ప్రారంభించింది. త్వరలో ప్రారంభమయ్యే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కాకుండా.. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ కసరత్తులో భాగంగా నార్త్‌బ్లాక్‌లోని ఆర్థిక శాఖ కార్యాలయంలో సందర్శకుల ప్రవేశంపై ఆంక్షలు ప్రారంభమయ్యాయి. సాధారణంగా ప్రతి ఏటా బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రవేశపెడుతారు. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన 'ఓటాన్ అకౌంట్' బ్జడెట్ మాత్రమే ప్రవేశపెట్టాల్సి వచ్చింది. ఇది ఎన్నికలు ముగిసి, కొత్త ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే వరకు మాత్రమే అమల్లో ఉంటుంది. ఎన్నికల తర్వాత వచ్చే ప్రభుత్వానికే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే అధికారం ఉంటుంది. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ గెలుపొంది సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే 2014, 2019 మాదిరిగా బీజేపీకి సొంతంగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజారిటీ రాలేదు. గత రెండు పర్యాయాలు తాము కోరుకున్న రీతిలో బడ్జెట్‌ప్రవేశపెడుతూ వచ్చిన మోదీ సర్కారు, త్వరలో ప్రవేశపెట్టనున్న పూర్తిస్థాయి బడ్జెట్‌పై గుత్తాధిపత్యం కొనసాగిస్తుందా లేక మిత్రపక్షాల డిమాండ్లకు చోటిస్తుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. కొత్త ప్రభుత్వంలోనూ కీలకమైన ఆర్థిక శాఖ మంత్రిగా నిర్మల సీతారామన్‌ను కొనసాగిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్ణయం తీసుకున్నారు. ఆర్థికశాఖ మంత్రిగా ఆమె ఇప్పటికే 6 పర్యాయాలు బడ్జెట్ ప్రవేశపెట్టారు. బడ్జెట్ రూపకల్పన సందర్భంగా వివిధ వర్గాలతో సమావేశాలు నిర్వహించడం, వారి ఆకాంక్షలను తెలుసుకుని తదనుగుణంగా బడ్జెట్ తయారుచేయడం ఆనవాయితీ. ఆ ప్రకారం రైతు సంఘాల నుంచి వ్యాపారవర్గాల వరకు అందరినీ కలుస్తుంటారు. ప్రస్తుతం ఆ పక్రియ మళ్లీ మొదలైంది. అయితే బడ్జెట్‌పై కోటి ఆశలతో ఎదురుచూసేది మాత్రం వేతన జీవులే. రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడి సంపాదించిన సొమ్ములో ఆదాయపు పన్ను రూపేణా కేంద్ర ప్రభుత్వం ముక్కుపిండి వసూలు చేయడంతో పాటు పరోక్షంగా అనేక రూపాల్లో పన్నుల దాడికి గురవుతుంటారు. వందలు, వేల కోట్లు ఆర్జించే వ్యాపార, పారిశ్రామిక వర్గాల్లో చాలా వరకు తప్పుడు లెక్కలు చూపించి పన్ను ఎగవేస్తుంటారు. ఈ పరిస్థితుల్లో సామాన్య వేతన జీవులు ప్రభుత్వం తమపై మోపుతున్న పన్ను భారాన్ని తగ్గిస్తుందా అని ఆశగా ఎదురుచూస్తుంటారు. ఇప్పటికే 6 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్‌పై వేతన జీవులకు సదభిప్రాయం లేదు. ఈసారైనా తమపై కరుణచూపి పన్ను శ్లాబుల్లో మార్పుల రూపంలోనో.. లేక పన్ను మినహాయింపుల రూపంలోనో ఊరట కల్గిస్తారా అని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇదే మాదిరిగా వ్యవసాయ, వ్యాపార, తయారీ రంగాలవారు కూడా ఈ బ్జడెట్ ద్వారా తమకు లభించే ప్రోత్సాహకాలు, పన్ను రాయితీల గురించి ఎదురు చూస్తుంటారు. దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలంటే ప్రభుత్వం వద్ద దండిగా నిధులుండాలి. ప్రభుత్వ గడించే ఆదాయంలో పన్నులు, సుంకాల రూపంలోనే ఎక్కువగా ఉంటుంది. పన్ను రేట్లు తగ్గిస్తే ఆదాయం తగ్గుతుంది. ఆదాయం తగ్గితే అభివృద్ధి తగ్గుతుంది. కాబట్టి ఇదొక అంతులేని కథలా కొనసాగుతుంది.మరోవైపు లోక్‌సభతో పాటు రాజ్యసభ 264వ సెషన్ జూన్ 27 నుంచి ప్రారంభమవుతుంది. అంటే లోక్‌సభ తొలి రెండు రోజులు సభ్యుల ప్రమాణ స్వీకారం, మూడో రోజు స్పీకర్ ఎన్నిక పూర్తిచేసిన తర్వాత రాజ్యసభ మొదలవుతుంది. అదే రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం ఉంటుందని పార్లమెంట్ వర్గాలు వెల్లడించాయి. ప్రతియేటా బడ్జెట్ సమావేశాల్లో ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం ఉంటుంది. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగించారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లోనే రాష్ట్రపతి ప్రసంగం ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ప్రసంగం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఏం చేయదల్చుకుందో చెప్పే ప్రయత్నం చేస్తుంది.

## కామారెడ్డి జిల్లా రక్తదాతలు దేశానికే ఆదర్శం

**- ఉత్తమ రక్తదాతలకు అవార్డులను అందజే సిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందూప్రియా రెడ్డి**



**కామారెడ్డి జిల్లా/కామారెడ్డి/ఎల్లారెడ్డి/జూన్ 15/అక్షరం న్యూస్:** ప్రపంచ రక్తదాతల ది నోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్కే డిగ్రీ పీజీ కళాశాల లో అత్యధిక సార్లు రక్తదానం చేసి న రక్తదాతలకు కామారెడ్డి రక్తదాతల స మూహం ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ ఐ విఎఫ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వ ర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చే శారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందూ ప్రియారెడ్డి హాజరయ్యారు ఈ సం దర్భంగా మాట్లాడుతూ 2007లో కామారె డ్డి రక్తదాతల సమూహాన్ని ఏర్పాటుచేసి17 సంవత్సరాలుగా ఆపదలో ఉన్నవారికి రక్త దానం చేస్తూతలసేమియా చిన్నారులకో సం రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్న డా క్టర్ బాలు ను అభినందించారు,అత్యధిక సార్లు రక్తదానం చేసిన రక్తదాతలు నిజమై న సమాజసేవకులని కొనియాడుతూ వారి సేవలు వెలకట్టలేనివవి అన్నారు సంవత్స ర కాలంలోనే 2306 యూనిట్ల రక్తాన్ని సేక రించి ఇండియా బుక్ రికార్డులో నమోదు కావడం కామారెడ్డి జిల్లాకే గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్కే విద్యా సంస్థల సీఈవో జైపాల్ రెడ్డి రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్న కామారెడ్డి రక్తదాతల స మూహ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్ ఐవి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు మొహమ్మద్ జమీల్ అహ్మద్ పుట్ల అనిల్ ఎర్రము చంద్ర శేఖర్ వెంకటరమణమోతే రాజి రెడ్డి అంజ ల్ రెడ్డి మునిసిపల్ కౌన్సిలర్ సుగుణమ్మ రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ స్మశాన వాటికలో వెంటనే అభివృద్ధి పనులను చేపట్టాలి

**- కమిషనర్‌కు వినతి పత్రం అందించిన మాదిగ కుల పెద్దలు కుక్క నారాయణ**



**పెద్దపల్లి టౌన్ జూన్ 15 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణంలో అత్యంత పాపులేషన్ కలిగి ఉన్న మాదిగ స్మశాన వాటికలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని మాదిగ కుల పెద్దలు కుక్క నారాయణ పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ కు శనివారం రోజున వినతి పత్రం అందించారు మాదిగ స్మశాన వాటికలో ముళ్లపదలు పిచ్చి మొక్కలు పెరిగాయి అలాగే డ్రైనేజీ నీరు స్మశాన స్మశాన వాటికలోకి రావడంతో స్మశాన వాటిక బురదమయమై దుర్వాసన విరజివ్వడంతో స్మశాన వాటికలోకి వెళ్లాలంటే అనేక ఇబ్బందులకు గురవుతున్నామని కమిషనర్ కు లేఖలో వివరించారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అత్యంత విస్తీర్ణం కలిగి ఉన్న దళితుల స్మశాన వాటికలో అభివృద్ధి పనులను వెంటనే చేపట్టి దహన సంస్కారాల అనంతరం మహిళలకు ప్రత్యేక స్థానాల గదులను నిర్మించి రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటి పూల మొక్కలను ఏర్పాటు చేసి నిలిచిపోయిన స్మశాన వాటిక అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కి వినతి పత్రం అందించి స్మశాన వాటిక లో ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించారు వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ మరో రెండు మూడు రోజుల్లో స్మశాన వాటికను పర్యావేక్షించి అభివృద్ధి చేపడుతానని హామీ ఇవ్వడంతో మాదిగ కుల పెద్దలు కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బొంకూరి నర్సయ్య కుక్క శ్రావణ్ కుక్క శ్రీకాంత్ కుక్క విజయ్ కుక్క నికేష్ లు తదితరులు ఉన్నారు.

## డ్రగ్ ఇన్స్పెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కేమిస్ట్ డ్రాగిస్ట్ సభ్యులు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 15 అక్షరం న్యూస్:** పెద్దపెల్లి జిల్లా(డి ఐ ) డ్రగ్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన పి శ్రవణ్ కుమార్ ను శనివారం జిల్లాలోని కెమిస్ట్ డ్రాగిస్ట్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్, కార్యదర్శి రాజేందర్, కోశాధికారి సతీష్, ఉపాధ్యాషులు బొద్దుల జెగదీశ్వర్ రామగిరి మండలం తరుపున అధ్యక్షులు బాపు సూచన మేరకు కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి కిరణ్ సీనియర్ సభ్యులు, మిగతా మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల జిల్లా అధ్యక్షునిగా పిట్టల రవీందర్, ఉపాధ్యక్షుడిగా పెసరు కుమార స్వామి ముదిరాజ్‌ల ఏకగ్రీవ ఎన్నిక



**కరీంనగర్,సైదాపూర్,జూన్15(అక్షరం న్యూస్):** కరీంనగర్ జిల్లా మత్స పారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికల కొరకు, కరీంనగర్ జిల్లా మత్స్యశాఖ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రంలో నామినేషన్ల ప్రక్రియ నిర్వహించగా11మంది డైరెక్టర్లకు గాను11అప్లికేషన్ రావడంతో 11 మంది డైరెక్టర్లను ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి చెరుకు మనోజ్ కుమార్ తెలిపారు. ఎన్నికైన అధ్యక్షులు ఉపాధ్యక్షులకు,డైరెక్టర్లకు ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ నియామక పత్రాలను అందజేశారు. అధ్యక్షులుగా పిట్టల రవీందర్ ముదిరాజ్(బద్దిపల్లి), ఉపాధ్యక్షులుగా మండలంలోని(వెన్నంపల్లి) లస్మన్నపల్లి గ్రామానికి చెందిన పెసరు కుమారస్వామి ముదిరాజ్, డైరెక్టర్లుగా మోటం వెంకటేష్ ముదిరాజ్ (వీణవంక), పప్పు సమ్మయ్య ముదిరాజ్ (అన్నారం), గుండ కుమార్ ముదిరాజ్ (గట్టుబుత్కూర్), గొడుగు సమ్మయ్య ముదిరాజ్ (చెల్పూర్), అరిగే ప్రభాకర్ ముదిరాజ్ (ముత్తారం),బోల్ల సుధాకర్ ముదిరాజ్ (జమ్మికుంట),జక్కుల బాబు ముదిరాజ్ (ముదిమాణిక్యం) భాష వేణి శ్రీనివాస్ ముదిరాజ్ (వన్నారం), రేగుల రాజేందర్ ముదిరాజ్ (ఆచంపల్లి),అధ్యక్షులు గా ఎన్నికైన పిట్టల రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ..అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు డైరెక్టర్లకు,మత్సకారులకు కృతజ్ఞతలు తెలుపుతూ మత్స్యకారుల అభివృద్ధి కొరకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్డీఓ విజయ కిరణ్ కర్, మంజుల, అధికారులు,మత్స్యకారులు పాల్గొన్నారు.

# రెవిన్యూ అధికారుల అండదండలతో నల్లమట్టి అక్రమ రవాణా

**- పట్టించుకోని శివ్వంపేట తాసిల్దార్**



**మెదక్ బ్యూరో శివ్వంపేట, జూన్ 15 (అక్షరం న్యూస్):** శివ్వంపేట శివారులోని నాగ చెరువు నుండి అక్రమ మట్టి రవాణా మండల కేంద్రమైన శివ్వంపేటకు మండల కేంద్రమైన శివ్వంపేటకు కూత వేటు వైపు చూడకు దూరంలో ఉన్న గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నాగ చెరువు నుండి గత మూడు నాలుగు రోజుల నుండి పెద్ద ఎత్తున నల్లమట్టి రవాణా చేస్తున్న రెవెన్యూ అధికారులు అటువైపు చూడకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ఇప్పటివరకు వందలాదిగా ట్రాక్టర్లు ద్వారా నల్ల మట్టిని గూడూరు గ్రామానికి చెందిన ఒక వ్యాపారి పర్మిషన్ ఉందంటూ దబాయిస్తూ రెవెన్యూ అధికారులను కలుస్తూ ధైర్యంగా మట్టిని తరలించడం ఎంతవరకు సమంజసమని గూడూరు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు .నాగ చెరువులో పెద్ద పెద్ద గోతులు గోతులుగా మారి ప్రమాదకరంగా ఉందని రైతులంటున్నారు. విషయం రెవెన్యూ అధికారులకు తెలిసిన పట్టించుకోకపోవడం వెనుక అనేక సందేహాలు వినిపిస్తున్నాయి రెవెన్యూ అధికారులు కలిసిన తర్వాత గూడు గ్రామానికి చెందిన వ్యాపారి తన పొలంలోకి మట్టి కావాలని చెబుతూ మరో భవంతి కోసం మట్టిని వాడుతున్నట్టు తెలుస్తుంది ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు సిబ్బంది పనితీరు ఎలా ఉందో జిల్లా అధికార యంత్రాంగం విచారణ జరిపితే తెలుస్తుందని రైతులు అంటున్నారు ఈ అక్రమణాల మట్టి ఇలాగే తరలిస్తే తహసిల్దార్ తో పాటు రెవెన్యూ సిబ్బందిని నిలదీసే అవకాశాలు కనిపిస్తున్నాయి శివంపేట రెవెన్యూ కార్యాలయం అవినీతి కార్యక్రమాలకు అడ్డగా నిలుస్తుంది అని పలువురు ఆరోపిస్తున్నారు ఈ విషయంపై శివ్వంపేట తాసిల్దారును వివరణ కోరితే సమాధానం చెప్పడానికి దాటవేస్తున్నారు నాగ చెరువు నుండి నల్లమట్టిని అక్రమంగా తరలిస్తే గూడూరు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆందోళన చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇప్పటివరకు అక్రమంగా తరలించే నల్ల మట్టిని జిల్లా అధికార యంత్రాంగం త్వరలో ఆధీనంలోకి తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. తీసుకుని అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఆర్టీసీ బస్ సర్వీసులు సంఖ్య పెంచాలి...



**మహబూబాబాద్ /గార్ల /జూన్ 15/అక్షరం న్యూస్:** నిత్యం వివిధ పనులకు వెళ్లే ప్రయాణికులకు బస్ సర్వీసుల సరిపడా బస్ సర్వీస్ లు లేక ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు ప్రజల రవాణా సౌకర్యం దృష్టిలో పెట్టుకొని టి.జి ఆర్ టి సి, బస్ సంఖ్య పెంచి సర్వీసు లను నడపాలని ప్రజలు, చిరు వ్యాపారాలు, ప్రయాణికులు కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు మంచి పథకమె అయినప్పటికీ ప్రజలకు సరిపడా సర్వీస్ లు పెంచకుండా ప్రయాణికులను ఇబ్బందులగురి చేసి మహా లక్ష్మి పథకం మహిళకు దూరం చేసే విదంగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు అధిక సంఖ్య లో గడప దాటి ఇప్పుడిప్పుడే స్వయకృతంగా తమ పనులు రీత్యా బయటకు వస్తున్నారని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా స్కూల్, కాలేజ్ లు ప్రారంభం కానున్నాయి దీంతో స్కూళ్లకు కాలేజీలు, కార్యాలయాలు ప్రజలు ఉద్యోగస్తులు మ ప్రయాణికులు బస్సుల కోసం గంటల సమయం వేచి చుసిన బస్సులు కిక్కిరిసి పోవడం తో తమ గమ్యాలు సమయానికి హాజరు కాలేక పోతున్నారని అంటున్నారు.బస్ ప్రయాణం లో కిక్కిరిసి ప్రయాణికులు ఉండటం కారణంగా సడెన్ బ్రేక్స్ వేసినప్పుడు ఒకరి మీద ఒకళ్ళు పడి ఇంటర్నల్ దెబ్బలు తగిలి ప్రమాదల బారిన పడుతున్నారు. బస్సులు సమయానికి రాక బస్సు వచ్చినా కనీసం నిల్చొనే స్థలమైనా ఉండక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రయాణికులు చెపుతున్నారు.ప్రయాణికుల సంఖ్య కి అనుగుణంగా బస్ ల సంఖ్య పెంచాలని ప్రతి ఊరుకి పల్లెవెలుగు బస్ సర్వీస్ లు నడపాలని ప్రభుత్వానికి ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి







**- వేతనాలు చెల్లించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తాం...**
**- సిఐటియు నేతలు చాగంటి వెంకటయ్య, కుంట ఉపేందర్...**
**- సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా...**

**మహబూబాబాద్ /గార్ల /జూన్ 15/అక్షరం న్యూస్:** 18 నెలలుగా గ్రామపంచాయితీ సిబ్బందికి వేతనాలు చెల్లించకపోవడం దారుణమని వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని లేనియెడల పోరాటాన్ని ఉధృతం చేస్తామని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ హెచ్చరించారు.గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ వేతనాలు చెల్లించాలని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈధర్నా నుద్దేశించి వారు మాట్లాడుతూ, జిల్లాలో అనేక గ్రామపంచాయితీలల్లో గత 18 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని దీంతో కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా పలు అవస్థలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వేతనాల విడుదల పట్ల ప్రభుత్వం స్పందించింక పోతే వివిధ రూపాల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, మల్టిపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పిఆర్సీ పరిధిలోకి పంచాయితీ సిబ్బందిని తేవాలని, గత సమ్మె సందర్భంగా విడుదల చేసిన సర్క్యూలర్ లోని అంశాలకు విధి విధానాలు ప్రకటించి అమలు చేయాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేరుతో ఉన్న గుర్తింపు కార్డులు రద్దు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. అనంతరం డిపీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా నాయకులు సమ్మేట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న యూనియన్ జిల్లా కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి, సుధాకర్, మొయినుద్దీన్, లతీఫ్, వెంకన్న, యాకయ్య, జాన్ మియా, కనకలక్ష్మి, శిరీష, చంద్రకళ, వెంకటేశ్వర్లు, సురేష్, వీరన్న, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సాదాబైనామా దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

**- సాధాబైనామాకు పట్టాలివ్వని ప్రభుత్వం...**
**- సాదాబైనామా కింద కొనుగోలు చేసిన భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలి...**
**- ఏళ్ళతరబడి పెండింగ్ తో ఇబ్బందులు పడుతున్న రైతులు...**
**- రైతు బంధు, రైతు భీమా రాక ఇబ్బందుల్లో రైతన్నలు...**
**- పట్టా పాసు పుస్తకాలు లేక బ్యాంకు లోన్లు పొందలేకపోతున్న రైతులు...**
**- భూక్యా హరి నాయక్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి...**



**మహబూబాబాద్ /గార్ల /జూన్ 15/అక్షరం న్యూస్:** రాష్ట్రంలో తెల్ల కాగితంపై రాసుకొని భూములు కొనుగోలు చేసిన రైతుల గోస తిరడం లేదని, యేండ్ల సంధి ఎదురు చూస్తున్న సాదాబైనామా దరఖాస్తులను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించడంలేదని తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి భూక్యా హరి నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించాలని, సాదాబైనామాలకు పట్టాలివ్వాలని కోరుతూ తహసీల్దార్ రవీందర్ ను కలిసి డిమాడ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం భూక్యా హరి నాయక్ మాట్లాడుతూ, వ్యవసాయ భూముల కొనుగోలుకు సంబంధించిన సాధాబైనామాపై మాత్రమే ఉన్న ఒప్పందాలు చట్టబద్ధం కాకపోవడంతో పట్టాల పేరు మార్పిడి కోసం రైతులు ఏళ్ళతరబడి ఎదురు చూస్తున్నారని అన్నారు. సాధాబైనామా కింద కొనుగోలు చేసిన భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో రైతులు గతంలో తెల్ల కాగితాలపై ఒప్పందాలు చేసుకున్నారని సాధాబైనామాకు గతంలో చట్టబద్ధం కల్పించేందుకు ప్రభుత్వం దరఖాస్తుకు అవకాశం ఇవ్వగా, అవి వేల సంఖ్యలో ఉండటంతో రెవిన్యూ అధికారులు మాత్రం కొన్నిటికే పరిస్కారం చూపించారని అన్నారు. పట్టపాసుపుస్తకాలు లేక రైతుబంధు, రైతు భీమా పథకాలను, బ్యాంకు లోన్లను రైతులు పొందలేకపోతున్నారని అన్నారు. రాష్ట్రంలోని నూతన ప్రజా ప్రభుత్వం వెంటనే సాధాబైనామాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ప్రస్తుతం సాగులో ఉన్న వారికీ పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని, ప్రభుత్వం ఆవైపుగా ఆలోచన చేయాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం గార్ల మండల అధ్యక్షులు మాలోత్ శాంతి కుమార్, అజ్మీర వెంకన్న, సాయిరాం, రైతులు శ్రీనివాస్, రమేష్, యాదయ్య, పుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని దేశమంతా పంపిణీ చేయాలి

**- మహనీయుల జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి**
**- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 15(అక్షరం న్యూస్):** భారత రాజ్యాంగాన్ని దేశంలోని 28 రాష్ట్రాల్లో, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రతి ఇంటింటికి ఉచితంగా పంపిణీ చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని ముల్కనూర్ లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..చైనాలో, రష్యాలో అంబేద్కర్ విగ్రహాన్ని దేవుడిలా కొలుస్తున్నారని, బయటి దేశాల్లో అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ని ప్రపంచ విజ్ఞాన దినోత్సవం గా ప్రకటించిందని గుర్తు చేశారు. దేశంలోని ఇంటింటికి ఉచితంగా రాజ్యాంగాన్ని పంపిణీ చేసి దాని గొప్పతనాన్ని ప్రజలకు వివరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మహనీయుల జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చి, కాలగర్భంలో కలుస్తున్న దేశ చరిత్రను బ్రతికించాలన్నారు. మహనీయుల జీవిత చరిత్రలను, ఆశయాలను, ఆలోచనలను యువత ఆదర్శంగా తీసుకొని అనుసరించాలన్నారు. మన దేశ చరిత్రను భావితరాలకు అందించాలని, భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, బి సి నాయకులు వేముల జగదీష్, గిరిమల్ల చంద్రమౌళి, గంగారపు రవీందర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన



**ఓదెల/ పెద్దపల్లి జూన్ 15(అక్షరం న్యూస్):** ఓదెల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు శనివారం ఎన్జిసి శోధన ఎకో క్లబ్ ఓదెల ఆధ్వర్యంలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ నేపథ్యలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్.పి.హెచ్.ఎస్ ఓదెల ఎన్జిసి టీం తో ఓదెల నర్సరీ సందర్శించారు అక్కడ వివిధ రకాల మొక్కలను పరిశీలించి మేరీ లైఫ్ ఎన్విరాన్మెంటల్ లైఫ్. పర్యావరణ పరిరక్షణ గురించి విద్యార్థులకు అవగాహన నిర్వహించారు పర్యావరణ పరిరక్షణ అనేది మన జీవనశైలిపై ఆధారపడి ఉంటుంది. పాఠశాలలో మొక్కలను నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి పద్మ , మాజీ ఎస్ఎంసి చైర్మన్ ఈ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్/సైదాపూర్,జూన్15(అక్షరం న్యూస్):** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని ఢిల్లీలోనీ హోం మంత్రిత్వ శాఖ కార్యాలయంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ రాజకీయ ప్రస్థానం బిజెపి కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని,పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి సామాన్య కార్యకర్త నుండి కేంద్రమంత్రి స్థాయి వరకు బండి సంజయ్ కుమార్ రాణించడం సంతోషంగా ఉందని మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డితెలిపారు.బీజేపీ మండల శాఖ తరుపున శుభాకాంక్షలు తెలిపామన్నారు.

## అధిక పంట దిగుబడికి. ఎరువులతో సమానమైన జీలుగు విత్తనాలు వేయండి

**- వ్యవసాయ అధికారి ప్రకాష్**



**జ్యోతి నగర్ జూన్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** అధిక పంట దిగుబడి కోసం రైతులు తమ పొలాలలో జీలుగు విత్తనాలను వేయాలని రామగుండం వ్యవసాయ అధికారి ప్రకాష్ రైతులను కోరారు. శనివారం మేడిపల్లి రైతు వేదిక వద్ద మాట్లాడుతూ రైతుల కోసం జీలుగు విత్తనాలు స్థానిక మేడిపల్లి రైతు వేదిక వద్ద అందజేస్తున్నామని అన్నారు, 30 కిలోల జీలుగు విత్తనాల బ్యాగు రైతులకు సబ్సిడీ మీద1,116 రూపాయలకు అందజేస్తున్నామని అన్నారు, ఒక బస్తా విత్తనాలు రెండున్నర ఎకరాల పంట పొలాలకు సరిపోతుందని అన్నారు, జీలుగు విత్తనాలు నాటిన నుండి 45 రోజుల పెంచి దున్నడం వల్ల నాలుగు టన్నుల ఎరువులతో సమానంగా జీలుగు పంట మేలు చేస్తుందని అన్నారు. రైతులు వీటిని వినియోగించుకోవాలని కోరారు .

## మగ్దుంపూర్‌లో ఉచిత వైద్య శిబిరం




**మెదక్ బ్యూరో, శివ్వంపేట జూన్ 15 ( అక్షరం న్యూస్ ) :** శివ్వంపేట మండలం దొంతి గ్రామానికీ చెందిన ప్రముఖ వైద్యులు లైన్స్ క్లబ్ ఆఫ్ బాలానగర్ ఎలైట్ లయన్ డాక్టర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మండల పరిధిలోని మగ్దూంపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం శనివారం నాడు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించి పలు వ్యాధులకు చికిత్సలు చేయడం జరిగింది సుమారు 200 మందికి వైద్య సేవలు అందించారు ఈ సందర్భంగా డాక్టర్ వి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముందు ముందు ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తూ వైద్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా మగ్దూంపూర్ గ్రామస్తులు ప్రముఖ వైద్యులు సుబ్రహ్మణ్యం కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు లక్ష్మీ కాంతారావు, తాజా మాజీ సర్పంచ్ సోము అశోక్, కత్తి బిక్షపతి, జిట్టా రామకృష్ణ, అమీర్ ఖాన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిన్నారిపై అఘాయిత్యం, హత్య, బాధాకరం

**-నిందితుడిని బహిరంగంగా ఉరి తీయాలి**
**-ఇతర దేశాల్లో అమలు చేస్తున్న చట్టాలను మన దేశంలో అమలు చేయాలి**
**-నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ రాష్ట్ర కమిటీ మెంబర్ చంద్రశేఖర్**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 15 అక్షరం న్యూస్ :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో ఆరేండ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడి, హత్య చేసిన నిందితుని బహిరంగంగా ఉరితీయాలని. ఇకముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉంటాయని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ రాష్ట్ర కమిటీ మెంబర్ ఒడేటి చంద్రశేఖర్ అన్నారు. శనివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకువచ్చిన చిన్నారులపై, మహిళలపై అఘాయిత్యాలు ఆగడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం ఇలాంటి సంఘటనలు ప్రతిచోట జరుగుతూనే ఉన్నాయని అన్నారు. కామంతో కళ్ళు మూసుకొని వయసుతో సంబంధం లేకుండా అత్యాచారలకు పాల్పడడమే కాకుండా హతమార్చడం బాధాకరమని అన్నారు. పక్క దేశాల చట్టాలను మన దేశంలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. చిన్నారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, చిన్నారి కుటుంబానికి నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పక్షాన ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నాము అని . చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని ఒడేటి చంద్రశేఖర్ అన్నారు.

## కేవీపీ ని మర్యాదపూర్వకంగా కలిసిన పొదెం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జూన్ 15/ అక్షరం న్యూస్ :**సీనియర్ కాంగ్రెస్ నాయకులు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ముఖ్య సలహాదారులు కెవిపి రామచంద్ర రావు భద్రాచలం వచ్చిన సందర్భంగా శనివారం ఉదయం ఏఐసీసీ మెంబర్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య మర్యాదపూర్వకంగా వారిని కలిసి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించి గత వైభవాలు గురించి కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరాలా రవికుమార్, కాంగ్రెస్ పార్టీ భద్రాచలం మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు , సీనియర్ నాయకులు రౌతు నరసింహారావు , చింతిరాల సుధీర్ కుమార్,వరుణ్, వాసిరెడ్డి సాంబశివరావు , సుంకర శేషు, చర్ల కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళి , తడికల లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచ భూతాలే సృష్టి మూలాలు...

**- ప్రకృతే ప్రథమ గురువు...**
**- జీవం పుట్టుక, మనుగడకు గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశం అత్యంత అవసరం...**
**- పంచ భూతాలే పదార్థం, పదార్థమే యదార్థం, యదార్థమైనదే ప్రకృతి...**
**- విశ్వ జంపాల, న్యాయవాది మరియు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు...**



**మహబూబాబాద్ /గార్ల /జూన్ 15/అక్షరం న్యూస్:** విశ్వంలో జీవం పుట్టుక, మనుగడకు గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశం అత్యంత అవసరమని,ఈ ఐదింటిని పంచ భూతాలు అని పిలుస్తారని,పంచ భూతాలే సృష్టి మూలాలని,పంచ భూతాల ద్వారా ఏర్పడిన ప్రాణులు, పంచ భూతాల ద్వారా వచ్చిన వాటిని ఆహారంగా స్వీకరిస్తూ కొంతకాలం జీవించి, ఆతర్వాత తిరిగి పంచ భూతాలైన గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశంలోనే కలిసిపోతాయి. గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశం సర్వంతర్యామి. పంచభూతాలే పదార్థం, పదార్థమే యదార్థం, యదార్థమైనదే ప్రకృతి అని న్యాయవాది, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ జంపాల అన్నారు.గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశాల సమ్మిళితమే ప్రకృతి. గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశాల కలయికే మానవ దేహం. అన్ని ప్రాణుల కన్నా మనుష్యులు అత్యంత తెలివైన ప్రాణులు కావడంతో ప్రకృతిలోని అన్నింటిపై ఆధిపత్యం కలిగి పైచేయి సాధించారు. అదేక్రమంలో ప్రకృతి నియమాలను ఉల్లంఘించి మానవులు సృష్టిస్తున్న విధ్వంసానికి నిరంతరం భారీ మూల్యం చెల్లిస్తున్నారు. జీవ చక్రాన్ని అర్థం చేసుకుంటూ, ప్రకృతి నియమాలను పాటిస్తూ ప్రతి మనిషి మనిషిగా జీవించడానికి ప్రయత్నించాలి. గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశం మరియు వాటి ద్వారా లభించే వాటిని సరైన క్రమంలో సద్వినియోగం చేసుకుంటూ మానవీయ విలువలు పెంపొందించాలి. మానవీయ సంస్కృతిని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలి. పంచ భూతాల నుండి వచ్చిన మనిషితో సహా మరేవి శాశ్వతం కావు. పంచ భూతాలు మాత్రమే యదార్థమైనవి, శాశ్వతమైనవి. భూమి ఓర్పుతో ప్రేమను పంచుతుంది. గాలి నిరంతరం కదులుతూ చైతన్యాన్ని, ఉల్లాసాన్ని కలిగిస్తుంది. అగ్ని సాహసంతో మండుతూ వేడిని, వెలుగునిస్తుంది. ఆకాశం సమానతకు అద్దం పడుతుంది. నీరు స్వచ్ఛతను చాటుతుంది. ఒకప్పుడు మానవులు పంచ భూతాల ప్రకృతితో మమేకమవుతూ, వాటికి అనుగుణంగా తమ జీవన విధానాన్ని కొనసాగించారు. నేటి నాగరిక మానవులు అనాగారికంగా వ్యవహరిస్తూ ప్రకృతిలోని వనరులను ధ్వంసం చేస్తూ విధ్వంస సంస్కృతికి వారసులుగా మారుతున్నారు.

తోలి మానవులు ఆహారం లేదా అవసరాల కోసం ఇతర జీవులతో ఘర్షణ (విజాతి ఘర్షణ) పడేవారు. నేటి మానవులలో కొందరు అత్యాశతో కూడిన సంపద, ఆధిపత్యం, అధికారం కోసం సాటి మానవులతో విపరీతమైన ఘర్షణ (సజాతి ఘర్షణ) పడుతున్నారు. సాటి మనుష్యులపై బల ప్రయోగాన్ని, హింసను ప్రయోగిస్తున్నారు. అది పూర్తిగా అనాగరిక చర్య. ఈ ఘర్షణ ఇలాగే కొనసాగితే కాలక్రమేనా మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారిపోతుంది. మన పూర్వీకులు ప్రకృతిలో ఉండే గాలి, నీరు, నిప్పు, భూమి, ఆకాశం మొదలైన అంశాల పట్ల ఆసక్తిని కనబరుస్తూ, వాటిని పరిమితంగా వినియోగించుకుంటూ ప్రకృతితో మమేకం అవుతూ జీవించేవారు. మధ్య యుగాలలో ఏర్పడిన మత సంస్కృతి మనుషుల మధ్య విభజన రేఖను గీస్తూ మానవత్వాన్ని మంట కలుపుతుంది. మనిషిని మనిషిగా చూడలేని దౌర్భాగ్యమైన, అతి దారుణమైన సంస్కృతిని పెంచి పోషిస్తుంది. కులం, మతం ఆధారంగా మనుషులను పూర్తిగా వేరు చేయడమే గాక పరస్పరం శత్రువులుగా చిత్రీకరించింది. మతాలు తమ తమ సంస్కృతి, సంప్రదాయాల పేరుతో ప్రజల మధ్య మూర?త్వంతో కూడిన గుడ్డి నమ్మకాలను, అంధ విశ్వాసాలను బలంగా రూపొందించి అమలు చేస్తూ మానవులను అసమర్థ జీవన విధానంలోకి నెట్టి వేస్తున్నాయి.

శాస్త్ర, సాంకేతిక రంగాలు జరిపిన అవిరాల కృషిని, విజ్ఞానాన్ని సైతం అమాంతం తొక్కి పడుతున్నాయి. ప్రజల మధ్య శాస్త్రీయ, స్నేహ భావజాలాన్ని పెంపొందించకుండా అడ్డుకుంటున్నాయి. మానవ మనుగడకి, సకల జీవరాశులకి అత్యంత అవసరమైన గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశం మొదలైన ప్రకృతి పరమైన యదార్థ అంశాల పట్ల ప్రజలకు అపారమైన అవగాహన, ఆచరణ కలిగించాల్సిన సందర్భాన్ని తోసిపుచ్చి, అన్నింటికి కారణం దేవుడనే తప్పుడు నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. మానవులతో సహా సకల ప్రాణుల పుట్టుక, మనుగడ, మరణం తదితర అన్ని అంశాలు గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశంతోనే ముడిపడి ఉన్నాయన్న యదార్థ సంగతిని దాచి పెట్టి, కొంతమంది మనుషులను మహాపురుషులుగా చిత్రీకరించి వారి స్థానంలో విగ్రహాలను ప్రోత్సహించి మూఢ విశ్వాసాలను ప్రజల మనస్సుల్లో నింపారు. మనిషికి పంచేంద్రియాలు ఎంత ముఖ్యమో సకల జీవరాసులకు గాలి, నీరు, నిప్పు, భూమి, ఆకాశం అంతే అవసరం. ఇవన్నీ పదార్థ రూపంలో, భౌతిక రూపంలో కనబడుతూ వాస్తవికతను, యదార్థతను కలిగి ఉన్నాయి. సకల జీవరాసులలో మనుషులు మాత్రమే దైవత్వం అనే భావనను ఏర్పరచుకొని తమ మనుగడ సాగిస్తున్నారు. మనుషులు మినహా మరే ఇతర జీవరాసులు దైవం అనే భావన లేకుండానే జీవిస్తున్నాయి. దైవం అనే చర్చ మానవ మానుగడలో అప్రధానమైనది, కొందరు మానవులు దైవం అనే భావనను కలిగి ఉండి వాస్తవిక జీవన విధానానికి దూరంగా ఉంటూన్నారు. అశాస్త్రీయతను శాస్త్రీయతగా ప్రజలచేత నమ్మిస్తూ, సకల జీవరాసులకు, సమస్త ప్రకృతికి వినాశనకారిగా మారుతున్నారు. ఆధిపత్య పాలకులు, వారి బంధు-మిత్రులు అభివృద్ధి పేరుతో విచ్చలవిడి వనరుల వినియోగంతో ప్రకృతిని విధ్వంసం చేస్తున్నారు. గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశం కలుషితం చేస్తున్నారు. మానవ జీవితాలను దుర్భరం చేస్తూ, సమాజ భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. ప్రజలు ప్రకృతి ద్వారా చైతన్యం పొంతూ పాలకులపై వత్తిడి తేవాలి. విధ్వంసంతో కూడిన అనవసర వనరుల వినియోగాన్ని నిలువరించాలి. ప్రకృతి ఆధారిత మానవాభివృద్ధి ప్రణాళికలు రచించాలి. ప్రకృతే ప్రథమ గురువు. ప్రకృతి పాఠాలు నేర్వాలి. మానవీయ విలువలతో నవ సమాజ నిర్మాణానికి పూనుకోవాలి. అందుకోసం మానవ జీవన సరళిలో ప్రకృతి ఆధారిత మార్పులను ఆహ్వానించాలి. ప్రకృతి నియమాలను నిరంతరం ఆచరించాలి. వాస్తవికత, శాస్త్రీయత, మానవీయ విలువల ఆధారంగా జీవించాలి. దైనందిన జీవితంలో పంచ భూతాల ప్రాధాన్యతను, స్ఫూర్తిని మరువకూడదు. స్వచ్ఛత, సమానత్వం, సాహసం, చైతన్యం, ప్రేమ కలిగి ఉండాలి. గుడ్డిగా దేన్ని నమ్మకూడదు, నిరంతరం పరిశీలించాలి, పరీక్షించాలి, ఫలితాలను సరిచూసుకోవాలి.

ఇతరుల ఆహారపు అలవాట్లు, వేష ధారణ, మనోభావాలను గౌరవించాలి. ప్రకృతి, సహజ వనరుల పరిరక్షణకు బద్ధులై ఉండాలి, అత్యాశతో కూడిన అనవసర వినియోగం, విధ్వంసానికి పూనుకోవద్దు. మనుషులను లేదా వ్యక్తులను దైవాలుగా లేదా దైవానికి ప్రతినిధులుగా చూడొద్దు. ఏ రకంగానైనా సాటి మానవుల పట్ల వివక్షత చూపరాదు, మానవుల పట్ల హింస (సజాతి ఘర్షణ)కు పాల్పడరాదు. అమానవీయ విలువలతో కూడిన మానవ జీవన సంస్కృతి, నాగరికతలను భూమి, గాలి, నీరు, అగ్ని, ఆకాశం అనే పంచ భూతాల సైద్ధాంతిక అవగాహనతో మానవీకరించాలి. భౌతిక, శాస్త్రీయ దృక్పథం, ప్రజాస్వామిక విలువలతో ప్రకృతి ఆధారిత మానవ జీవన సంస్కృతి, నాగరికతలను ప్రజల మధ్య నెలకొల్పాలి.

ఆచరణాత్మక ఆలోచన, కార్యాచరణ, భావజాల వ్యాప్తితో ప్రజలను చైతన్య పర్చాలి. విశ్వ మానవ శ్రేయస్సు కోసం కుల, మత, ప్రాంత, వర్గ, వర్ణ, లింగ భేదం చూపకుండా ఈ భావజాల వ్యాప్తి మరియు కార్యాచరణలో ప్రజలందరినీ భాగస్వాములను చేయాలి.గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశం పట్ల సరైన అవగాహన, ఆచరణను కలిగి వున్నప్పుడే మానవ జీవితాలకు ఒక సార్థకత లభిస్తుంది. సమాజంలో నెలకొని ఉన్న మతపరమైన ఆధిపత్య, మూఢత్వ సంస్కృతి, సాంప్రదాయాలకు భిన్నంగా గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశం ప్రధాన భూమికగా నూతన సంస్కృతి, సాంప్రదాయాలను ఏర్పరుచుకొని, ఇప్పటి వరకు యదార్థ జీవన విధానం కోసం పాటుపడిన తత్వవేత్తలను, వారు ప్రవచించిన సిద్ధాంతాలను, సమూహాలను ఆలంబనగా చేసుకొని మానవీయ కోణంలో వాస్తవిక జీవన విధానంతో నవ సమాజ నిర్మాణానికి దారులు వెతుకుదాం.

# గిరిజన బాలికను హత్య చేసిన వారిని శిక్షించాలి

**- దోషులను వెంటనే శిక్షించాలి...**
**- గిరిజన బాలిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి...**
**- భూక్యా హరి నాయక్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి డిమాండ్...**



**మహబూబాబాద్ /గార్ల /జూన్ 15/అక్షరం న్యూస్:**
గిరిజన బాలికను హత్య చేసిన దొషులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి భూక్యా హరి నాయక్ డిమాండ్ చేశారు.

మహబూబాబాద్ జిల్లా, మరిపెడ బంగ్లా మండలం, ఎల్లంపేట గ్రామ పరిధిలో లక్ష్మీ తండా కు చెందిన నిరుపేద గిరిజన కుటుంబం హైదరాబాదుకి వలస వచ్చింది. మియాపూర్ పరిధిలో ఏటిగడ్డ తండా దగ్గర నివాసం ఉంటూ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బానోత్ నరేష్ కుమార్తె బి. వసంత (12) సంవత్సరాలు తేదీ07.06.2024న ఉదయం చాక్లెట్ కోసమని కిరాణం దుకాణం కి వెళ్ళింది. అప్పటి నుంచి ఇంటికి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ చుట్టుపక్కల హైదరాబాదులో వెతికారు ఎక్కడ కనిపించలేదు చివరికి 14.6.2024 శుక్రవారం ఉదయం 9:30 కి ఆ ప్రాంతంలో ఉన్నటువంటి చెత్తకుప్పలు పాపను అత్యాచారం చేసి హత్య చేసి తగలబెట్టిన దృశ్యం కొంతమంది చూసి సమాచారమిచ్చారు. అప్పటికి పాప బతికి ఉందని ఉత్సాహముతో అక్కడికి వెళ్లిన తల్లిదండ్రులు శవమయి కనిపించడంతో అరణ్య రోధనాతో ఏడుపులు మొదలుపెట్టడంతో చుట్టుపక్కల వాళ్ళు గుమ్మిగూడారు. పాప మిగతా జీవితం పడి ఉండడంతో అయ్యో పాపం అని హితో బోధించారు. సరైన టైంలో పోలీసులు ప్రయత్నం చేసి ఉంటే తమ పాప బ్రతికి ఉండేదని వాళ్లు అన్నారు అక్కడ సీసీ కెమెరా లేవని నిర్లక్ష్యంతో సమాధానం చెప్పి వదిలించుకున్నారు. చివరికి తల్లిదండ్రులు మూఢనమ్మకంతో మంత్రాల దగ్గర సాములతో వెళ్లి తమ బాధను వెళ్ళబోసుకున్నారు. వారు మీ పాప బతికే ఉందని ఇతబోదన చేశారు తప్ప చివరికి పాప మిగలలేదు తక్షణమే వసంత కుటుంబానికి ఆర్థికంగా ఆదుకొని దుండగులను తక్షణమే పట్టుకొని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని దానికి పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ నాయకులు కిషన్ నాయక్ దేవా నాయక్, గ్రామస్తులు అనిత, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# పరిమితిని మించి విద్యార్థులను తీసుకెళ్లే స్కూల్ బస్సులపై కేసు..

**- వెహికల్ ఇన్స్పెక్టర్ భీమ్ సింగ్**





**.జ్యోతి నగర్ జూన్ 15 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** స్కూల్ బస్సుల లో విద్యార్థులను పరిమితిని మించి తీసుకు వెళ్లకుండా ఫిట్నెస్ ఇన్సూరెన్సును తప్పనిసరి కలిగి ఉండాలని రామగుండం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ భీమ్ సింగ్ అన్నారు. శనివారం ఉదయం పాఠశాలలకు వెళ్ళే సమయంలో రామగుండం ప్రాంతంలోని పలు ఏరియాలలో స్కూల్ బస్సులను తనిఖీ చేపట్టారు. రామగుండం పరిధిలో 66 స్కూల్ బస్సులు ఉండగా ఇప్పటికే 60 బస్సులకు తనిఖీలు చేసి ఫిట్నెస్ సర్టిఫికెట్ అందజేశామని అన్నారు. రెండు బస్సులపై కేసు నమోదు చేసామని తెలిపారు. కొంతమంది స్కూల్ యజమానులు ఫిట్నెస్ సమయంలో ఎంవీఐ కి చూపించడానికి బస్సులో మెయింటెనెన్స్ చేస్తున్నారా అనే కోణంలో బస్సులను తనిఖీ చేసి ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఫైర్ ఇన్స్ట్రుమెంట్ తో పాటు బస్సు కండిషన్ తో పాటు బస్సులో అటెండర్ ఉండడం లాంటివి తనిఖీలు చేపట్టామని అన్నారు, స్కూలు యజమాన్యాలు బస్సును ప్రతి మూడు నెలలకు ఒకసారి తనిఖీలు చేయించుకుని ఫిట్నెస్ గా ఉంచుకోవాలని ఇన్సూరెన్స్ లాంటివి ఎప్పటికప్పుడు పూర్తి చేసి ఉండాలని అన్నారు నిబంధనలను పాటించని స్కూల్ బస్సు యజమానులకు చర్యలు తీసుకుంటామని అన్నారు .

# కాంట్రాక్టు బోధన సిబ్బంది ...పండగ పూట పస్తులేనా?

**? కాంట్రాక్టు బోధన సిబ్బంది జీతాలు విడుదలగాక ఇక్కట్లు**
**జిల్లా మైనార్టీ అధ్యక్షుడు: ఎండి.యాకూబ్ పాషా**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూన్.15/అక్షరం న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో కాంట్రాక్ట్ ప్రాదిపదికన పనిచేస్తున్న బోధన సిబ్బంది బక్రీద్ పండుగపూట కూడా పస్తువులుండే పరిస్థితి నెలకొందని, తక్షణమే వారి బకాయి వేతనాలను విడుదల చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటి అధ్యక్షుడు ఎండి యాకూబ్ పాషా శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో కూడా జీతాల కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూసిన బోదన సిబ్బంది ప్రభుత్వం మారితే వారి బ్రతుకులు మారుతాయనుకున్నారు, కానీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కూడా జీతాలందక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. గత రెండు నెలలుగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కాంట్రాక్టు ప్రాదిపదికన పని చేస్తున్న బోదన సిబ్బందికి జీతాలు అందకపోవటంతో పండుగ పూట పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రెండు నెలల బకాయిలను విడుదల చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రి, డీయంఇ దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609